Pubilshed from Kakinada

PRGI NO : APTEL/25/A1470

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




కాకినాడ KAKINADA | సంపుటి : 02 | సంచిక : 79 | శుక్రవారం | జనవరి 30, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 02 | Issue No : 79 | Friday | 30 JANUARY 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## కనకదుర్గమ్మ

# కన్నెర్ర చేయమ్మా..?

- అమ్మవారి భక్తులకు కుచ్చుటోపీ
- ప్రసాదాలలో మాయాజాలం
- టోకెన్ ఒకటి ఇచ్చేది మరొకటి
- నోట్ల మార్పిడిలో చేతివాటం
- భక్తుల రద్దీని బట్టి భారీగా దండుకోవడం
- ఆలయ అధికారులు పర్యవేక్షణ అంతంత మాత్రమే
- అందరికి అప్పనంగా అమ్మవారి సొమ్ము అందజేత
- సొమ్ము భక్తులది..సోకు ఈ అవినీతి అధికారులది
- ఆలయ ఈవో ఉన్నా ఆయన్ను తప్పిస్తున్న వైనం
- పేరుకే అధికారులు నిర్వహణ అంతా ప్రవేటు వారిదే
- అడిగే నాధుడు లేడు...అడ్డగించే వారు లేరు
- దోచుకున్న వాడికి దోచుకున్నంత
- అమ్మవారి ప్రతిష్టకు అనేక అవరోధాలు
- మారుతున్నది ఈవోలే..ఈ మాయగాల్ల తీరు అంతే
- కనకదుర్గానగర్,ఓం మలుపు,పుట్ట లడ్డు కౌంటర్‌లో ప్రసాదాల తీరే వేరు
- డ్యూటీ ఆర్డర్ లు ఒకచోట..పనిచేసేది ఇంకో చోట
- అమ్మా కనకదుర్గమ్మ ఏమిటమ్మా ఇది

2 లో

(రామమోహన్ రెడ్డి)

ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టలేడన్న చందాన ప్రముఖ దేవాలయాల్లో నిత్యం దొంగతనానికి పాల్పడుతున్న సంఘటనలు చూస్తుంటే ఈ సమాజంలో ఇంతకంటే మరోక దౌర్భాగ్యపు పనులు ఏదయినా ఉన్నాయా అనే అనుమానం కలుగుతోంది. భక్తుల సొమ్ముతో బ్రతుకు కూడా అదే భక్తులకు కుచ్చుటోపీ పెట్టి కొల్లగొడుతున్న సందర్భాలు చోటు చేసుకోవడం ఈ హైన్దవ సమాజం చేసుకున్న పాపమా అన్న ఆలోచన రేకెత్తుతోంది.మరి ఆలయాలకు అధికార వ్యవస్థ తో పాటు ధర్మకర్త మండలి కూడా ఏర్పాటు చేసి ఆయా ఆలయాల అభివృద్ధి కి పాటుపడేలా అనేక చర్యలు చేపడుతున్నాయి ప్రభుత్వాలు. అయినా కూడా అంతులేని అవినీతి ఆదర్మం, అన్యాయం కు పాల్పడుతున్న వారిని ఆలయ మూర్తి కూడా శిక్షించ లేక పోతుందే అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు కొందరు భక్తులు.ఇంతకీ ఎక్కడ ఏమిటీ ఎప్పుడు ఈ అవినీతి అన్యాయం అంటారా...







జీడీపీ 6.8 శాతం నుంచి

# 7.2 శాతం వృద్ధి

- పార్లమెంట్ ముందుకు ఆర్థిక సర్వే
- ఉభయ సభల్లో ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ : దేశ ఆర్థిక గమనానికి దిక్సూచిగా నిలిచే ఆర్థిక సర్వేను కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా 2025-26 ఆర్థికసర్వే ను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. తర్వాత రాజ్యసభలో కూడా మంత్రి సర్వేను ప్రవేశపెట్టారు. కేంద్ర బడ్జెట్ సమర్పణకు ముందు ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది.గత ఆర్థిక సంవత్సరంలో భారత్ సాధించిన అభివృద్ధి, ఎదురైన సవాళ్లు, భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలు తదితర కీలక విషయాలను ఆర్థిక సర్వేలో ప్రస్తావిస్తారన్న విషయం తెలిసిందే. 2026-27 ఆర్థిక సంవత్సరంలో భారత దేశ రియల్ జీడీపీ 6.8 శాతం నుంచి 7.2 శాతం వృద్ధి చెందే అవకాశం ఉందని ఆర్థిక సర్వే తేల్చింది. సుస్థిర దేశీయ డిమాండ్, స్థూల ఆర్థిక అంశాలు సానుకూలంగా ఉండటంతో భారత ఆర్థిక ప్రగతికి ఢోకా లేదని ఆర్థిక సర్వే తేల్చింది. ఈ సర్వే ప్రకారం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పరిస్థితి కాస్త ఆందోళనకరంగానే ఉంది. ప్రతికూల అంశాల ప్రాబల్యం కొనసాగు తోంది. ఫలితంగా ప్రపంచ ఆర్థిక ప్రగతి ఓ మోస్తరు స్థాయిలోనే కొనసాగుతుంది. స్థూలంగా చూస్తే వస్తువుల ధరలు ఈ ఏడాదిలో స్థిరంగా కొనసాగే అవకాశం ఉంది.

- మిగతా 2లో..

జగన్ హయాంలో ఫిష్ ఆంధ్ర పేరుతో

# కోట్ల దోపిడీ

- మత్స్యకారులను పూర్తిగా మోసం చేశారు
- వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ : జగన్ హయాంలో ఫిష్ ఆంధ్ర పేరుతో కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆగ్రహించారు. జగన్ హయాంలో చాలా బకాయిలు పెట్టడంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని ఆయన తెలిపారు. ఈమేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలోని ఐదేళ్లల్లో మత్స్యకారులకు తీరని అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. వారికి కేటాయించిన డబ్బులు ఇతర వాటికి ఉపయోగించారని మండిపడ్డారు.

2 లో



## రక్తమోడిన ఛత్తీస్‌గఢ్ ..

### ఇద్దరు మావోయిస్టులు మృతి

రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్ మరోమారు రక్తమోడింది. భద్రతా బలగాల కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మరణించినట్లు అధికారులు తెలిపారు. బీజాపూర్ జిల్లా దక్షిణ భాగంలోని అడవీ ప్రాంతంలో గురువారం ఉదయం 7.00గంటల సమయంలో ఎన్‌కౌంటర్ జరిగింది. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం నుండి ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలను, ఎకె47 రైఫిల్, 9ఎంఎం పిస్టల్, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆపరేషన్ కొనసాగుతోందని అన్నారు.జనవరి 3న బస్తర్ ప్రాంతంలోని బీజాపూర్ సహా ఏడు

- మిగతా 2లో..

ఆత్మవిశ్వాస భారత్‌కు ఈయూ

# ఒప్పందం నిదర్శనం

## ప్రధాని నరేంద్ర మోదీ

- భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు
- నాణ్యతతో యూరప్ మార్కెట్లను గెలుచుకోవాలని తయారీదారులకు సూచన
- 'వికసిత్ భారత్ 2047' సాధన దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్తోందని స్పష్టీకరణ
- తొమ్మిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టడంపై నిర్మలా సీతారామన్‌ను అభినందించిన మోదీ



న్యూఢిల్లీ : బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడారు. భారత్-యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం "ఆశావహ, ఆత్మవిశ్వాస, ఆత్మనిర్భర్ భారత్" స్ఫూర్తిని ప్రతిబింబిస్తోందని అన్నారు. 21వ శతాబ్దపు ఈ త్రైమాసికంలో భారతదేశం ప్రపంచానికి ఒక ఆశాకిరణంగా, ఆకర్షణ కేంద్రంగా మారిందని పేర్కొన్నారు. దేశ ఆర్థిక, ప్రజాస్వామ్య బలంపై ప్రపంచానికి పెరుగుతున్న విశ్వాసానికి ఇదే నిదర్శనమని తెలిపారు.ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ద్వారా భారతదేశానికి, ముఖ్యంగా యువతకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. "భారత్, యూరప్ మధ్య ఈ చారిత్రాత్మక ఒప్పందం కుదిరినప్పుడు మన పారిశ్రామికవేత్తలు, తయారీదారులు కేవలం పన్నుల తగ్గింపు గురించే ఆలోచించకూడదు. ఇది నాణ్యతను చాటుకోవాల్సిన గొప్ప అవకాశం. ఇప్పుడు మార్కెట్ మన కోసం తెరుచుకుంది. అత్యుత్తమ నాణ్యతతో యూరప్‌లోని 27 దేశాల హృదయాలను మనం గెలుచుకోవాలి. ఇది దీర్ఘకాలంలో మనకు ఎంతో మేలు చేస్తుంది" అని ప్రధాని వివరించారు. ఈ ఒప్పందం ద్వారా భారత రైతులు, యువత, సేవల రంగంలోని నిపుణులకు ప్రపంచ మార్కెట్లలో గణనీయమైన అవకాశాలు లభిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

- మిగతా 2లో..

# ఎవరి కోసం మళ్లీ పాదయాత్ర

- గతంలో అధికారం ఇస్తే ఏం చేశావు
- రుషికొండను బోడిగుండు చేశావు మద్య నిషేధం పేరుతో ఏరులై పారించావ్
- వైఎస్ జగన్ పాదయాత్ర ప్రకటనపై మండిపడ్డ షర్మిల

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ : జగన్ పాదయాత్ర ఇప్పుడు ఎందుకు..అధికారం కోసమే కదా అని కాంగ్రెస్ ఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. అధికారం ఇస్తే.. జగన్ ఏం చేశారని ప్రశ్నించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర ప్రకటనపై వైఎస్ షర్మిల స్పందించారు. వైఎస్సార్ జలయజ్ఞం పేరుతో చేపట్టిన ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన జగన్.ఆ తర్వాత వాటిని ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో షర్మిల మాట్లాడారు. మద్యం మాఫీ అన్న వ్యక్తి... మద్యాన్ని ఏరులై పారించి, నకిలీ మద్యంతో రూ.కోట్లు గడించారని వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు.



అదృష్టంతో విజయం

# వరించదు

## కృషి, లక్ష్యం ఉంటేనే సాధ్యం

- గ్లోబల్ మ్యాప్‌లో తెలంగాణ అగ్రస్థానమే లక్ష్యం
- హార్వర్డ్‌లో భారతీయ విద్యార్థులతో సిఎం రేవంత్



ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ : విజయం అనేది అదృష్టం వల్ల రాదని.. నిరంతర కృషి, లక్ష్యం పట్ల స్పష్టత ఉంటేనే సాధ్యమని తన విజయ మంత్రాన్ని సిఎం రేవంత్ రెడ్డి హార్వర్డ్‌లో విద్యార్థులకు బోధించారు. భారతీయ విద్యార్థుల ప్రత్యేక ఆహ్వానం మేరకు సిఎం రేవంత్ క్యాంపస్‌ను సందర్శించారు . ఈ మేరకు విద్యార్థులతో తన ఆలోచనలను పంచుకున్నారు. కెరీర్ ప్రారంభంలో ఎదురయ్యే ఒడుదొడుకులను ఎలా అధిగమించాలో విద్యార్థులకు దిశానిర్దేశర చేశారు.

వివరాలు పేజీలో

## సంపాదకీయం

# తెలంగాణలో పట్టణ పోరుకు రంగం సిద్ధం !

ఎన్నికలంటే రాజకీయ పార్టీలకు పండగ. సవాళ్లు, ప్రతి సవాళ్లతో కాలం గడిపేయ వచ్చు. అనుయాయులను గెలిపించుకు నేందుకు ఆరాటపడం తప్ప మరోటి ఉండదు. మొన్నటికి మొన్న తెలంగాణలో గ్రామాల్లో పంచాయితీ ఎన్నికల సందడి ముగిసింది. ఇప్పుడు మున్సిపల ఎన్నికల కు నగారా మోగడంతో రాజకీయ పార్టీల్లో హడావిడి జోరందుకుంది. పార్టీ పరంగానే ఎన్నికలు జరగనున్న కారణం గా అధికార, విపక్ష పార్టీలు రాజకీయం గా పట్టు సాధించాలంటే మున్సిపాలి టీల్లో పదవులను గెల్చుకోవాల్సి ఉంటుంది. తమ పార్టీ అభ్యర్థులను నిలబెట్టడం, గెలిపించుకోవడం కోసం గట్టి ప్రయత్నాలు చేయనున్నారు. దీంతో పట్టణాలు, గ్రేటర్ హైదరాబాద్ ఇప్పుడు రాజకీయ రణక్షేత్రాలు కానున్నాయి. మొత్తంగా మున్సిపల్ పోరు మొదలైంది. తాజాగా ఎన్నికల కమిషన్ మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. మంగళవారం సాయంత్రం నుంచే కోడ్ అమల్లోకి వచ్చింది. బుధవారం నుంచి నామినేషన్ల ఘట్టం మొదలయ్యింది. పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయడం తోపాటు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నద్ధమైంది. మొత్తంగా పంచాయితీ తరవాత ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారికంగా విడుదల చేశారు. ఫిబ్రవరి 11న పోలింగం నిర్వహిస్తారు. రీ పోలింగ్ అవసరమైన చోట్ల 12న జరుపుతారు. వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి రాగా, నేటినుంచే నామినేషన్ల స్వీకరణ మొదలు కానుంది. ఈ ఎన్నికల పక్రియ ద్వారా మొత్తం 52 లక్షల 43 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కమిషనర్ ఈ సందర్భంగా కోరారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈనెల 28వ తేదీ బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అయ్యింది. అభ్యర్థులు తమ నామినేషన్లను జనవరి 30వ తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు దాఖలు చేయవచ్చు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన చేపట్టి, అదే రోజు సాయంత్రం అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అనంతరం తుది బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తారు. అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని సమావేశం నిర్వహిం చారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. 31న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హత పొందిన వారి జాబితా ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3.. నామినేషన్ల ఉపసంహర ణకు తుది గడువు కాగా ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహిస్తారు. రీపోలింగ్ ఎక్కడైనా ఉంటే ఫిబ్రవరి 12న నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితం ప్రకటిస్తారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుంది. ఫిబ్రవరి 16న కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక చేపడతారు. మున్సిపల్ ఎన్నికల్లో 53 లక్షల మందికి పైగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు. షెడ్యూల్ విడుదలతో పార్టీలు తమ అభ్యర్థులను గెలిపించుకొని పట్టణాలపై పట్టు సాధించేందుకు ఆయా పార్టీలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. షెడ్యూల్ రావడంతో తమ ప్రయత్నాల్లో అభ్యర్థులు తలమునకల య్యారు. సాధారణంగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత మాత్రమే అభ్యర్థులు ఖర్చుకు మొగ్గ చూపుతారు. పురపోరులో పాల్గొనదల్చిన అభ్యర్థులు ఇప్పటికే భారీగా ఖర్చు పెట్టారు. ఇప్పుడు నోటిఫికేషన్ రావడంతో మళ్లీ ఖర్చులకు తెరలేవనున్నది. ఇదిలా ఉంటే పట్టు నిరూపించుకోవాలని ప్రధాన పార్టీలు తహతహ లాడుతున్నాయి. పార్టీ గుర్తింపు ఎన్నికలే అయినా తమ అభ్యర్థులను గెలిపించు కునేందుకు ప్రయత్నాలు అప్పడే మొదలు పెట్టాయి. ఇకపోతే రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించడంతో నామినేషన్ల పర్వం కూడా మొదలయ్యింది. ఒకే రోజు పోలింగ్, ఓట్ల లెక్కింపు, అదే రోజు ఫలితాల వెల్లడి చేపట్టబోతున్నారు. పట్టణాలు, వార్డుల్లో మళ్లీ దావత్‌ల జోరు అందుకోనుంది. ఎన్నికల్లో మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ తన చేతులో ఉన్న అధికారాన్ని అడ్డంగా వాడుకుంటుం డటంపై బిఆర్ఎస్, బిజెపిల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో పోటీ చేయాలనుకొనే ఆశావహులు మద్దతు కూడగట్టు కునేందుకు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. తమ వర్గాలు, గ్రూపులను పోగేసుకోవడంతో పాటు తమ ప్రాతిని ధ్యాన్ని బలపర్చాలని ముఖ్య కార్యకర్తలు, అనుచరులను కోరుతున్నారు. రిజర్వేషన్లు ఖరారు కావడంతో కొందరు అభ్యర్థులు తమ భార్యలను రంగంలోకి దింపే ప్రయత్నాలు చేస్తున్నారు.

ఆయా పార్టీల పెద్దలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులను ప్రసన్నం చేసుకొని ఎలాగైనా పోటీలో నిలిచేందుకు యత్నిస్తున్నారు. ఓటర్లను కూడా ప్రసన్నం చేసుకొనే పనిలో పడ్డారు. అభ్యర్థులకు కేవలం రెండు వారాలు మాత్రమే ప్రచారానికి సమయం దొరుకుతోంది. ఒకింత మంచిదే అయినప్పటికీ ఎన్నికల ఖర్చు తడిసి మోపెడు అవుతుందనే బాధ కూడా అభ్యర్థుల్లో ఉంది. మొత్తంగా పట్టణాల్లో హడావిడి కొనసాగుతోంది. ఓటర్లకు మాత్రం ఇది ముమ్మాటికీ పండగే.

# కనకదుర్గమ్మ కన్నెర్ర చేయమ్మా..?



అమ్మలగన్న అమ్మ మూలపుటమ్మా ఇంద్రకీలాద్రిపై వెలసిన బెజవాడ కనకదుర్గమ్మ ఆలయంలో ఆలయ ఈవో శీనా నాయక్ అనునిత్యం అత్యంత కఠినంగా, జాగ్రత్తగా పరిశీలన చేపడుతున్నా కూడా అమ్మవారి కళ్ళే గప్పి కుప్పిగంతులు వేస్తున్న కొంతమంది నిర్వాహకులు ఆయన కంట పడతారా అన్న మీమాంసకు పరిస్థితి దాపూరించడం అమ్మవారి భక్తుల పాలిట శాపంగా మారుతోందని చెప్పాల్సి రావడం అత్యంత బాధాకరం. ఇంతకీ విషయం ఏమిటంటే ఇంద్రకీలాద్రిపై కొలువైఉన్న శ్రీ కనక దుర్గమ్మ ఆలయానికి విచ్చేసి భక్తులు అత్యంత పవిత్రత,భక్తితో అమ్మవారి దర్శనం చేసుకొన్న తరువాత లడ్డు ప్రసాదం విరివిగా తీసుకొంటూ ఉంటారు.అక్కడే లడ్డూ కౌంటర్ల సిబ్బంది చేతివాటం ప్రదర్శించి అమ్మవారి భక్తుల పాలిట కుచ్చుటోపీ పెడుతున్నారనే ఆరోపణలు గుప్పు మంటున్నాయి.

సాదారణంగా భక్తులు సుదూర ప్రాంతాల నుంచి రావడంతో అమ్మ వారి ప్రసాదం తమ ఇంటికి పట్టుకెళ్లేందుకు ఎక్కువగా తీసుకోవాలని చూస్తారు.ఉదాహరణకు ఓ భక్తుడు ,భక్తురాలు ఓ పది లడ్డు లు టోకెన్ తీసుకుని లడ్డు కౌంటర్ కు చేరుకుంటే అక్కడ వారు పది లడ్డులు ఇవ్వాలి ఇక్కడ టికెట్ కౌంటర్ లో లడ్డు టికెట్ ఇచ్చే సమయంలో భక్తుడు సరిపడా చిల్లర ఇస్తే పర్వాలేదు లేదంటే ఈ దొంగల బారీన పడక తప్పదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఓ భక్తుడు ఓ ఐదు వందల రూపాయిలు ఇచ్చి ఓ పది లడ్డు టికెట్ తీసుకుంటే చిల్లర ఇచ్చే సమయంలో తక్కువ ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అధిక సంఖ్యలో భక్తులు ఉండటం భక్తుల మధ్య తోపులాట ఉండటం మూలాన కౌంటర్ లో ఉన్న వ్యక్తి ఎంత చిల్లర ఇచ్చాడో భక్తుడు చూసుకోక పోవడం అక్కడి వారికి అందివచ్చిన అవకాశం లాగా అవుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదే విదంగా లడ్డులు కూడా ఇచ్చే సమయంలో పది కి ఒకటో రెండో తక్కువ ఇస్తుండటం కూడా జరుగుతుందనేది అమ్మవారి భక్తుల నుండి బహిర్గతమవుతోంది. అయితే భక్తులు చూసుకోవాలి ప్రశ్నించాలి గా అన్న ప్రశ్న ఉత్పన్నం అవ్వచ్చు..కానీ అమ్మవారి ఆలయం ఆవరణలో భక్తుల రద్దీ ఎక్కువ లడ్డు కౌంటర్లు తక్కువగా ఉండటం మూలానా అదికూడా అమ్మవారి ఆలయంలో అపవిత్రత అన్యాయం దుర్మార్గం ఉండదనేది భక్తుల విశ్వాసం. అయితే గుడిని గుడిలో లింగాన్ని మింగేసే వారు ఉన్నారన్నది ఎంత సత్యమే ఇలాంటి అవినీతి సొమ్ము కోసం అమ్మవారిని, అమ్మవారి సంరక్షణ కోసం ఉండే ఆలయ కార్యనిర్వాహక అధికారులను పెద్దగా లెక్క చేయరన్నది కూడా అంతే యదార్థమని చెప్పాలి. అయితే ఇక్కడ సూపర్ వైజర్స్ పర్యవేక్షణలో నే ఇదంతా జరుగజేతుందనే వాదనలు లేకపోలేదు. ముఖ్యంగా కనుక దుర్గా నగర్,ఓం మలుపు, పుట్ట లడ్డు కౌంటర్ లలో డ్యూటీ ఆర్డర్ లు ఒక చోట పనిచేసేది ఒక చోట అన్న పుకార్లు షికార్లు చేస్తున్నాయి. దీనితో ప్రవేటు వ్యక్తుల చేతిలో ఈ విధులు ఉండటం చేత ఆలయ అధికారులు పర్యవేక్షణ నిత్యంఉంటూనే ఉన్నా కూడా వారి పర్యవేక్షణ వారిదే...వీరి పర్సులో దాచుకోవడం వీరిదే అన్న విషయాలు వెల్లడి ఆవుతున్నాయి. దీనితో అన్నవారి ఆలయ అభివృద్ధి, భక్తుల శ్రేయస్సు భద్రతా కోసం ఆలయ కార్య నిర్వహనాధికారి ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా అమ్మవారి సొమ్మును తినడానికి అలవాటు పడ్డ అవినీతి పరుల ఆటలు సాగుతూనే ఉన్నాయన్న విమర్శలు వచ్చిపడుతున్నాయి. చూడాలి ఈవో శీనానాయక్ వీరి గుట్టుచప్పుడు కానీ లోగోట్టు వ్యవహారాలను పసిగట్టి అమ్మ వారి కీర్తకి భంగం కలగకుండా ఎంతవరకు చేయగలుగుతాడో అన్నది.దీనిపై ఈవో వివరణ అడిగే ప్రయత్నం చేయగా ఆయన అందుబాటులో లేకపోవడం విచారకరం.

## ఆత్మవిశ్వాస భారత్‌కు ఈయూ ఒప్పందం నిదర్శనం

మొదటి పేజీ తరువాయి

**వికసిత్ భారత్ లక్ష్య సాధనలో బడ్జెట్ సమావేశాలు కీలకం: ప్రధాని**

2047 నాటికి 'వికసిత్ భారత్' సాధించాలనే సంకల్పంలో ఈ బడ్జెట్ సమావేశాలు ఒక ముఖ్యమైన అడుగు అని ప్రధాని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్'పై వేగంగా ముందుకు సాగుతోందని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపుతోందని తెలిపారు. తమ ప్రభుత్వ పనితీరు "సంస్కరణ, పనితీరు, పరివర్తన" అనే సూత్రంపై ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. టెక్నాలజీని అందిపుచ్చుకుంటూనే, మానవతా దృక్పథాన్ని విస్మరించబోమని, చిట్టచివరి వ్యక్తి వరకు లబ్ధి చేకూరేలా చూస్తామని హామీ ఇచ్చారు.

**వరుసగా 9వ బడ్జెట్.. నిర్మలా సీతారామన్‌పై మోదీ ప్రశంసలు**

అలాగే, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టడం దేశ పార్లమెంటరీ చరిత్రలో ఒక గర్వకారణమైన క్షణమని అభివర్ణించారు. అంతకుముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంటులో చేసిన ప్రసంగం 140 కోట్ల మంది భారతీయుల ఆత్మవిశ్వాసాన్ని, ఆకాంక్షలను ప్రతిబింబించిందని కొనియాడారు. దేశాభివృద్ధిని వేగవంతం చేసేందుకు ఎంపీలందరూ నిర్మాణాత్మక చర్చల్లో పాల్గొనాలని ప్రధాని కోరారు.

# అదృష్టంతో విజయం వరించదు



విజన్ తెలంగాణను గ్లోబల్ మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలబెట్టడమే తన ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కేవలం ఐటీ హబ్‌గానే కాకుండా అన్నిరంగాల్లో నూ మేటిగా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంటోంది. తన పర్యటనలో భాగంగా సీఎం పలు కీలక సమావేశాలు, అంతర్జాతీయ సంస్థలతో చర్చలు, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ముఖ్యంగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హార్వర్డ్ బిజినెస్ స్కూల్లో భారతీయ విద్యార్థులతో జరిగిన భేటీ.. రాజకీయ, విద్య, ఆర్థిక వర్గాల్లో విస్తృత చర్చకు దారితీసింది. సీఎం అమెరికా పర్యటన తెలంగాణకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడమే కాకుండా విదేశాల్లో ఉన్న విద్యార్థులను రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేసేలా ఉంది. విద్యార్థులతో జరిగిన చర్చా గోష్ఠిలో సీఎం రేవంత్ తన రాజకీయ ప్రస్థానాన్ని, ఎదుర్కొన్న సవాళ్లను వివరించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్ట్ గురించి ప్రస్తావించారు. తెలంగాణ అభివృద్ధిలో అంతర్జాతీయ ప్రమాణాలను ఎలా పాటిస్తున్నామో చెప్పారు. భారతదేశ అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని సీఎం అభిప్రాయపడ్డారు. విద్యార్థులు పొందుతున్న ఈ ప్రపంచ స్థాయి విద్య, కేవలం మీ కెరీర్ కోసమే కాకుండా దేశాభివృద్ధికి ఉపయోగపడాలని మార్గనిర్దేశర చేశారు. భారతీయ యువత మేథస్సు ప్రపంచాన్ని శాసిస్తోందని వ్యాఖ్యానించారు. హార్వర్డ్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు, అంతర్జాతీయ వేదికలపై హైదరాబాద్, తెలంగాణకు బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించాలని సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉన్న అద్భుతమైన అవకాశాల గురించి ప్రపంచానికి చాటి చెప్పాలని కోరారు.

# ఖర్గే, రాహుల్‌తో థరూర్ భేటీ

## కేరళ అసెంబ్లీ ఎన్నికలపై నేతల చర్చ

**న్యూఢిల్లీ,:** కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ గురువారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీలతో సమావేశమయ్యారు. బుధవారం పార్లమెంటులో ఖర్గే కార్యాలయంలో కొన్ని గంటలపాటు ఈ సమావేశం జరిగింది. గతవారం కేరళలో జరిగిన కీలక సమావేశానికి థరూర్ హాజరుకాలేదు. దీంతో శశిథరూర్ కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పారని ఊహాగానాలు వినిపించాయి. ఈ తరుణంలో ఖర్గేతో, రాహుల్‌తో శశిథరూర్ సమావేశం జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశం అనంతరం థరూర్ మీడియాతో మాట్లాడుతూ.. ' మా ఇద్దరి నాయకులతో మాట్లాడాను.

మా చర్చలు సానుకూలంగా జరిగాయి. అంతా బాగానే ఉంది. మేము కలిసి నడుస్తాము. ఇంకేం చెప్పగలను. నేను ఎప్పుడూ పార్టీ కోసం ప్రచారం చేశాను. నేను వ్యక్తిగతంగా ఎక్కడా ప్రచారం చేయలేదు' అని అన్నారు. మీరు ఎన్నికల్లో పోటీ చేస్తారా? సిఎం పదవి గురించి ఈ సమావేశంలో చర్చించారా అని మీడియా అడిగిన ప్రశ్నకు.. 'ఈ విషయంపై మేము మాట్లాడుకోలేదు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేయడానికి నాకు ఇష్టం లేదు. ప్రస్తుతానికి నేను ఎంపిని. తిరువనంతపురం నుండి నా ఓటర్ల విశ్వాసం నాకు ఉంది. పార్లమెంటులో వారి ప్రయోజనాలను నేను చూసుకోవాలి. అది నా పని' అని ఆయన అన్నారు. ఈరోజు ఖర్గేతో, రాహుల్‌గాంధీతో చర్చలు సజావుగా సాగినందుకు వారికి శశిథరూర్ కృతజ్ఞతలు తెలిపారు.

# జీడీపీ 6.8 శాతం నుంచి 7.2 శాతం వృద్ధి

మొదటి పేజీ తరువాయి

కృత్రిమ మేధతో ఆశించిన మేర ఆర్థిక ఫలాలు అందకపోతే ఆస్తుల విలువ తరిగి ఆర్థికరంగంపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. భౌగోళిక అనిశ్చితుల కారణంగా పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం పడి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మరింత నెమ్మదించవచ్చు. ప్రస్తుత పరిస్థితి నిలకడగా ఉన్నా రాబోయే రోజుల్లో ప్రతికూలతలు పెరిగి పరిస్థితి వికటించే అవకాశం ఉందని కూడా ఆర్థిక సర్వే అంచనా వేసింది.అమెరికా సుంకాల భారం ఉన్నా భారత ఆర్థిక వ్యవస్థ పరుగులు తీసిందని ఆర్థిక సర్వే తేల్చింది. సుంకాల విధింపు తరువాత జీడీపీ వృద్ధి అంచనాలు తగ్గినా వాస్తవంలో మాత్రం ఇందుకు భిన్నమైన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం చేపట్టిన వ్యవస్థాగత మార్పులు, విధానపరమైన నిర్ణయాల కారణంగా సుంకాల భారాన్ని భారత్ తట్టుకోగలిగిందని ఆర్థిక సర్వే అభిప్రాయపడింది. గత సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరును.. రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి చెప్పేదే ఈ ఎకనామిక్ సర్వే. ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన ఎకనామిక్ అ÷ర్స్ డిపార్ట్‌మెంట్‌లోని ఎకనామిక్ డివిజన్ ఈ సర్వేను రూపొందిస్తుంది. తొలుత 1950-51 సంవత్సరం నుంచి ఆర్థిక సర్వేను బడ్జెట్ తో పాటే ప్రవేశపెట్టేవారు. 1960 తర్వాత బ్జడెట్‌కు ముందు ప్రవేశపెట్టే సంప్రదాయం మొదలైంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గానూ.. దేశ జీడీపీ 6.8-7.2 శాతంగా ఉండొచ్చు. గతేడాదితో పోలిస్తే అంచనాలను పెంచింది. 2025-2026కు జీడీపీ అంచనాలను 7.4 శాతం నుంచి తగ్గించింది. ఇటీవల ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 7.4? వృద్ధి రేటు నమోదుకావొచ్చని గణాంకాలు, పథకాల అమలు మంత్రిత్వశాఖ అంచనా వేసిన సంగతి తెలిసిందే. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు 4.8శాతం. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో అది 4.4 శాతంగా ఉంటుందని సర్వే అంచనా వేసింది. అంతర్జాతీయంగా అనిశ్చితులు కొనసాగుతున్నప్పటికీ.. 2026-2027కు భారత్‌లో స్థిరమైన వృద్ధి నమోదవు తుందని అంచనా వేసింది.వికసిత్ భారత్‌ను సాధించడంలో వ్యవసాయరంగం కీలకపాత్ర పోషిస్తుంది. దేశీయంగా తయారీ, ఎగుమతులు ఎలక్ట్రానిక్ రంగం వృద్ధికి దోహదం చేస్తున్నాయి. ఇందులో మొబైల్ తయారీ కీలకం. పదేళ్లలో ఉత్పత్తి విలువ 30 రెట్లు పెరిగి.. రూ.18వేల కోట్ల నుంచి రూ.5.45 లక్షల కోట్లకు చేరింది. డిజిటల్ సేవల విషయంలో గ్రామాలు, పట్టణాల మధ్య అంతరం తగ్గుతోంది. ఇటీవల భారత్-ఈయూ మధ్య కుదిరిన ట్రేడ్ డీల్ గురించి ప్రస్తావించింది.



## జగన్ హయాంలో ఫిష్ ఆంధ్ర పేరుతో కోట్ల దోపిడీ

వైసీపీ హయాంలో వల, తెప్ప ఏవీ ఇవ్వలేదని దుయ్యబట్టారు. చిరిగిన వలను కుట్టుకోవడానికి కూడా నిధులు ఇవ్వలేదని విమర్శించారు. విజయవాడలో గురువారం ఏపీ ఫిషరీస్ ఛైర్మన్, డైరెక్టర్‌ల ప్రమాణ స్వీకార సభ జరిగింది. ఏపీ ఆఫ్కాఫ్ ఛైర్మన్‌గా యాటగిరి రాంప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సభలో మంత్రులు అచ్చెన్నాయుడు, సవిత, ఎమ్మెల్యే మాధవి రెడ్డి, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాల్లో ఫిషరీస్ సొసైటీ వృద్ధి చెందిన తీరుపై అధ్యయనం చేస్తామని తెలిపారు. ఏపీలో మంచి ఫలితాలు సాధించేలా శిక్షణ ఇప్పిస్తామని చెప్పుకొచ్చారు. 2019కి ముందు చంద్రబాబు మత్స్యకారుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో ఒక్కొక్కటిగా సరిచేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. పాత బకాయిలను కూడా ఈ ప్రభుత్వం చెల్లిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అందించే సహకారంతో మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఛైర్మన్, డైరెక్టర్ అని కాకుండా అందరూ కలిసి మత్స్యకారులు అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. బీసీల్లో ఉన్న అన్నికులాల వారు ఆర్థికంగా ఎదగాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. జగన్ ప్రభుత్వం చేసిన దుర్మార్గాల వల్ల ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. వైసీపీ హయాంలో మత్స్యకారుడు చనిపోతే వారికి రూ.5లక్షల పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. కానీ ప్రస్తుతం ఆర్థిక సాయం అందించామని తెలిపారు. ఈ 18 నెలల్లో మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం ఎంతో సాయం అందించిందని వివరించారు. భవిష్యత్తులో ఈ ప్రభుత్వం మత్స్యకారులకు పూర్తిగా అండగా ఉంటుందని అచ్చెన్నాయుడు భరోసా కల్పించారు.

## ఎవరి కోసం మళ్లీ పాదయాత్ర



'రిషికొండ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత బోడి గుండు అయ్యింది. జగన్‌కు అధికారం ఇస్తే.. ప్రజలకు ఏం చేశారు.

ప్రజల్లో ఉన్నారా, కనీసం వారి నాయకులకు కూడా అపాయింట్‌మెంట్ ఇచ్చారా..?. సీఎంగా అసలు జనాల్లోకి ఆయన ఎప్పుడు వచ్చారు. ఎన్నికలకు ముందు సిద్ధం సభలతో హడావుడి చేశారు. ఇప్పుడు మళ్లీ అధికారంలోకి వస్తే జగన్ ఏం చేద్దామని అనుకుంటున్నారు. ఒక మనిషి నిజమైన నైజం తెలియాలంటే.. ఆయనకు అధికారం ఇచ్చి చూడండి అని అబ్రహం లింకన్ అన్నారు. అధికారంలో ఉన్న జగన్ పని తీరు మనమంతా చూశాం' అని వైఎస్ షర్మిల విమర్శించారు. జగన్‌కు అధికారం సూట్ కాలేదు.. ఆయన నైజం మారాలి.. ఆయనలో మార్పు రావాలని షర్మిల అన్నారు. 'జగన్‌లో స్వార్థం తగ్గి ప్రజలకు సేవ చేసే గుణం రావాలి. అప్పటి వరకు దేవుడు కరుణించడు.. ప్రజలు కూడా ఆదరించరు. 2027 జూలైలో జగన్ పాదయాత్ర చేస్తే.. ఇప్పుడు ఎందుకు ప్రకటన చేయడం. మేము ఇప్పుడు యాత్ర చేస్తున్నాం కాబట్టి ప్రకటించాం. జగన్ ఉపాధి హామీ పథకం కోసం, కూలీల కోసం యాత్ర ఎందుకు చేయడం లేదు. మంద్రేగా కోసం మేము కూలీలకు అండగా నిలిచాం. జగన్ పాదయాత్ర ఎందుకోసం, ఎవరి కోసం.. ప్రయోజనం ఏంటో చెప్పాలి' అని వైఎస్ షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు.

## రక్తమోడిన ఛత్తీస్‌గఢ్ ..

జిల్లాలతో కూడిన బస్తర్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పద్నాలుగు మంది మావోయిస్టులు మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఇప్పటివరకు రాష్ట్రంలో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్‌లలో సుమారు 22మంది మావోయిస్టులు మరణించారు.

# జనాభా లెక్కల సేకరణ-2027పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి:సిఎస్




అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

రాష్ట్రంలో జనాభా లెక్కల సేకరణ 2027పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ కలక్టర్లకు స్పష్టం చేశారు. రానున్న 2027 జనాభా లెక్కల సేకరణ,175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటు,డిస్పెన్సరీలు,ఐఎంఎస్ ఆసుపత్రుల నిర్మాణానికి భూమి కేటాయింపు, పాజిటివ్ పబ్లిక్ పెరసెప్షన్ అంశాలపై జిల్లా గురువారం ఎపి సచివాలయం నుండి ఆయన జిల్లా కలక్టర్లతో వీడియో సమావేశం నిర్వహిం చారు. ఈసందర్భంగా ముందుగా 2027 జనాభా లెక్కల సేకరణ సన్నాహక ఏర్పాట్లపై మాట్లాడుతూ జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ సక్రమ ంగా సజావుగా నిర్వహించేందుకు ప్రజ ల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవస రం ఉందని ఆదిశగా కలక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఇందుకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర సెన్సస్ డైరెక్టర్ తగిన మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందని వాటిని తుఛ తప్పక పాటించి రానున్న జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని కలక్టర్లకు స్పష్టం చేశారు.

జనాభా లెక్కల సేకరణ-2027పై ప్రజల్లో అవగాహనకు ప్రత్యేక ఐఇసి మెటీరియల్ ను ప్రచురించి అన్ని జిల్లాలకు పంపాలని రాష్ట్ర సెన్సస్ డెరెక్టర్ జె.నివాస్ ను సిఎస్ విజయానంద్ ఆదేశించారు. అంతకు ముందు రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటు ప్రక్రియ ప్రగతిని సిఎస్ విజయానంద్ కలక్టర్లతో సమీక్షించారు.తదుపరి డిస్పెన్సరీలు, ఐఎంఎస్ ఆసుపత్రుల నిర్మాణానికి భూమి కేటాయింపు తదితర అంశాలపై సమీక్షించారు.

ఈసమావేశంలో రాష్ట్ర సెన్సస్ డైరెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ గత జనాభా లెక్కల సేకరణ 2011లో జరిగిందని తదుపరి జనాభా లెక్కల సేకరణ వచ్చే ఏడాది జరగనుందని తెలిపారు.రానున్న జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుందని మొదటి దశ హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్(హెచ్ఎల్ఓ),రెండవ దశ పాపులేషన్ ఎన్యుమరేషన్ (పిఇ)జరుగుతుందని వివరించారు. ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం గత జూన్ 16 గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయగా మొదటి దశ జనాభా లెక్కల సేకరణకు ఈనెల 7వ తేదీన నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని వివరించారు.2027 జనాభా లెక్కల సేకరణ ప్రక్రియకు సంబంధించి ఇప్పటికే జిల్లా కలక్టర్లతో సమావేశం నిర్వహించినట్టు వివరించారు. ఇందుకు సంబంధించి మార్గదర్శకాలన్నీ జిల్లా కలక్టర్లకు పంపడం జరిగిందని తెలిపారు.జిల్లా స్థాయిలో జిల్లా కలక్టర్,మున్సిపల్ కార్పొరేషన్ స్థాయిలో మున్సిపల్ కమీషనర్ ప్రిన్సిపల్ సెన్సస్ అధికారిగాను,మండల స్థాయిలో ఆర్డీఓ,తహసిల్దార్,బిడిఓలు చార్జి అధికారులుగా ఉంటారని చెప్పారు.

జనాభా లెక్కల సేకరణకు ఎన్యుమరేటర్లు,సూపర్ వైజర్లుగా ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, స్వర్ణ గ్రామం,వార్డుల ఉద్యోగులు,స్థానిక సంస్థల ఉద్యోగులను వినియోగించు కుని వారికి తగిన పారితోషికం అందించడం జరుగుతుందని డైరెక్టర్ నివాస్ పేర్కొన్నారు.ఈ ఏడాది ఏప్రిల్ 1నుండి సెప్టెంబరు 30 వరకూ హౌస్ లిస్టింగ్ మరియు హౌసింగ్ సెన్సస్ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు.ఫిబ్రవరి 3వ వారంలో ప్రిన్సిపల్ సెన్సస్ అధిరారులు,మున్సిపల్ కమీషనర్లకు శిక్షణా కార్యక్రమం ఉంటుందని రాష్ట్ర సెన్సస్ డైరెక్టర్ నివాస్ అన్నారు.ఈసమావేశంలో రాష్ట్ర సర్వీసెస్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్, ఆర్టీజిఎస్ సిఇఓ ప్రఖర్ జైన్ పాల్గొన్నారు.అలాగే వర్చువల్ గా రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యశాఖ కార్యదర్శి ఎన్.యువ రాజ్,ఐఅండ్పిఆర్ డైరెక్టర్ కెఎస్, విశ్వనాధన్, జిల్లా కలక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# 301 బార్ లైసెన్సులకు రీ-నోటిఫికేషన్

### 2025–28 బార్ పాలసీ కింద తాజా డ్రా ఆఫ్ లాట్స్‌కు షెడ్యూల్ విడుదల

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి



2025–28 నూతన బార్ పాలసీ కింద రాష్ట్రవ్యాప్తంగా 301 ఓపెన్ కేటగిరీ బార్ లైసెన్సులను మళ్లీ నోటిఫై చేయాలని నిర్ణయించినట్లు ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రకటించారు. డ్రా ఆఫ్ లాట్స్ విధానంలో ఇప్పటికే ఓపెన్ కేటగిరీలో 541 బార్లు, రిజర్వ్ కేటగిరీలో 84 బార్లు కేటాయించబడినప్పటికీ, 299 బార్లు ఇంకా కేటాయింపు పూర్తి కాలేదని చెప్పారు. గుంటూరు, ఎన్‌టీఆర్ జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున రెండు బార్లకు రీ-నోటిఫికేషన్‌కు అనుమతి ఇవ్వడంతో, మొత్తం 301 బార్లను మళ్లీ నోటిఫై చేయనున్నట్లు డైరెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు.జిల్లాల వారీగా రీ-నోటిఫికేషన్ చేయనున్న బార్లలో ఎన్‌టీఆర్ (55), విశాఖపట్నం (52), గుంటూరు (42), ఎస్పీఎస్ నెల్లూరు (27), పల్నాడు (22), విజియానగరం (11), కృష్ణా (11), శ్రీకాకుళం (10), బాపట్ల (8), కాకినాడ (8), అనంతపురం (7), ఏలూరు (7), కడప (6), తూర్పు గోదావరి (5), కోనసీమ (5), చిత్తూరు (4), పీవీపీ మణ్యం (4), తిరుపతి (4), ప్రకాశం (3), అనకాపల్లి (2), కర్నూలు (2), శ్రీ సత్యసాయి (2), నంద్యాల (1), అన్నమయ్య (1) జిల్లాలు ఉన్నాయి. ఏఎస్ఆర్ పాడేరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఈ దశలో రీ-నోటిఫికేషన్ లేదు.డైరెక్టర్ శ్రీధర్ చమకూరి మాట్లాడుతూ, అప్లికేషన్ ప్రక్రియ ను అనుసరించి జిల్లా గెజెట్లలో బార్ల జాబితా ఇప్పటికే ప్రచురించామని, తదనుగుణంగా దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమవుతుందని తెలిపారు. ఆన్‌లైన్ / హైబ్రిడ్ / ఆఫ్‌లైన్ విధానాల్లో ఫిబ్రవరి 4, 2026 సాయంత్రం 6.00 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 5, 2026 ఉదయం 8 గంటలకు జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో డ్రా ఆఫ్ లాట్స్ నిర్వహించబడతాయని, అదే రోజు ఎంపికైన వారికి తాత్కాలిక లైసెన్సుల మంజూరుపై సమాచారం అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత జిల్లా ఎక్సైజ్ అధికారులు నిబంధనలను కచ్చితంగా పాటించాలని డైరెక్టర్ శ్రీధర్ ఆదేశించారు.

# అభ్యంత్ 2కె26 షెడ్యూల్ విడుదల

## – ఆర్కే వ్యాలీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా

ప్రజాభూమి, వేంపల్లె

ఆర్జీయూకేటీ ఆర్కే వ్యాలీలో నిర్వహించనున్న అభ్యంత్ 2కె26 కార్యక్రమానికి సంబంధించిన షెడ్యూల్‌ను ఆర్కేవ్యాలీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా గురువారం అధికారికంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అభ్యంత్ 2కె26 కార్యక్రమం మార్చి 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ఆలోచనలు, నూతన సృజనాత్మకతను ప్రదర్శనల రూపంలో ప్రదర్శించనున్నారు. అలాగే ప్రతి రోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు, వారికి స్ట్రెస్ ఫ్రీ వాతావరణాన్ని కల్పిం చ డమే ముఖ్య ఉద్దేశ్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్‌గా ఈసీఈ విభాగా నికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్.పవన్ కుమార్ ను నియమించినట్లు వెల్లడించారు.ఈ షెడ్యూల్ విడుదల కార్యక్రమంలో పరిపాలన అధికారి డాక్టర్ పి.రవికుమార్, డీన్ అకాడమిక్స్ రమేష్ కైలాస్, ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్ జి.రమేష్, సెక్యూరిటీ ఆఫీసర్ శరవన్ కుమార్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అరుణ్ కుమార్ రెడ్డి, పీఆర్‌వో డా.తిరుపతి రెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





# ఎక్సైజ్ శాఖ డైరీలు, క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి కొల్లు రవీంద్ర

మంగళగిరి ప్రజా భూమి ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర గురువారం ఎక్సైజ్ శాఖకు సంబంధించిన డైరీ, క్యాలెండర్ లను విష్కరించారు. ఈ కార్యక్రమం మంగళగిరిలోని ప్రొహిబిషన్, ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో జరిగగా , ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీలు విడుదల చేశారు. కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్ అసోసియేషన్ క్యాలెండర్ కూడా ఆవిష్కరించారు.మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని తెలిపారు.నాణ్యమైన మద్యం సరఫరా కోసం ఎక్సైజ్ సురక్ష యాప్ ప్రవేశ పెట్టామని, గత ప్రభుత్వం శాఖను విభజించి నాణ్యతలేని మద్యం సరఫరా చేసిందని విమర్శించారు. ఎక్సైజ్ శాఖలో ఖాళీగా ఉన్న కానిస్టేబుల్ పోస్టులు, పెండింగ్ ప్రమోషన్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే తొలి నాటు సారా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దామని తెలిపారు. రాష్ట్రంలో ఎక్సైజ్ అకాడమీ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. డైరెక్టర్ చామకూరి శ్రీధర్ మాట్లాడుతూ అసోసియేషన్లు ఉద్యోగుల సంక్షేమాన్ని కాపాడాలని సూచించారు. ప్రభుత్వం–ఉద్యోగుల మధ్య వారధిగా నిలవాలన్నారు.డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం రాకుండా అడ్డుకోవాలని, ప్రతి ఉద్యోగి బాధ్యతతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలోఅడిషనల్ కమిషనర్ శ్రీ ఎం. దేవ కుమార్, బి. నరసింహులు – సెక్రటరీ, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, కె. కామేశ్వరరావు – ప్రెసిడెంట్, ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్,మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ళు కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది

### అర్హులైన పేదలకు ఇళ్ళు కేటాయిస్తాం:జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ: నిరుపేదలకు ఇళ్ళు కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ళు కేటాయించి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ తెలిపారు.నగరంలో పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 46వ డివిజన్కు లంబాడి పేట చెందిన నివాసితులు గురువారం కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశను కలసి కొండప్రాంత మహిళలు జాబితా తయారు చేసి వారంతా స్వచందంగా తమ ఇళ్ళను ఖాళీ చేయడానికి ముందుకు పచ్చామని నిరుపేదలైన తమకు ఇళ్ళు కేటాయించాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ అర్హులైన నిరుపేదలకు పక్కాగృహాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుల సూచనలు పరిగణంలోకి తీసుకుని కొండ ప్రాంత వాసుల జాబితాను సిద్ధం చేయాలని సంబంధిత అధికారుల ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు. కొండ ప్రాంత వాసులందరూ ఒక్కమాటపై నిలబడితే మీ అందరి కష్టాలు తీరుతాయని తాను అండగా ఉంటానని ప్రభుత్వ నిబంధనలు ప్రకారం మీ వంతుగా కొంత నగదును చెల్లించడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. తర్వలో ఇది కార్యరూపం దాల్చి గృహాలు మంజూరు అయితే ఎప్పటి నుండో అనేక ఇబ్బందులు గురి అవుతున్న కొండప్రాంత వాసుల కష్టలు తీరుతాయని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.



# ఏప్రిల్ 1 నుంచి నేతన్నలకు ఉచిత విద్యుత్

**రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత**

**మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గానికి 500 యూనిట్ల ఉచిత విద్యుత్**

**1,03,534 కుటుంబాలకు లబ్ధి**

**మగ్గం వాడే నేతన్నలకు నెలకు రూ.720లు, ఏడాదికి రూ.8,640లు ఆదా**

**మరమగ్గం చేనేతలకు నెలకు రూ.1800లు, ఏడాదికి రూ.21,600లు లబ్ధి**

**ప్రభుత్వంపై ఏడాదికి రూ.85 కోట్లకు పైగా భారం**

**నేతన్నలకు ఆర్థిక భరోసా కల్పనే కూటమి లక్ష్యం : మంత్రి సవిత**

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి

నేతన్నలకు ఎన్నికల్లో ఇచ్చిన మరో కీలక హామీని నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పిందని, ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఉచిత విద్యుత్ పథకం అమలు చేయనున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లను ఉచితంగా అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ పథకం అమలులో భాగంగా ఏడాదికి రూ.85 కోట్ల మేర ప్రభుత్వ ఖజానాపై భారం పడనున్నట్లు తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆనాడు అన్న ఎన్టీఆర్, నేడు సీఎం చంద్రబాబునాయుడు నేతలన్నలకు అండగా ఉంటున్నారన్నారు. 2014-19 టీడీపీ పాలన నేతన్నలకు స్వర్ణయుగమన్నారు. గత ఎన్నికలకు ముందు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, కూటమి ప్రభుత్వం హామీలను నెరవేర్చుతోందన్నారు. దీనిలో భాగంగా నేతన్నలకు ఇచ్చిన కీలక హామీ ఉచిత విద్యుత్ పథకం అమలుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వచ్చే ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఈ పథకం అమలు చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. మగ్గం కలిగిన నేతన్నలకు 200 యూనిట్లు, మరమగ్గం ఉన్న చేనేతలకు 500 యూనిట్లు ఉచితంగా అందజేయనున్నామన్నారు. మగ్గం కలిగిన 93 వేల కుటుంబాలు, మర మగ్గాలు వాడుతున్న 10,534 కుటుంబాలు మొత్తం 1,03,534 కుటుంబాలకు ఉచిత విద్యుత్ పథకంతో లబ్ది కలుగనుందన్నారు. ఈ పథకం అమలుతో ప్రభుత్వంపై ఏడాదికి రూ.85 కోట్లకుపైగా భారం పడనున్నట్లు వెల్లడించారు. మగ్గం వాడే నేతన్నకు నెలకు రూ.720లు, ఏడాదికి రూ.8,640లు ఆదా కానున్నట్లు తెలిపారు. మర మగ్గం లబ్దిదారులకు నెలకు రూ.1800లు, ఏడాదికి రూ.21,600లు ఆర్థికంగా లబ్ధికలుగుతున్నట్లు వెల్లడించారు. నేతన్నలకు ఆర్థిక భరోసారాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని, ఆర్థిక భరోసా కలిగించేలా నిర్ణయాలు తీసుకుంటున్నామని మంత్రి సవిత తెలిపారు. ఇందులో భాగంగా అధికారంలోకి రాగానే 50 ఏళ్ల నిండిన నేతన్నలకు నాలువేల రూపాయల పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. ఇలా రాష్ట్రంలో 87,280 మందికి నేతన్నలకు పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెన్షన్లు పెంచడం వల్ల నేతన్నకు నెలకు రూ.1000 చొప్పున్న ఏడాదికి రూ.12 వేల మేర ఆర్థిక లబ్ధి కలుగుతోందన్నారు. గడిచిన రెండు నెలల్లో ఆప్కో ద్వారా చేనేత సహకార సంఘాలకు రూ.7 కోట్ల మేర బకాయిలు చెల్లించామన్నారు. ఈ ఏడాది మొదటి విడత త్రిఫ్ట్ ఫండ్ నిధుల్లో భాగంగా రూ.1.67 కోట్లు మంజూరు చేశామన్నారు. ఎన్ హెచ్డీసీ ద్వారా నూలుపై 15 శాతం రాయితీ అందజేస్తున్నామన్నారు. నేతన్నలకు ఇచ్చే ప్రాసెసింగ్ ఛార్జీలు పెంచామని మంత్రి సవిత వెల్లడించారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనమే లక్ష్యంనేతన్నలకు 365 రోజుల పాటు ఉపాధి కల్పనలో భాగంగా కీలక ఒప్పందాలు చేసుకుంటున్నట్లు మంత్రి సవిత తెలిపారు. కో ఆప్టెక్స్, టాటా తనేరియా, బిర్లా ఆద్యం సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నామన్నారు. ఆప్కోలో రెడీ మేడ్ దుస్తుల అమ్మకాలతో నేతన్నలకు పెరిగిన ఉపాధి పెరిగిదన్నారు. ఈ కామర్స్ లో ద్వారా చేనేత వస్త్రాలను విక్రయిస్తున్నామన్నారు. విశాఖలో 5 ఎకరాల్లో రూ.172 కోట్లతో యూనిటీ మాల్ నిర్మిస్తున్నామన్నారు. ఎమ్మిగనూరు, రాయదుర్గం, మైలవరం, పామిడిలోనూ టెక్స్ టైల్స్ పార్కులు, మంగళగిరిలో మెగా టెక్స్ టైల్ పార్కు ఏర్పాటు చేయనున్నామన్నారు. ధర్మవరంలో రూ.30 కోట్లతో మెగా క్లస్టర్ నిర్మిస్తున్నామన్నారు. పిఠాపురంలో మెగా క్లస్టర్ నిర్మాణానికి చర్యలు ప్రారంభించామన్నారు. రాష్ట్రంలో రూ.10.44 కోట్లతో 10 మినీ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అందించిన ప్రోత్సాహంతో ఏపీ చేనేత రంగం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు. జాతీయ స్థాయిలో ప్రకటించిన ఓడీ ఓపీ అవార్డుల్లో రాష్ట్రానికి తొమ్మిది అవార్డులొస్తే, వాటిలో నాలుగు అవార్డులు చేనేత ఉత్పత్తులకే వచ్చాయన్నారు. రాష్ట్రంలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలకు గాను జాతీయ స్థాయిలో ఒక బంగారు పతకం లభించిందన్నారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారి లావణ్యాను కలిసిన బద్వేల్ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ సుప్రజ

ప్రజాభూమి పోరుమామిళ్ళ :



వ్యవసాయ ఉప మార్కెటింగ్ సంచాలకులు శ్రీమతి లావణ్యని కలిసిన బద్వేల్ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ సుప్రజ కలిసారు. పోరుమామిళ్లలో ఉన్న ఉప మార్కెట్ యార్డ్ ను పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకరావాలని కోరడం జరిగింది , అందుకు ఆమె సానుకూలంగ స్పందించి త్వరగా పూర్తి అయ్యేవిధంగా కృషిచేస్తామని చెప్పడం జరిగింది . అదేవిధంగా పోరుమామిళ్ల కేంద్రంగా రైతు బజార్ కోసం సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని కోరడం జరిగింది.

# శ్రీ లక్ష్మీదేవి గోదాదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో భక్తిశ్రద్ధలతో చక్రస్నానం

ప్రజాభూమి పోరుమామిళ్ల :



శ్రీ లక్ష్మీదేవి గోదాదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానము నందు గురువారం చక్రస్నానం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరైనారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ధర్మకర్త మరియు అధ్యక్షులు చాటకొండ సత్యనారాయణ టీచర్ కమిటీ మిత్ర బృందం ఏర్పాట్లు చేశారు.

**ENDOWMENTS DEPARTMENT**

**Sri Kodanda Rama Swamy Temple**

**Lingampalli(V), Siddavattam(M),Kadapa District**

**e-Procurement Tender**

**NIT.No.P/COE/1527/2025-19 Dt:24.11.2025**

e-Tenders are invited through the e-Procurement portal for **Construction of Compoundwall.** Interested bidders may visit the official website **www.apeprocurement.gov.in** for detailed information, eligibility criteria, and submission guidelines.

**Trustee**

## మాఘమాసం వస్తుందోచ్.. పెళ్లిళ్లకు సిద్ధమా..



ప్రజాభూమి ప్రతినిధి–పెదపాడు

హిందూ ధర్మంలోని పదహారు సంస్కారాల్లో వివాహం ప్రధానమైనది. అందుకే వివాహాలు చేసే సమయాల్లో మంచి ముహూర్తాలు పెద్దలు చూస్తుంటారు. ఇలాంటివన్నీ కలిసివచ్చే రోజులు మాఘమాసం నుంచి ప్రారంభమవుతాయి. ఈ ఏడాది ఫిబ్రవరి ఆరంభం నుంచే మంచి ముహూర్తాలు ప్రారంభం కానున్నాయి. జూలైవరకూ అద్భుతమైన ముహూర్తాలు ఉన్నాయని పంచాంగాలు సూచిస్తున్నాయి. ఫిబ్రవరి నెలలో 5, 6, 8, 10, 12, 14, 19, 20, 21, 24, 25, 26 తేదీల్లో మంచి ఘడియలు ఉండగా, మార్చి నెలలో 1, 2, 3, 4, 7, 8, 9, 11,12 తేదీల వరకూ పెళ్లి ముహూర్తాలే.

## స్మశాన వాటికలో మొక్కలు తొలగింపు



ప్రజా భూమి ప్రతినిధి–కామవరపుకోట

మండలంలోని సాగిపాడు గ్రామ పంచాయతీలో గురువారం స్థానిక సర్పంచ్ గుండుగొలను సుబ్బారావు ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో శ్మశాన వాటికలోని ముళ్లపొదలను, చెత్త మొక్కలను తొలగించి నేలను చదును చేసి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు తమ్మినేని సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు అవసరం అయిన శ్మశాన వాటిక అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి బాణవతు బాలాజీ, టి.శ్రీనివాసరావు, కె.శ్రీనివాస్, ములకలపల్లి. శ్రీనివాసరావు, మల్లంపల్లి. శ్రీనివాసరావు, టి.రామచంద్ర దుర్గారావు, టి.మాణిక్యాలరావు, టి.బుజ్జయ్య, పి.మాణిక్యాలరావు,టి.రాము తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం లోని భవిత దివ్యాంగుల పాఠశాలకు వాటర్ ఫిల్టర్ అందజేత



ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

ఏలేశ్వరం భవిత దివ్యాంగుల పాఠశాలకు మద్దుల రాజేశ్వరి ఆర్థిక సహకారంతో వాటర్ ఫిల్టర్ ను హెల్పింగ్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం అందజేశారు. ఈ సందర్భంగా హెల్పింగ్ యూత్ సభ్యులు మద్దుల స్వరూప్ మాట్లాడుతూ భవిత పాఠశాలకు హెల్పింగ్ యూత్ ఆధ్వర్యంలో వాటర్ ఫిల్టర్ ను అందజేయడం చాలా సంతోషంగా ఉందని,పాఠశాల విద్యార్థులకు అవసరమైన వస్తువులను హెల్పింగ్ యూత్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయురాలు వాణి పద్మజ మాట్లాడుతూ హెల్పింగ్ సభ్యులు పాఠశాలకు విద్యార్థులకు అవసరమైన వస్తువులను గతంలో అందజేయడం జరిగిందని, ఇప్పుడు వాటర్ ఫిల్టర్ అందజేశారని, వాటర్ ఫిల్టర్ వల్ల విద్యార్థులకు స్వచ్ఛమైన మంచినీటిని అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు సిహెచ్ వాణి పద్మజ,పి.బుజ్జి, హెల్పింగ్ యూత్ సభ్యులు ఎస్కే అలీషా,రామ్ లాల్, బశీడికోటి,పర్వత శివ,బన్నీ,బాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు ఇవ్వవలసిన బెనిఫిట్స్ అన్నీ కూడా సకాలంలో అందిస్తున్నాం

## కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

మున్సిపల్ కార్మికులు సక్రమంగా విధులు నిర్వహించేందుకు వారిని ప్రోత్సహిస్తూ వారికి ఇవ్వవలసిన బెనిఫిట్స్ అన్ని సకాలంలో అందిస్తున్నామని నగరపాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబు తెలిపారు. గురువారం కార్పొరేషన్ కార్యాలయం మేయర్ ఛాంబర్ లో జరిగిన కార్యక్రమంలో నాలుగవ తరగతి ఉద్యోగులు ఒక్కొక్కరికి నాలుగు జతల పాదరక్షలను అందజేశారు. ఈ సందర్భంగా కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు మాట్లాడుతూ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య, మేయర్ నూర్జహాన్ పెదబాబు,కమిషనర్ ఏ.భాను ప్రతాప్ సమన్వయంతో కార్మికులకు ఇవ్వవలసిన బెనిఫిట్స్,ప్రమోషన్స్,ఏరియర్స్ అన్ని సకాలంలోఇచ్చి కార్మికులను సంతోషపెట్టి వారితో సక్రమంగా విధులు చేయిస్తున్నామన్నారు. సంవత్సరానికి 2 జతల పాదరక్షలు చొప్పున రెండు సంవత్సరాలకు సంబంధించి ఒక్కొక్కరికి నాలుగు జతలు పాదరక్షలు స్త్రీ పురుషులు 296 మందికి ఈరోజు అందజేశామని ఎస్ ఎం ఆర్ పెదబాబు తెలిపారు. శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య,మేయర్ నూర్జహాన్ పెదబాబు ఆదేశాలతో నగర ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలు వీధిలైట్లు, రోడ్లు, డ్రైనేజీలు,మంచినీరు,పారిశుద్ధ్యశీ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ప్రైవేటు ఏజెన్సీ ద్వారా నాలుగు



ప్రాంతాల్లో 40 మంది సిబ్బందితో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నామనీ తెలిపారు.

వీధిలైట్ల విషయానికి వస్తే 17 వేల 500 వీధిలైట్లు సక్ర మంగా ఎలిగే విధంగా వాటికి సంబంధించిన అన్ని రకాల స్పేర్ పార్ట్స్ సిద్ధం చేశామని కో–ఆప్షన్ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డి. శ్రీనివాస్, బి.శివారెడ్డి, సూప ర్నిండెంట్ సిరాజుద్దీన్,కార్పొరేటర్లు సబ్బన శ్రీనివాసరావు, ఎర్రంశెట్టి నాగబాబు,పాము శ్యామ్యూల్ పాల్గొన్నారు.

# మైక్రో ఫిల్టర్, డ్రైనేజీల నిర్మాణానికి రూ. 38 లక్షలు నిధులు మంజూరు

## తెలుగు రైతు అధ్యక్షులు అంజిబాబు వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం అడవిపాలెం గ్రామ పరిధి గగ్గిపర్రు గ్రామంలోను, అడవి పాలెం గ్రామాల్లో ప్రజలకు రక్షిత మంచినీటి అందించే మైక్రో ఫిల్టర్ నిర్మాణానికి రూ. 18 లక్షలు నిధులు స్థానిక శాసనసభ్యులు, ఏపీ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు మంజూరు చేయించారని ఎలమంచిలి మండల తెలుగు రైతు అధ్యక్షుడు చెరుకూరి రామాంజనేయులు (అంజిబాబు) తెలిపారు. గతంలో లక్ష లీటర్లు నీళ్లు మాత్రమే ఫిల్టర్ అయ్యాయని, ఇప్పుడు కొత్త మైక్రో ఫిల్టర్ వలన రోజూ పది లక్షల లీటర్లు ఫిల్టర్ అవుతుంది అని ఎక్కువ మందికి మంచినీరు అందించడానికి అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సమస్య విషయమై మంత్రి నిమ్మలకు విన్నవించగా ఆయన స్పందించి ఈ నిధులు మంజూరు చేయించారని అంజి బాబు తెలిపారు. అదేవిధంగా గగ్గిపర్రు గ్రామంలో డ్రైనేజీల నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు.

అదే విధంగా అడవి పాలెం గ్రామానికి కూడా మరో 10 లక్షల రూపాయలు నిధులు డ్రైనేజీల నిర్మాణానికి మంజూరైనట్లు అంజిబాబు తెలిపారు. డ్రైనేజీల సమస్య కూడా మంత్రి దృష్టి తీసుకెళ్లగా స్పందించి ఈ నిధులు మంజూరు చేశారని తెలిపారు. మండల ప్రజా పరిషత్ నుంచి ఈ నిధులు మంజూరయ్యాయని తెలిపారు. త్వరలోనే ఈ అభివృద్ధి పనులకు మంత్రి నిమ్మల శంకుస్థాపన చేస్తారని, అనంతరం పనులు ప్రారంభిస్తామని అంజిబాబు తెలిపారు. గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు కి ఈ సందర్భంగా అంజిబాబు కృతజ్ఞతలు తెలిపారు.



## పెద్దనాపల్లి చిన్నంపేట రహదారి పనులను పరిశీలించిన ఏలేశ్వరం మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహామూర్తి(బుజ్జి )

ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి నుంచి చిన్నింపేట వరకూ గల రహదారి పనులను కోటి 35 లక్షల రూపాయలు వ్యయంతో నూతనంగా నిర్మింస్తున్న రహదారి పనులను ఏలేశ్వరం మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహామూర్తి (బుజ్జి)ఉపాధ్యక్షుడు సాదే లోవరాజు గురువారం పరిశీలించారు.



ఈ రహదారి పనులను పారదర్శకంగా చేపట్టాలని కాంట్రాక్టర్ కు వారు సూచించారు. త్వరి తగతిన రహదారి నిర్మాణం చేపట్టి పూర్తి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిరిపురం సర్పంచ్ పీతల నూకరాజు,దనేకుల భద్రం, సుంకర సత్తిబాబు, మాజీ ఎంపీటీసీ ఓనేం మంగ, బచ్చల శివ, అదృష్ట దీపుడు, జార్జ్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొనారు.

## యర్రవరం లో పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరం

ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామములో పశు వైద్యాధికారి మంజూష ఆద్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కూటమి నాయకులు నీరుకొండ సత్యనారాయణ, బసా ప్రసాద్, మైరాల కనకరావు హాజరయ్యారు. ఈ పశు ఆరోగ్య శిబిరం లో పశువుల ఆరోగ్య తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. గర్భం తదితర



వ్యాధులకు సంబంధించిన వైద్యాన్ని పశువులకు అందించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర పశువర్ధక శాఖ అధ్వర్యంలో ఈ నెల 19 వ తేదీ నుంచి 30 వ తేదీ వరకూ పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించ నున్నామన్నారు. ఈ ఆరోగ్య శిబిరాల ద్వారా గ్రామాల్లో రైతులకు తమ యొక్క పశువుల వ్యాధి తదితర అంశాలపై అవగాహనతో పాటు నివారణకు ఎంతగానో ఉపయోగపడునాయన్నారు. రైతులు ఈ సేవలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అసిస్టెంట్ లు వంశీ, శ్రీనివాస్, హుసేన్ పద్మలత, పలువురు పాడి రైతులు పాల్గోన్నారు.

## భీష్మ ఏకాదశితో ముగిసిన మాఘమాస రథసప్తమి ఉత్సవాలు



ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లిలోని శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహ స్వామివారి మాఘమాస రథసప్తమి ఉత్సవాలు గురువారం ముగిశాయని ఆలయ కార్య నిర్వహణ అధికారి సిహెచ్ సాయి తెలిపారు. గురువారం భీష్మ ఏకాదశి సందర్భంగా స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సూర్యోదయ వేళ స్వామివారికి సుప్రభాత సేవ, నవ కలశ పంచామృత స్నపన, విశేష అలంకారంతో నిత్య పూజలు నిర్వహించగా, శ్రీ యోగాంజనేయ స్వామివారికి పంచామృత స్నపన, అలంకరణ, సహస్ర తమాల పత్రార్చన, అష్టోత్తర శతనామావళి, అప్పల నివేదన చేశారు. అనంతరం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి సహిత సుదర్శన మహా మంత్ర హోమం పూర్ణాహుతి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి రజిత ఊయల ఉత్సవం, శ్రీ పుష్పయాగం వైభవోపేతంగా జరిగింది. విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, విశేష అర్చన, పర్యంక శయనోత్సవం, పవలింపు సేవల అనంతరం నీరాజన, మంత్రపుష్ప, తీర్థ ప్రసాద వినియోగం చేశారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు వేదాంతం శేషుబాబు, గుడిపూడి అనంతకృష్ణ నిర్వహించగా, ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు (నూజివీడు) సహకరించినట్లు ఆలయ ఈవో సాయి తెలిపారు.

### శ్రీ శ్రీ శ్రీ రాజారాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయానికి

## బదిరెడ్డి గోవిందు సౌజన్యంతో ప్రత్యేక పుష్పాలతో అలంకరణ, తొలి పూజ

ప్రజాభూమి ప్రతినిధి–ఏలేశ్వరం

ఏలేశ్వరంలో పట్టణంలో భీష్మ ఏకాదశి పర్వదనము సంద్రభంగా గురువారం శ్రీశ్రీశ్రీ రాజా రాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయానికి బదిరెడ్డి గోవిందు బాబు అధ్వర్యంలో ప్రత్యేక పూలతో అలంకరించారు. ఈ సందర్భగా తెల్లవారు జాము నుండి ఆలయానికి భక్తులు పోటెత్తారు. తొలి పూజను ఆనవాయితీ ప్రకారం బదిరెడ్డి గోవిందు దంపతులు, కుటుంబ సభ్యులు చేతుల మీదుగా జరిపించారు. ఆలయాలలో భజనలు, భక్తి పారవశ్యంతో, ఆధ్యాత్మిక శోభ సంతరించు కున్నాయి. ఈ



సందర్భముగా బదిరెడ్డి గోవిందు బాబు మాట్లా



డుతూ, వంశపారపర్యంగా, మా తాతల కాలం నుండి ప్రతీ ఏటా భీష్మ ఏకాదశి పర్వదినాన మా కుటుంబ సభ్యులచే స్వామివారికి ఆలయానికి ప్రత్యేక పుష్పాలతో అలంకరణ కొనసాగిస్తున్నామని అన్నారు. తెల్లవారు తొలి పూజలో మా కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టడం జరుగుతుందని ఆయన వివరించారు . ఈ భీష్మ ఏకాదశి పర్వదినము సందర్భముగా ప్రతీ ఒక్కరూ సుఖ సంతోషాలతో ఆనందము గా ఉండాలని రాజారాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామిని కోరుకున్నామని ఈ సందర్భంగా గోవిందు బాబు చెప్పారు.

# మండలి వెంకట కృష్ణారావు పేరుతో అంతర్జాతీయ తెలుగు కేంద్రం ఏర్పాటు ఆనందకరం

- తెలుగు విశ్వవిద్యాలయ అభివృద్ధికి దశలవారీ ప్రణాళిక
- రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం

తెలుగు భాష పరిరక్షణ కోసం ఎనలేని కృషి చేసిన మండలి వెంకట కృష్ణారావు పేరుతో అంతర్జాతీయ తెలుగు కేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందకరమని శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి పూర్వ వైభవం తీసుకురావాలనే లక్ష్యంతో విశ్వవిద్యాలయ అంతర్గత రహదారుల అభివృద్ధికి రూ.75 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ ఆవరణలో సంగీతం, నృత్యం, పరీక్షల కేంద్రాలు, మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రానికి సంబంధించిన విభాగాలను శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఉపకులపతి డా. డి. మునిరత్నం నాయుడు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, సీఎస్ఆర్ నిధులు, దాతల సహకారంతో విశ్వవిద్యాలయాన్ని మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. మాతృభాష పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రాథమిక విద్య మాతృభాషలోనే అందించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. తెలుగు భాష పరిరక్షణకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరూ అభినందనీయులని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన కారణంగా తెలుగు విశ్వవిద్యాలయం తీవ్ర నష్టాన్ని చవిచూసిందని, గత ప్రభుత్వాల హయాంలోనూ నష్టం వాటిల్లిందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లు తెలుగు విశ్వవిద్యాలయ పునరుద్ధరణకు ముందుకు రావడం అభినందనీయమని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలుగు భాష పరిరక్షణకు



కృషి చేస్తున్న మునిరత్నం నాయుడును ఉపకులపతిగా నియమించడం ఎంతో సముచితమని అన్నారు. విశ్వవిద్యాలయానికి సంబంధించిన 10 ఎకరాల భూమి వ్యవసాయ విశ్వవిద్యాలయానికి కేటాయించబడిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇక్కడే తెలుగు విశ్వవిద్యాలయ అభివృద్ధి జరిగితే ఆ భూమిని తిరిగి పొందే అవకాశం ఉందని తెలిపారు. యూనివర్సిటీ అభివృద్ధికి అదనంగా రూ.50 లక్షలు తీసుకువస్తామని హామీ ఇచ్చామని, ఇప్పటికే



రూ.75 లక్షలు సమకూర్చినట్లు చెప్పారు. గెయిల్, ఓఎన్‌జీసీ, పేపర్ మిల్లు, అవంతి సీడ్స్ వంటి పారిశ్రామిక సంస్థల నుంచి నిధులు సమీకరించి అభివృద్ధి పనులు చేపడతామని వెల్లడించారు.

తెలుగువిశ్వవిద్యాలయ ఉపకులపతి డా. డి. మునిరత్నం నాయుడు మాట్లాడుతూ, తెలుగు విశ్వవిద్యాలయాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి సుమారు రూ.100 కోట్ల నిధులు అవసరమని తెలిపారు. అయితే దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, తన హయాంలో పూర్తి స్థాయిలో బాధ్యతాయుతంగా అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. యూనివర్సిటీ ఏర్పాటు విషయంలో శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారు, ఆదిరెడ్డి శ్రీనివాస్ చేసిన కృషిని ఆయన ప్రశంసించారు. అక్టోబర్ 23వ తేదీన శాసన సభ్యుల సమక్షంలో ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా యూనివర్సిటీ అభివృద్ధికి రూ.50 లక్షలు అందజేస్తానని ఇచ్చిన హామీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదనపు నిధుల సమీకరణ కోసం కూడా వారు విశేషంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.9 కోట్ల 40 లక్షల నిధుల విడుదలకు ప్రతిపాదనలు పంపినట్లు, తదుపరి ఆర్థిక సంవత్సరంలో తాత్కాలికంగా మూడు షెడ్ల నిర్మాణానికి రూ.2 కోట్ల 20 లక్షలతో ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. పరిపాలన భవనం, గ్రంథాలయం, ఆడిటోరియం, మ్యూజియం, వివిధ పీఠాలకు సంబంధించిన భవనాలతో కలిపి మొత్తం 10 శాశ్వత భవనాల నిర్మాణం అత్యవసరమని చెప్పారు. ప్రస్తుతం ఉన్న 35 ఎకరాల భూమిని పూర్తి స్థాయిలో యూనివర్సిటీ పరిధిలోకి తీసుకొస్తే బహుళ అంతస్తుల భవనాల నిర్మాణం చేపట్టవచ్చని వివరించారు.

తెలుగు విశ్వవిద్యాలయంతో తనకు ఉన్న అనుబంధం, పరిచయాలను ఉపయోగించి శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం తన వంతు కృషి నిరంతరం కొనసాగిస్తానని ఉపకులపతి తెలిపారు. ప్రభుత్వం కొంత ఆర్థిక సహకారం అందిస్తే సీఎస్ఆర్ నిధుల సమీకరణ కోసం కూడా కృషి చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం పీఠాధిపతి ఏం. శ్రీనివాస్, కూచిపూడి పీఠాధిపతి డా. రవి బాలకృష్ణ, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర రావు, స్థానిక నాయకులు మచ్చేటి ప్రసాద్, పందురి అప్పారావు, సీహెచ్. కుర్మయ్య , సన్నిధానం శాస్త్రి, పలువురు రిటైర్డ్ అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

- పిడింగోయ్యి పంచాయతీలో సిసి రోడ్ల ప్రారంభోత్సవాలు, పనుల పురోగతి పరిశీలన
- రాజమహేంద్రవరం రూరల్ పరిధిలో రూ.1.60 కోట్ల అభివృద్ధి పనులు పురోగతిలో
- ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

**ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికే అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. గురువారం ఉదయం రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం పిడింగోయ్యి గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిడింగోయ్యి పంచాయితీ ఎస్‌విజి మార్కెట్ వద్ద రూ.9 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను శాసనసభ్యులు ప్రారంభించారు. అలాగే పిడింగోయ్యి పంచాయితీ పరిధిలోని కవలగొయ్యి గ్రామంలో రూ.75 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును కూడా ఆయన ప్రారంభించారు. అనంతరం పిడింగోయ్యి గ్రామంలో సంబంధిత శాఖ నిధులతో చేపట్టనున్న సిసి రోడ్ నిర్మాణ, అభివృద్ధి పనులను శాసనసభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు .రాజమహేంద్రవరం రూరల్ మండలంలో అభివృద్ధి పనులు ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్నామని, అందులో భాగంగానే పిడింగోయ్యి పంచాయతీ నుండి మోరంపూడి వరకు సిసి రోడ్ నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని



పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా అవసరాన్ని బట్టి ఇతర అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. గతంలో కూడా పిడింగోయ్యి పంచాయతీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా పిడింగోయ్యి గ్రామంలోని మెయిన్ రోడ్డు వద్ద సంబంధిత శాఖ నిధులతో చేపట్టనున్న మరో సిసి రోడ్ నిర్మాణ పనులకు కూడా శాసనసభ్యులు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం పరిధిలో మొత్తం రూ.1 కోటి 60 లక్షల రూపాయల విలువైన వివిధ అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల నాయకులు మత్స్యేటి ప్రసాద్, రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పందురి అప్పారావు, వాసిరెడ్డి బాబి, డి.ఈ సత్యనారాయణ, కార్పొరేషన్ మరియు రైల్వే శాఖ అధికారులు తదితరులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సాధికారతే రాష్ట్ర అభివృద్ధికి పునాది

–మెప్మా మహాజన సభలో మంత్రి సారథి



**ప్రజా భూమి ప్రతినిధి–నూజివీడు**

నూజివీడు పురపాలక సంఘ పరిధిలోని స్త్రీశక్తి భవనంలో గురువారం నిర్వహించిన మెప్మా మహాజన సభలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మహిళల సాధికారతకు ముఖ్యమంత్రి చంద్రబాబు సుమారు 30 సంవత్సరాల క్రితమే డ్వాక్రా, మెప్మా గ్రూపులను ఏర్పాటు చేసి మహిళలను ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దారని తెలిపారు. నేడు మహిళలు విజయవంతమైన వ్యాపారవేత్తలుగా ఎదుగుతున్నారంటే అది ఆనాటి దూరదృష్టి నిర్ణయాల ఫలితమన్నారు. మెప్మా ద్వారా మంజూరయ్యే రుణాలు, ఉపాధి అవకాశాలను సమర్థంగా వినియోగించుకుని ప్రతి కుటుంబంలో ఒక మహిళను వ్యాపారవేత్తగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. చదువుతోనే సమాజంలోని మోసాల నుంచి రక్షణ సాధ్యమని మహిళలు తప్పనిసరిగా విద్యాభ్యాసం చేయాలని సూచించారు. విజయవంతంగా వ్యాపారాలు నిర్వహిస్తున్న మహిళలను మంత్రి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ పి. మాధవి, బ్యాంకు మేనేజర్లు, మునిసిపల్ వైస్ చైర్‌పర్సన్ పగడాల సత్యనారాయణ, కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నెల్లిమర్ల అమరవీరుల పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తాం...

–ఐఎఫ్‌టియు.



**పజా భూమి ప్రతినిధి–బుట్టాయగూడెం**

నెల్లిమర్ల అమరవీరుల పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తామని ఐఎఫ్టియు డివిజన్ నాయకుడు కత్తుల రాజేష్ అన్నారు. నెల్లిమర్ల అమరవీరుల 32వ వర్ధంతి సందర్భంగా కె.ఆర్.పురం గిరిజన కార్పొరేషన్ గొడౌన్ వద్ద ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో గురువారం సంస్మరణ సభ నిర్వహించారు. సభకు ముందుగా అమరవీరుల చిత్రపటానికి పూలమాలవేసి రెండు నిమిషాలు మౌనంపాటించారు. అనంతరం జరిగిన సభలో కత్తుల రాజేష్ మాట్లాడుతూ 1994 లో నెల్లిమర్ల జూట్ మిల్ లాకౌట్ చేశారని దీనితో వేలాది కార్మిక కుటుంబాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనోపాధి కోల్పోయారని తెలిపారు. యాజమాన్య విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన కార్మికులపై అప్పటి ప్రభుత్వం అమానుషంగా కాల్పులు జరిపిందని, ఆ కాల్పుల్లో ఐదుగురు కార్మికుల అమరులయ్యారని గుర్తు చేశారు.. కార్మిక వర్గానికి ఆదర్శంగా నిలిచిన ఆ పోరాటం నేటి కార్మికులు ఆ బాటలో నడవాలని ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉద్యోగ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోడియం మోహన్, దేవరపల్లి రాజు, పూనెం రమణ, మడకం రాజ్ కుమార్, కొరస రవి, తెల్లం బుజ్జి, మూలెం నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

## మానవతామూర్తి వితరణ

**ప్రజా భూమి ప్రతినిధి–బుట్టాయగూడెం**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు జంగారెడ్డిగూడెంకు చెందిన అయినాల వెంకటరమణమూర్తి (మానవతా మూర్తి) యూనిఫామ్ దుస్తులను అందించారు. ఈ సందర్భంగా కళాశాలలో గురువారం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ దుర్గామహేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా, అంకిత భావంతో విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని అన్నారు. పేదరికం విద్యాభ్యాసానికి ఆటంకం కాకూడదని, ఎంతోమంది ప్రముఖులు పేద కుటుంబాల నుంచి వచ్చి ఉన్నత శిఖరాలు



అధిరోహించారని అన్నారు. శ్రద్ధతో విద్యాభ్యాసాన్ని కొనసాగించే విద్యార్థులకు ప్రభుత్వ నుండి, సమాజం నుండి సహాయ సహకారాలు అందుతాయని తెలిపారు. విద్యార్థులు డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలకు, దురాలవాట్లకు దూరంగా ఉండి, విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మనేంద్ర రావు మాట్లాడుతూ విద్యార్థులకు సహాయం అందించిన దాతలను అభినందించారు. విద్యార్థులు అంకితభావంతో విద్యాభ్యాసాన్ని కొనసాగించినట్లయితే సమాజం విద్యార్థులకు సహాయం చేయడానికి ముందుకు వస్తుంది అన్నారు. 60 మంది విద్యార్థులకు 30 వేల రూపాయల వ్యయంతో మానవతా మూర్తిగా ప్రసిద్ధి చెందిన అయినాల వెంకట రమణ మూర్తి 60 మంది విద్యార్థులకు రూ. 30 వేల రూపాయల వ్యయంతో అందించిన యూనిఫామ్ దుస్తులను విద్యార్థులకు ఎస్సై దుర్గా మహేశ్వర రావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మనేంద్ర రావు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జగదీష్, మల్లవరపు సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అక్కులన్న, సీనియర్ లెక్చరర్ మద్రి వెంకటేశ్వరరావు, అధ్యాపకులు సునీత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నెయ్యి కాని నెయ్యితో తిరుమల లడ్డూల తయారీ

- వైసీపీ పతనం ఖాయం
- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

**ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట**

కొత్తపేట - వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డూల తయారీలో నెయ్యి కాకుండా కల్తీ పదార్థాలు వినియోగించి భక్తుల మనోభావాలు, తిరుమల పవిత్రతను దెబ్బతీశారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తీవ్రంగా విమర్శించారు. సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో ఏర్పాటైన సిట్ నివేదిక వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో, వైసీపీ ప్రభుత్వంలో జరిగిన దుశ్చర్యలకు నిరసనగా గురువారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కొత్తపేట బస్టాండ్ సెంటర్ నుంచి శ్రీ హరిహర దేవాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆలయ శుద్ధి కార్యక్రమం చేపట్టి, వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సిట్ నివేదికలో పాల పదార్థాలే లేని కల్తీ నెయ్యితో







లడ్డూలు తయారు చేసినట్టు స్పష్టమైందన్నారు. అప్పట్లో తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉండగానే ఈ అంశాన్ని లేవనెత్తిందని గుర్తు చేశారు. తప్పు తేలినప్పటికీ వైసీపీ నాయకులు పశ్చాత్తాపం లేకుండా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. సుమారు 60 లక్షల టన్నుల నెయ్యి పేరుతో కల్తీ పదార్థాలు వినియోగించడంతో పాటు దాదాపు రూ.250 కోట్ల అవినీతి జరిగిందని సిట్ పేర్కొందన్నారు. రసాయనాలతో తయారు చేసిన నెయ్యి కాని నెయ్యితో సుమారు 20 కోట్ల లడ్డూలు భక్తులకు పంపిణీ చేయడం అత్యంత అపవిత్రమైన చర్యగా ఆయన అభివర్ణించారు. వైసీపీ పాలనలో దేవాలయాలపై వరుస దాడులు జరిగాయని, అంతర్వేది రథ దగ్ధం, బెజవాడ దుర్గమ్మ వెండి సింహాల చోరీ, సింహాచలంలో అపవిత్ర ఘటనలు ఇందుకు ఉదాహరణలని తెలిపారు. చివరికి దేవదేవుడైన తిరుమల వెంకటేశ్వర స్వామి పవిత్రతకే భంగం కలిగించారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి భక్తులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసిన ఎమ్మెల్యే, వైసీపీ నాయకులు ఇప్పటికైనా తప్పును ఒప్పుకుని ప్రాయశ్చిత్తం చేసుకోవాలని సూచించారు. లేకపోతే చేసిన పాపాలకు దేవదేవుడే తగిన శిక్ష విధిస్తారని హెచ్చరించారు. ఈ అంశంపై ప్రభుత్వం కూడా కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

## బిషప్ డా. జయరావ్ పొలిమేరని మర్యాదపూర్వకంగా కలిసిన చింతమనేని ప్రభాకర్



**ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు**

ఏలూరు రోమన్ కతోలిక పీఠాధిపతి మహా ఘనత వహించిన బిషప్ డా. జయరావ్ పొలిమేరని ఏలూరులోని బిషప్ హౌస్ లో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా బిషప్ హౌస్ కు విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ని ఏలూరు పీఠాధిపతి, పలువురు గురువులు సత్కరించారు. బిషప్ జయరావ్ పొలిమేర ఆధ్వర్యంలో ఏలూరు రోమన్ కతోలిక పీఠం ఆధ్వర్యంలో చేస్తున్న ప్రజా సేవలను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్. బేదంపూడి రాజు, ఫాదర్ బాల, ఫాదర్ మైఖేల్, ఫాదర్ స్టీవెన్ స్టీవెన్ సహా పలువురు గురువులు పాల్గొన్నారు.

## పారా అథ్లెటిక్స్‌లో హీల్ పారడైజ్ విద్యార్థుల ప్రతిభ



**ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి**

ఈనెల 27వ తేదీ నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 8వ పారా అథ్లెటిక్స్ పోటీల్లో తోటపల్లి హీల్ పారడైజ్ అంధ పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ యార్లగడ్డ లతా చౌదరి తెలిపారు. అండర్––12 విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో జి. సునీత బంగారు పతకం, షాట్‌పుట్‌లో వెండి పతకం సాధించగా, 500 మీటర్ల పరుగు పందెంలో కె. సునీల్ రజిత పతకం సాధించారు. అలాగే 5 కిలోమీటర్ల పరుగు పందెంలో సిహెచ్. ప్రవీణ్ రజిత పతకం, లాంగ్ జంప్‌లో కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కోనేరు సత్యప్రసాద్, అకాడమిక్ డైరెక్టర్ మణి, కోచ్‌లు నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, అంధ పాఠశాల ఇన్‌చార్జి కె. అబ్రహం విద్యార్థులను అభినందించారు.

# కాకినాడలో స్కూల్ పిల్లల ఆటోను ఢీ కొన్న లారీ

- నాలుగవ తరగతి విద్యార్థిని కంచెపు లక్ష్మి ఐశ్వర్య మృతి
- మరో ఎనిమిది మందికి గాయాలు
- విద్యార్థుల ఆటోను ఢీకొన్న లారీ కోసం పోలీసులు గాలింపు

**ప్రజా భూమి ప్రతినిధి–కాకినాడ**

కేంద్రీయ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థులను తీసుకు వెళుతున్న ఆటోను లారీ ఢీకొన్న ఘటనలో కాకినాడ లోని రాయుడు పాకలు వద్ద గురువారం ఉదయం జరిగింది. ఈ దుర్ఘటన లో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని మృతి చెందగా, మరో ఎనిమిది మంది విద్యార్థినిలకు గాయాలయ్యాయి. కాకినాడ రూరల్ మండలం రాయుడుపాలెం సెంటర్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కాకినాడ రూరల్



మండలం పండూరు గ్రామంలో ఉన్న కేంద్రీయ విద్యాలయానికి ప్రతిరోజు కాకినాడ నగరంలో చదువుతున్న విద్యార్థులను ప్రైవేటు ఆటోలలో విద్యార్థులు వెళుతుంటారు. అందు



లో భాగంగా గురువారం ఉదయం వలసపాకల గ్రామానికి చెందిన విద్యార్థులు ఆటోలో వెళుతుండగా రాయుడుపాలెం సెంటర్ సమీపంలో గుర్తుతెలియని లారీ ఢీకొని పరార్ అయింది. ఆటోలో ఉన్న తొమ్మిది మంది విద్యార్థులకుగాను నాలుగో తరగతి చదువుతున్న రూరల్ మండలం వలస పాకల ఇందిరా కాలనీకి చెందిన కంచెపు లక్ష్మీ ఐశ్వర్య (9) తీవ్ర గాయాలు కావడంతో ఏడిబి రోడ్లో ఉన్న మెడికవర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మిగిలిన గాయాలు పాలైన విద్యార్థులను కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆటోని ఢీకొని పరారైన లారీ కోసం సర్పవరం పోలీసులు గాలిస్తున్నారు. సర్పవరం సీఐ బి. పెద్దిరాజు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## శాసనసభ్యులు బాలరాజును కలిసిన ఏఎంసీ చైర్మన్



**ప్రజాభూమి ప్రతినిధి–జీలుగుమిల్లి**

రాష్ట్ర ప్రభుత్వం నుండి పోలవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమింపబడిన జీవో రావడంతో పొట్ట రామారావు మ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు శాసనసభ్యులకు పుష్పం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ని ఏఎంసి చైర్మన్ గా జీవో వచ్చిన సందర్బంగా పొట్టా రామారావు( వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్) మ్మెల్యే ని మర్యాద పూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా తనకు అండదండలు అందజేయాలని కోరారు. శాసనసభ్యులు ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీని ముందుకు తీసుకెళ్తామని అన్నారు.

# కాకినాడ పారిశుద్ధ్యం వ్యవస్థ మెరుగు పరిచ్చేందుకు 8 నూతన తొట్టి ఆటోలు

## ప్రారంభించిన జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట్రావు

**ప్రజా భూమి ప్రతినిధి–కాకినాడ**

గ్రామాల్లో పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపరిచే చర్యలో భాగంగా ఇంటింటి నుంచి తడి పొడి చెత్త లను వేరువేరుగా సేకరించి సంపద సృష్టి కేంద్రాలకు (ఎస్డబ్ల్యూపీసీ) తరలించేందుకు విలుగా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా సమకూర్చిన 8 నూతన ఆటోలను గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు.. జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, ఇన్చార్జి జిల్లా పంచాయతీ అధికారి ఎం.బాలామణి ఇతర అధికారులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ వెంకట్రావు మాట్లాడుతూ.. గ్రామాల్లోని ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్త లను వేరుగా సేకరించి చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలకు తరలించేలా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛంద కార్పొరేషన్ ద్వారా ఎంపిక చేసిన 06మండలాలకు 8 ఈవీ ఆటోలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈవీ ఆటోలు గ్రామాల్లో మారుమూల ప్రదేశాలకు కూడా వెళ్లి చెత్తను సేకరించేలా సౌలభ్యంగా ఉంటుందన్నారు. వీటిని స్థానిక పంచాయతీ సెక్రెటరీలు నిత్యం పర్యవేక్షణ





చేయడం జరుగుతుందన్నారు. ఆయా గ్రామాల ప్రజలకు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా కృషి చేయాలని డీఆర్వో వెంకటరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

శుక్రవారం 30 జనవరి 2025

## పేదలకు కష్టం అంటే సీఎం చంద్రబాబు ఉదారంగా స్పందిస్తున్నారు

**-సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా పరిటాల శ్రీరామ్**
**-నియోజకవర్గంలో 34మందికి రూ.17.10లక్షల చెక్కులు అందజేత**
**-ఇది పేదల పక్షాన ఉండే ప్రభుత్వమన్న శ్రీరామ్**


ప్రజా భూమి, ధర్మవరం



పేదలకు ఆరోగ్యం విషయంలో ఏ కష్టం వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ఉదారంగా స్పందిస్తున్నారని.. ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. నియోజకవర్గంలోని పలువురికి ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. మొత్తం 34మందికి 17.10లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు పరిటాల శ్రీరామ్, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ కొన్ని సార్లు ఎన్టీఆర్ వైద్య సేవలు అందనివారు ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి వారిని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చంద్రబాబు ఆదుకుంటున్నారన్నారు. ఇప్పటి వరకు ధర్మవరం నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా సీఎంఆర్ఎఫ్ కింద సాయం చేశారన్నారు. వైద్య పరంగా ఎవరికి కష్టం ఉన్నా.. ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని శ్రీరామ్ స్పష్టం చేశారు...

## నందవరంలో శిథిలావస్థలో ఉన్న పీహెచ్‌సీకి రూ.36 లక్షల మంజూరు చేసినమంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరం బీజేపీ నాయకులు తొగటవీర క్షత్రియ ఎర్రజోడు లోకేష్ గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. నందవరం గ్రామంలో శిథిలావస్థకు చేరిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యను మంత్రి అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, పూర్తి స్థాయిలో అవగాహన చేసుకొని ఎలాంటి ఆలస్యం చేయకుండా తక్షణమే స్పందించారు. నందవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరమ్మత్తులు, అభివృద్ధి పనుల నిమిత్తం రూ.36 లక్షల నిధులను వెంటనే మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది కేవలం ఒక పరిపాలనా నిర్ణయం మాత్రమే కాకుండా, చేనేత పుణ్యక్షేత్రమైన నందవరం గ్రామంపై, అక్కడ నివసిస్తున్న ప్రజలపై ముఖ్యంగా తరతరాలుగా చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కార్మికుల ఆరోగ్యం, సంక్షేమంపై మంత్రి సత్యకుమార్ యాదవ్ కి ఉన్న గాఢమైన నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలన్న దృఢ సంకల్పంతో, సమస్యలను నేరుగా గుర్తించి వెంటనే నిర్ణయాలు తీసుకునే నాయకత్వం మంత్రి ప్రత్యేకతగా ప్రజలు ప్రశంసిస్తున్నారు. చేనేత వృత్తి కేవలం ఉపాధి మాత్రమే కాకుండా మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అనే భావనతో, ఆ రంగాన్ని బలోపేతం చేయడంలో, చేనేత కార్మికుల ఆరోగ్యం, భవిష్యత్తు భద్రత కోసం మంత్రి వర్యులు సత్యకుమార్ యాదవ్ చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు అభిప్రాయపడుతున్నారు. చేనేత కార్మికుల సంక్షేమం, గ్రామీణ ప్రజల ఆరోగ్యం పట్ల నిబద్ధతతో పనిచేస్తూ, ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారాలు అందిస్తున్న ఇలాంటి నాయకత్వమే నేటి సమాజానికి అవసరం అని నందవరం పీహెచ్‌సీకి నిధుల మంజూరు ఘటన మరోసారి నిరూపించిందని స్థానికులు పేర్కొన్నారు.

## రూ.5 కోట్లతో విద్యుదీకరణ పనులకు శ్రీకారం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణ అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూచనల మేరకు పట్టణంలో సమగ్ర విద్యుదీకరణ పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా గురువారం ముద్దిరెడ్డిపల్లి ప్రాంతంలో విద్యుదీకరణ పనులను మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రూ.5 కోట్లతో పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లి, సింగరెడ్డిపల్లి, మేళాపురం, కొట్నూరు, కొల్లకుంట ప్రాంతాల్లో పాత విద్యుత్ స్తంభాలను తొలగించి, నూతన స్తంభాలను ఏర్పాటు చేయడంతో పాటు ఆధునిక విద్యుత్ సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ నిధులను ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకుని మంజూరు చేయించారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా పనులను త్వరితగతిన పూర్తి చేసి హిందూపురాన్ని విద్యుత్ కాంతులతో వెలిగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బండారు బాలాజీ, హరీష్ కుమార్, నాగేంద్ర, మారుతి, నారాయణ రెడ్డి, బాబు, విద్యుత్ శాఖ ఎఈ జబీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**-యుటియుసి పిలుపు**




ప్రజాభూమి, హిందూపురం టౌన్

దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12వ తేదీన జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని యుటియుసి నాయకులు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం హిందూపురంలో నిర్వహించిన సమావేశంలో కార్మిక వర్గ సమస్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ ఏ. శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్రధాని మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వర్గ హక్కులను కాలరాస్తూ, పాత కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తోందని ఆరోపించారు. ఈ మార్పులు పూర్తిగా కార్పొరేట్ సంస్థలు, పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉండి, కార్మికుల హక్కులను బలహీనపరుస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి పేరుతో కార్పొరేట్ శక్తులకు భూములు కట్టబెడుతూ, పెద్ద కంపెనీలకు లాభాలు చేకూర్చే విధానాలు అవలంభిస్తోందని విమర్శించారు. ఉద్యోగ వర్గం, కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగించే విధంగా మార్పులు తీసుకువస్తున్నారన్నారు. దేశంలోని జాతీయ కార్మిక సంఘాలు, ఫెడరేషన్లు, స్వతంత్ర సంఘాలు కలిసి ఈ సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గంగాధర్, కృష్ణ, శివకుమార్, ప్రదీప్ కుమార్, ముజీహిద్ తదితరులు పాల్గొన్నారు.

# నెయ్యి కల్తీపై సిట్ స్పష్టమైన నివేదిక ఇచ్చినా ఇంకా బుకాయిస్తారా..?

- వైసీపీ నాయకులపై ధర్మవరం తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆగ్రహం
- విజయ చౌడేశ్వరిదేవి ఆలయ పుష్కర కుంభాబిషేక, మహా సంప్రోక్షణలో పాల్గొన్న శ్రీరామ్
- శ్రీరామ్ కు ఘన స్వాగతం, అమ్మవారికి ప్రత్యేక పూజలు
- వైసీపీ చేసిన తప్పుకు క్షమాపణ లేదన్న శ్రీరామ్

ప్రజా భూమి, ధర్మవరం



కోట్లాది మంది ఆరాధ్య దైవమైన తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి లడ్డూ కల్తీ జరిగిందని సిట్ నివేదిక ఇచ్చినా.. వైసీపీ నాయకులు ఇంకా బుకాయిస్తున్నారని ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మవరం పట్టణంలోని శివానగర్ లోని విజయ చౌడేశ్వరిదేవి ఆలయ పుష్కర కుంభాబిషేక, మహా సంప్రోక్షణ మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నిర్వాహకులు, అర్చకులు శ్రీరామ్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం చౌడమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి సంప్రోక్షణలో పాల్గొన్నారు. అర్చకులు శ్రీరామ్ కు ప్రత్యేక ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ తొగటవీర క్షత్రియులు, చేనేతల ఆరాధ్య దైవమైన చౌడమ్మ అమ్మవారి ఆశీస్సులు ధర్మవరం ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. హిందూవుల పూజా కార్యక్రమాలు, ఆచార వ్యవహారాలు చాలా పవిత్రంగా ఉంటాయన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో హిందువుల మనోభావాలు దెబ్బతినేలా అనేక చర్యలకు పాల్పడ్డారన్నారు. అందులో తిరుమల లడ్డూ కల్తీ అన్నది ప్రధానమైందన్నారు. లడ్డూ కల్తీ జరిగిందని ఆ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెబితే వైసీపీ నాయకులు విమర్శలు చేశారన్నారు. ఇప్పుడు సిట్ అధికారులు అత్యంత పకడ్బందీగా విచారణ చేపట్టి సుమారు 60లక్షల లీటర్ల లడ్డూ కల్తీ జరిగిందని సుప్రీంకోర్టుకు నివేదిక ఇచ్చారన్నారు. ఈ నివేదిక వచ్చిన తర్వాత క్షమాపణ చెప్పాల్సిన వైసీపీ నాయకులు ఇంకా బుకాయిస్తున్నారని శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ మాత్రం పలుకుబడి లేని ఓ సామాన్య వ్యక్తి డెయిరీలను బెదిరించి కమిషన్ వసూలు చేసి.. నకిలీ నెయ్యి సరఫరా చేసినా దాన్ని ప్రసాదం వరకూ ఎలా పంపగలడన్నారు. అసలు ఆవులే లేని చోట నెయ్యి ఎలా వస్తుందని నిలదీశారు. వైసీపీ చేసిన ఈ పాపానికి తగిన శిక్ష తప్పదని శ్రీరామ్ అన్నారు...

# ఎల్ఆర్ఎస్ పనులు వేగవంతం చేయాలి

**నగరంలోని అహుడ కార్యాలయంలో అహుడ అధికారులతో చైర్మన్ టి.సి.వరుణ్, సెక్రటరీ జి.రామకృష్ణారెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించిన ఇంఛార్జి జిల్లా కలెక్టర్, అహుడ వైస్ చైర్మన్**

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం





అనంతపురము - హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా) పరిధిలో ఎల్ఆర్ఎస్ లను నిర్దేశిత సమయం పెట్టుకుని వేగవంతం చేయాలని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ & వైస్ చైర్మన్ సి.విష్ణు చరణ్ పేర్కొన్నారు. నగరంలోని అహుడ కార్యాలయంలో గురువారం అనంతపురము - హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా)పై సంబంధిత అధికారులతో అహుడ చైర్మన్ టి.సి.వరుణ్ మరియు అహుడ సెక్రటరీ జి.రామకృష్ణారెడ్డితో కలిసి ఇంఛార్జి జిల్లా కలెక్టర్ & అహుడ వైస్ చైర్మన్ సి.విష్ణు చరణ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి జిల్లా కలెక్టర్ & వైస్ చైర్మన్ మాట్లాడుతూ అనధికార లేఅవుట్లు మరియు ప్లాట్ల నియంత్రణ పథకం (ఎల్ఆర్ఎస్-2020) కింద అనధికార లేఅవుట్లు / ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకొనుటకు అవకాశం కల్పించామని, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలన్నారు. బిల్డింగ్ పినరైజేషన్ స్కీం ప్రక్రియను మొదలు పెట్టాలన్నారు. అర్బన్ లో ఏర్పాటు చేస్తున్న పింక్ టాయ్ లెట్స్ ను, స్విమ్మింగ్ పూల్ ని త్వరలో ప్రారంభించాలన్నారు. ఎంఐజి లేఅవుట్లలో పెండింగ్ పేమెంట్ లను వసూలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గుండంకోనేరు టెండర్లను మళ్లీ పిలిచేలా చూడాలన్నారు. అనంతరం అహుడా కార్యాలయంలో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించి అర్జీదారుల నుంచి పలు అర్జీలను స్వీకరించారు. అర్జీల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అహుడ డీఈ రేవంత్, ఈఓ అరుణ కుమారి, ఏఓ రవిచంద్రన్, కేఎండి.ఇషాక్, ఎగ్జిక్యూట్ ఇంజినీర్ దుష్యంత్, జీపీఓ హరీష్ చౌదరి, సర్వేయర్ శరత్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల హక్కుల కోసం మహా గర్జన

**-రాష్ట్ర మహా సభలను విజయవంతం చేద్దాం-నూతన జిల్లా కార్యవర్గ ఎంపికలో జిల్లా చైర్మన్ మైనుద్దీన్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఉద్యోగుల హక్కులు, గౌరవం, న్యాయం కోసం పోరాడుతున్న ఏపీ జేఏసీ అమరావతి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలో మనిర్వ హిస్తున్న 4వ రాష్ట్ర మహా సభకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు భారీగా హాజరై జయప్రదం చేయాలని శ్రీ సత్య సాయి జిల్లా చైర్మన్ మైనుద్దీన్ పిలుపు నిచ్చారు. గురువారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏపీ జెఏసి అమరావతి జిల్లా సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తొలుత జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా చైర్మన్ గా మైనుద్దీన్ (డిప్యూటి తహసీల్దార్), ప్రధాన కార్యదర్శి గా జి.వి. పద్మనాభరావు (ఆర్టీసీ కదిరి డిపో), అసోసియేట్ చైర్మన్ గా ఎన్.వి. రమణారెడ్డి (కార్మిక శాఖ), కోశాధికారి బి. లోకేష్ (పెన్షనర్ అసోసియేషన్), వైస్ చైర్మన్ లుగా బి. సత్యనారాయణ, డి. చౌడప్ప, కే. శ్రీనివాసులు, శ్రీమతి రుక్మిణి, కార్యదర్శులుగా పి. భార్గవ్ చౌదరి, సి. షరీఫ్, టి. మల్లికార్జున, సి. రవీంద్రారెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ మైనుద్దీన్ మాట్లాడుతూ, ఏళ్ల తరబడి తక్కువ వేతనాలతో, ఒత్తిడిలో పని చేస్తున్న సిబ్బందికి కనీస సేవా భద్రత కూడా లేకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని అని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ప్రిన్సిపాల్ సెక్రటరీ దృష్టికి ఇప్పటికే తీసుకెళ్లామన్నారు. దీనిపై ఆయన స్పందించి ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సానుకూలంగా పరిశీలిస్తామని చెప్పినట్లు వివరించారు. ముఖ్యంగా ఉద్యోగులకు రావాల్సిన బకాయిల చెల్లింపులు, 12వ పీఆర్సీ అమలు, మధ్యంతర భృతితో పాటు ఇతర ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నా రు. ఈ డిమాండ్లను ఫిబ్రబరి 5న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే రాష్ట్ర మహాసభలో చర్చించి, డిమాండ్ల సాధన కోసం ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామన్నారు. అదే విధంగా రాష్ట్ర మహాసభలకు ముఖ్య అతిథులుగా ఆర్థిక శాఖామాత్యులు పయ్యావుల కేశవ్, పౌర సరఫరా శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్, వైద్య ఆరోగ్య శాఖామాత్యులు సత్యకుమార్ యాదవ్ లు పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. వీరి దృష్టికి సైతం సమస్యలను తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రోన్ నిఘా, విజిబుల్ పోలీసింగ్ ముమ్మరం చేయాలి

**-టూటౌన్ స్టేషన్ తనిఖీలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్





స్టేషన్ పరిధిలో పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్టేషన్ సిఐ అబ్దుల్ కరీంకు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశించారు . వార్షిక తనిఖీలో భాగంగా గురువారం డిఎస్పీ మహేష్ తో కలిసి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పట్టణంలోని టూటౌన్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భశీగా టూ టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు, వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతిపై కేసుల ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్ పరిసరాలతో పాటు లాకప్ గదులు, మహిళా హెల్ప్ డెస్క్, కంప్యూటర్ గదిని పరిశీలించారు. ఇదే సందర్భంగా పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రాపర్టీ కేసులను చేధించి రికవరీలు చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ చేయాలన్నారు. రాత్రి వేళల్లో పట్టణంలో గస్తీలు పెంచి చోరీలకు అడ్డుకట్ట వేయాలన్నా రు. డ్రోన్ కెమెరాలతో అసాంఘిక శక్తులపై దృష్టి సారించాలన్నారు. ప్రధానమైన ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుతో చేసి నిరంతరం నిఘా ఉంచాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. గంజాయి, పేకాట వంటి వాటిపై దృష్టి సారించి ఎప్పటికప్పు డు వాటిని అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సైబర్ నేరాలపై, మహిళల చట్టాలపై ప్రజలకు అవగాహన చేయాలన్నారు. అనంతరం పోలీసు సిబ్బంది సంక్షేమం గురించి, వారి సమస్యలను ఆరా తీశారు. సిబ్బందికి సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా విధుల్లో ప్రతిభ కనబర్చిన వారికి ప్రశంస పత్రాలను ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో సిసి చిరంజీవి, ఎస్సైలు లింగన్న, నాగ ప్రసన్న, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా భీష్మ ఏకాదశి

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



భీష్మ ఏకాదశి సందర్భంగా గురువారం బెస్త సేవా సంఘం, అనంతపురం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, గంగపుత్ర కమ్యూ నిటీ హాల్, ఆదర్శనగర్ అనంతపురం నగరంలో బెస్తలందరూ అంగరంగ వైభవంగా వేడుకలు జరుపుకున్నారు. మొదట భీష్ముని చిత్రపటానికి పూలమాల అలంకరణ చేసి, పూజ నిర్వహించి, హారతి, తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ మాట్లాడుతూ, చరిత్రలో భీష్మ ఏకాదశికి ఎంతో ప్రాచుర్యం పొందింది ఉన్నదని, ధర్మ పరిరక్షణ కోసం భీష్మ పితామహుడు ఆజన్మాంతం బ్రహ్మచారిగా ఉండిపోవడంతో పాటు, ధర్మాన్ని గెలిపించడం కోసం, తన చేతిలో ఆయుధం ఉన్నంతసేపు హరిహర బ్రహ్మాదులు కూడా జయించలేరని తెలిసి, తన మరణ రహస్యాన్ని పాండవులకు చెప్పిన త్యాగశీలి అని అన్నారు. గౌరవాధ్యక్షుడు చంద్రబాబు మాట్లాడుతూ గంగపుత్రుడైన భీష్ముడు మహాభారతానికి మూలపురుషుడని, భారతదేశంలో ఇంత ప్రాముఖ్యత కలిగి, ఆదర్శవంతమైన, ధర్మ పరిరక్షణ కోసం పాటుపడిన భీష్ముని, ప్రతి ఏటా మాగ శుద్ధ ఏకాదశి, సూర్యుడు ఉత్తరాయణ ప్రయాణం ప్రారంభ రోజును స్మరించుకోవడం కోసం, భీష్మ ఏకాదశిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్, ట్రెజరర్ నాగేంద్ర, ఉపాధ్యక్షులు గంగప్ప, కే శ్రీనివాసులు, బి శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, ప్రసాద్, మల్లేశ్వరి, పాపన్న, సురేష్, మల్లికార్జున, శ్రీధర్, గోవిందరాజులు, చలపతి, బెస్త సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రామాలయ గోపుర నిర్మాణానికి ప్రత్యేక పూజలు

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లి పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రామాలయంలో ఆలయ గోపురం నిర్మాణానికి గురువారం ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల పిలుపు మేరకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ చక్రపాణి రెడ్డి, మానవత మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు, పంచాయతీ కార్యదర్శి ఏమిరెడ్డి నాగభూషణం రెడ్డి, సూరి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ గోపుర నిర్మాణ పనులకు శుభారంభం చేశారు. ఈ సందర్భంగా ముందుగా శ్రీరామునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, మహా పూజలు నిర్వహించి ఆలయ గోపుర నిర్మాణం నిర్బాధంగా, సక్రమంగా పూర్తవాలని దేవుడిని ప్రార్థించారు. అనంతరం గోపుర నిర్మాణానికి సంబంధించిన పనులను ప్రారంభించారు. అలాగే మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు మాట్లాడుతూ, రాజీవ్ నగర్ కాలనీలో రామాలయ నిర్మాణం భక్తుల సహకారంతో దశలవారీగా పురోగమిస్తోందని తెలిపారు. ఆలయం పూర్తయిన అనంతరం ఇది భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవడమే కాకుండా సమాజంలో ఐక్యత, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తుందని అన్నారు. గ్రామాభివృద్ధి, ఆధ్యాత్మిక చైతన్యానికి ఆలయాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అనంతరం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సహకారంతో చేపట్టిన ఈ పవిత్ర కార్యానికి తమ సంస్థ తరపున పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఆలయ అభివృద్ధి పనుల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మానవత సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# దివంగత నేత అతికారి వెంకటయ్యకు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించిన నేతలు

ప్రజాభూమి, సిద్దవటం



రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర కలిగిన ఆణిముత్యం అతికారి వెంకటయ్య అని పలువురు నేతలు ఆయన చిత్రపటానికి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు మండల కేంద్రమైన సిద్ధవటం ఆకుల వీధిలో తన నివాసంలో గురువారం ఏర్పాటుచేసిన సంతాప సభలో దివంగత నేత అతికారి వెంకటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి వెంకటయ్య గోపాల్ గౌడ, పలు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, తిరుమల తిరుపతి దేవస్థానం డైరెక్టర్లు రాష్ట్ర టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి, రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు, సిద్ధవటం ఒంటిమిట్ట మండలాల జనసేన, టిడిపి నేతలు, రెండు మండలాల ప్రజలు, తదితర మండల కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై శ్రద్ధాంజలి ఘటించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి అతికారి కుటుంబం ఏర్పాటు చేసిన విందు భోజన కార్యక్రమంలో పాల్గొని ఆయన అత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధించారు.

# వైయస్ అవినాష్ రెడ్డికి చిత్రపటాన్ని బహూకరించిన వైకాపా నాయకులు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నివాసంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు ఇందులో భాగంగా వైయస్ అవినాష్ రెడ్డి, వీరాభిమానులు వైఎస్ఆర్సిపి యువ నాయకులు ఎద్దుల అర్జున్ రెడ్డి, ఎద్దుల మారుతిరెడ్డి, ఆధ్వర్యంలో అవినాష్ రెడ్డి చిత్రప టాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా యువ నాయకులు మాట్లాడుతూ నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజలకు అందుబాటులో ఉంటూ అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజాసేవ కోసం శ్రమిస్తున్న నిజమైన నాయకుడని కొనియాడారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా నేనున్నానని ముందుకు వచ్చే నాయకుడు ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. ఆయన అడుగుజాడల్లోనే నడిచేందుకు ఎప్పటికీ సిద్ధంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమం లో రామిరెడ్డిపల్లి రవి రెడ్డి, ముని రెడ్డి, చెన్నారెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు మాజీ చైర్మన్ రసూల్, పార్నపల్లె కిషోర్, రాము, నూరుల్లా, తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

# సంస్కరణ సభకు రావడం చాలా బాధాకరం

**–రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య**

ప్రజాభూమి, సిద్దవటం




రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నేత కీర్తిశేషులు అతి కారి వెంకటయ్య సంస్కరణ సభకు రావడం చాలా బాధాకరమని రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య తెలిపారు మండల కేంద్రమైన సిద్ధవటం ఆకుల వీధి నందు కీర్తిశేషులు అతి కారి వెంకటయ్య స్వగృహం నందు గురువారం సంతాప సభ లో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా కొమిర వెంకట నరసయ్య మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో మంచి గుర్తింపు తెచ్చుకొని గడిచిన ఎమ్మెల్యే ఎలక్షన్లో కూటమి పార్టీ గెలుపు కోసం రాజంపేట నియోజకవర్గం స్థాయిలో ఆయన ఎనలేని కృషి చేశారని అటువంటి వ్యక్తి సంస్కరణ సభకు రావడం మాకు చాలా బాధాకరంగా ఉందని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట, మండల టిడిపి నేతలు, కూటమి నేతలు పాల్గొన్నారు

# విభజన హామీల సాధనకు పార్లమెంటులో పోరాడాలి

**బెంగళూరు నుండి కడపకు రైల్వే లైన్ మార్గం**

**ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలి**

ప్రజాభూమి,పులివెందుల టౌన్



కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ,బెంగళూరు నుండి కడపకు రైల్వే లైన్ మార్గం,విభజన హామీల సాధనకు పార్లమెంటులో పోరాడాలి అని వెనుకబడల ప్రాం తాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.నారాయణ, ఏఐసీసీ కోఆర్డినేటర్ సత్తార్,బీఎస్పీ కడప జిల్లా అధ్యక్షుడు గుర్రప్ప, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక జిల్లా కార్యదర్శి సిఎస్.ఆంజనేయులు,ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేంద్ర ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డికి పులివెందుల క్యాంప్ కార్యాలయం లో వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలు గా విభజించడానికి చేసిన చట్టం–2014 అదే సంవత్సరం జూన్ 2 నుండి అమల్లోకి వచ్చిందన్నా రు.విడిపోయిన ఆంధ్రప్రదేశ్కు రాజధాని లేదని,విశాఖపట్నం నగరంలో గల పరిశ్రమలు మినహాయిస్తే మిగిలిన రాష్ట్రం పారిశ్రామికంగా వెనుకబడి ఉన్నది,అనేక జిల్లాలు అభివృద్ధిలో వెనుకబడి ఉన్నాయి,విభజన చట్టం ద్వారా నవ్యాంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి అనేక హామీలు ఇచ్చి ఉన్నారు. హామీల అమలుకు పార్లమెంటు వేదికగా చర్చ జరగాలని,విభజన చట్టం–2014 సెక్షన్ 46 ప్రకారం రాయలసీమ,ఉత్తరాంధ్రలోని ఏడు వెనుకబడిన జిల్లాలకు బుందేర్ఖండ్ తరహా ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి,కానీ కేవలం మూడేళ్ల పాటు ఒక్కొక్క జిల్లాకు 50 కోట్లు ఇచ్చి ఆ తరువాత ఆపేశారు మరల దాన్ని అమలు చేయాలని. అత్యంత వెనుకబడిన రాయలసీమలో గల కడప జిల్లాలో సమగ్ర భారీ ఉక్కు కర్మాగారం సెయిల్ ఆధ్వర్యంలో నిర్మించాలని, బెంగళూరు నుండి కడప రైల్వే లైన్ అమరావతి వరకు పొడిగించాలన్నా రు.పూర్తి కొరకు తక్షణం నిధులు మంజూరు చేయడానికి కృషి చేయాలని,అత్యంత వెనుకబడి న అనంతపురంలో ఎయిమ్స్ తరహా మెడికల్ కాలేజీని ప్రారంభించాలన్నారు.ఈ విధంగా విభజన చట్టంలో సుమారు 14 లక్షల కోట్ల రూపాయలు విలువైన అంశాలను పొందుపరచడం జరిగింద న్నారు. విభజన చట్టంలో అమలు చేయవలసిన పై అంశాలు పరిశీలిస్తే ఈ పది సంవత్సరాల కాలంలో ఐదు కోట్ల నవ్యాంధ్రప్రదేశ్ ప్రజలకు ఎంత అన్యాయం జరిగిందో తెలుస్తుందన్నారు . కావున ఇప్పటికైనా వీటిని పూర్తి చేయడానికి ప్రతి బడ్జెట్లో రెండు లక్ష కోట్లు కేటా యించి, నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి పూనుకోవాలని, ఆ విధంగా ఈ రాష్ట్రానికి న్యాయం చేస్తారని నవ్యాంధ్రప్రదేశ్ ప్రజలు కూటమి ప్రభుత్వానికి అఖండ విజయాన్ని చేకూర్చారని, పార్లమెంటు సభ్యులందరూ పార్టీలకతీతంగా పార్లమెంటులో మాట్లాడి సాధించాలని కోరారు.

# రాయల్ కాపునాడు క్యాలెండర్ లు ఆవిష్కరించిన ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల




రాయల్ కాపునాడు అధ్యక్షులు గంగుల వీరాంజనే యులు, యూత్ అధ్యక్షుడు కావలి కృష్ణ తేజ సంగం తరపున ఏర్పాటు చేయించిన రాయల్ కాపునాడు క్యాలెండర్లు ను గురువారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి లు జగన్ క్యాంపు కార్యాల యంలో ఆవిష్కరించారు. ఆవిష్కరించారు. అంతకు ముందుగా రాయల్ కాపునాడు సంఘ నాయకులు వారిని దుశ్శాలువాలతో,పూలహారా లతో సత్కరించారు. ఈ సందర్భంగా కాపునాడు సంఘ నాయకులు మాట్లాడుతూ జగన్ ముఖ్య మంత్రి మళ్ళీ చేసేంతవరకు వైకాపా పార్టీకి రాయల్ కాపునాడు సభ్యులందరూ తోడుగా ఉంటామన్నా రు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, నూర్ భాషా సంఘం అధ్యక్షుడు ఓ.రసూల్ , కాపునాడు జిల్లా అధ్యక్షుడు ఆకుల రవి కుమార్, బలిజ సంఘం నాయకులు వేంపల్లి కొత్తూరు రెడ్డయ్య, యార్వ వెంకటసుబ్బయ్య, నగిరి శ్రీకాంత్ మూర్తి, శ్రీనివాసులు ఆకుల చరణ్, కొట్టాల సర్పంచ్ పాలెం రంగనాథ, కొట్టాల సింగంశెట్టి శ్రీనివాసులు, ఐటిఐ సాయి, గాజా శ్రీనివాసులు, ఆలమూరు పెద్ద వీరయ్య, కొంగన పల్లి రవిశంకర్, తోటం శెట్టి హరి, ఐటిఐ ఆంజనే యులు తోపాటు పులివెందుల, కడప, మైదుకూరు, జమ్మలమడుగు నియోజకవర్గాల, చక్రాయ పేట, వేంపల్లి, ముద్దనూ రు మండలాల నుండి బలిజ సంఘం నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్య శిబిరంలో గుర్తించిన రోగులకు ఆపరేషన్ సేవలు

**ఆపరేషన్ లకు అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తున డా. కోలాప్రసాద్**

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని సిఎస్ఐ చర్చి గ్రౌండ్ లో దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షు డు డాక్టర్ కోలా ప్రసాద్ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీ మంగళవారం ఉచిత గుండె, కంటి, దంత పరీక్షలు శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో దాదాపు 550 మందికి పైన పరీక్షలు నిర్వహించారు. వీరిలో కొంతమందికి గుండె ఆపరేషన్ చేయించుకోవాలని డాక్టర్లు తెలిపారు. ఆపరేషన్ చేయాలన్న వారిని కిమ్స్ సవేరా హాస్పిటల్లో వైద్య పరీక్షలు గురువారం నిర్వహించి ఆపరేషన్ చేసేందుకు డాక్టర్లు వారిని సిద్ధం చేశారు. దీంతో వ్యాధిగ్రస్తులు డాక్టర్ కోలా ప్రసాదుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ కోల ప్రసాద్ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని వారు ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. దేవుడు అతని చల్లగా చూడాలని వారు ఆయనను దీవించారు.

# ఏపీజీబీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**సీనియర్ బ్యాంక్ మేనేజర్ సందీప్ రెడ్డి**

ప్రజాభూమి,పులివెందుల



ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ అందిస్తున్న విశిష్ట సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆ బ్యాంక్ సీనియర్ మేనేజర్ సందీప్ రెడ్డి కోరారు. పట్టణం లోని స్థానిక చైతన్య డిగ్రీ కళాశాలలో గురువారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యం లో అక్షరాస్యత పై అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా సందీప్ రెడ్డి ఏపీజీపి సేవలను విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ బ్యాంకు నందు ఏటీఎం నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ తదితర సేవలను వినియోగించుకోవాలన్నారు. ఇన్సూరెన్స్ కిమ్స్ గురించి పూర్తి వివరాలను ఆయన విద్యార్థులకు విశదీకరించారు. ఫీల్డ్ ఆఫీసర్ కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంకు నందు విద్యార్థులకు విద్య రుణాలు అందజేస్తాం అన్నారు. అలాగే స్వగృహ రుణాలు, మార్ట్ గేజ్ రుణాలు, వ్యవసాయ, వాహన వాహన రుణాలను కూడా అందజేస్తామని కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రతిభా విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ శశిధర్, చైతన్య డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి, డైరెక్టర్ సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ నారాయణరెడ్డి, ఉపాధ్యాయుడు రాఘవ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పది ఇంటర్లో ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు

ప్రజా భూమి బ్యూరో లక్కిరెడ్డిపల్లి

మార్చిలో జరగబోవు పదవ తరగతి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎంఈఓ చక్రే నాయక్ పేర్కొన్నారు గురువారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో యాన్యువల్ డే నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ 1 2 చక్రా నాయక్ వెంకటసుబ్బయ్యలు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2013లో ఏపీ మోడల్ స్కూల్ ప్రారంభించారని అప్పటినుంచి ఇప్పటివరకు పది ఇంటర్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ జిల్లా రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో మోడల్ స్కూల్ నిలుస్తున్నాయి అన్నారు గ్రామీణ ప్రాంతాల పేద ప్రజలకు మోడల్ స్కూల్ ఒక వరం లాంటిదని ఆయన అన్నారు ఎంతోమంది ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఇంజనీరింగ్ డాక్టర్లు ఎన్నో ఉద్యోగాలు అధిరోహిస్తున్నారని ఆయన కొనియాడారు అనంతరం కబడ్డీ కోకో వాలీబాల్ క్రీడల్లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు మెమొంటు వినత పత్రాలు సమర్పించారు అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు భరతమాత జెండా వందనం పాటలు సాంఘిక పౌరాణిక నాటక ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ కేజీబీవీ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి రామపురం ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వెలుగు పాఠశాల ప్రిన్సిపాల్ విజయ జడ్పీ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యా యుడు రమేష్ పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ యనమల మనీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు




ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య



శుక్రవారం 30 జనవరి 2025

# క్యాట్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ చూపిన శ్రీ చైతన్య విద్యార్థులు

ప్రజాభూమి, పులివెందుల




పట్టణంలోని ఆర్టీవో కార్యాలయం సమీపంలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో క్యాట్ –2025 పోటీ పరీక్ష ఫలితాలలో లెవెల్ –2 ఎంపికైన 84 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచారాని ప్రిన్సిపాల్ ఓబయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి కడప జిల్లా శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం రమణయ్య హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల శ్రీ చైతన్య పాఠశాల నుంచి నాలెడ్జ్ అసెస్మెంట్ –25 కు హాజరైన విద్యార్థులలో 84 మంది లెవెల్ –2 కు ఎంపికై ప్రతిభ కనబరిచారాని తెలిపారు.వీరిలో 11 మంది విద్యార్థులు నగదు బహుమతి సాధించారని, 73 మంది విద్యార్థులు మెడల్స్, సర్టిఫికెట్స్ సాధించారు అని ఏ.జి.యం రమణయ్య తెలిపారు. ఇలాంటి ఫలితాలు ఇంకెన్నో సాదించాలని ఆయన చెప్పారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రశంసించారు. ఈ ఫలితాలకు శ్రీ చైతన్య స్కూల్ రూపొందించిన టెక్నో –సి –బ్యాచ్ వంటి పటిష్టమైనప్రోగ్రామ్స్, మైక్రో లెవెల్ టీచింగ్ అంకితభావంతో పనిచేసే అధ్యాపకులు కారణమని తెలిపారు. ప్రిన్సిపాల్ ఓబయ్య మాట్లాడుతూ ఇలాంటి ఫలితాలు ఇంకెన్నో సాధిం చాలని కోరారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ కో –ఆర్డినేటర్ మురళీధర్, డీన్ వరదరాజులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నల్లగొండువారిపల్లె గ్రామంలో ఆలయాలకు ఆరు లక్షలు విరాళం

**నగదును అందజేసిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి**

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మండలం పరిధిలోని నల్లగొండువారి పల్లె గ్రామ సమీపంలో నూతనముగా నిర్మిస్తున్న ఆవుగుట్ట ఆంజనేయస్వామి దేవస్థాన కమిటీ సభ్యులు, ఎస్సీ కాలనీ సభ్యులు వేల్పుల రామలింగారెడ్డిని కలసి దేవస్థానాలు డెవలప్మెంట్ కోసం విరాళం ఇవ్వాలని కోరగా దేవస్థానాలకు వైకాపా నాయకుడు వేల్పుల రామలింగారెడ్డి ( రాము) గురువారం గ్రామ ప్రజల వినతి మేరకు ఆవుగుట్ట ఆంజనేయ స్వామి గుడికి నాలుగు లక్షల రూపాయలు, ఎస్సీ కాలనీలో నిర్మిస్తున్న గుడికి 2 లక్షల రూపాయలను ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి చేతుల మీదుగా జగన్ క్యాంప్ కార్యాలయంలో నల్లగొండ వారిపల్లె గ్రామ ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా రాము అవసరమైతే ఇంకా సహాయ సహకారాలు అందజేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ భాస్కర్ రెడ్డి, బలరామిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ సర్వతం రెడ్డి, నల్లగొండ వారిపల్లె వెంగముని గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ భాస్కర్ రెడ్డిని కలిసిన వైకాపా సంయుక్త కార్యదర్శి ప్రవీణ్

ప్రజాభూమి,పులివెందుల



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి ప్రవీణ్ గురువారం హైదరాబాదులో వైయస్ భాస్కర్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వ కంగా గురువారం కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితు లు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర జగన్ 2.0 క్యాలెండర్, డైరీల ను ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలన్నారు. ఇప్పటి నుండే కూటమి చేస్తున్న అరాచకాలను,ఇచ్చిన హామీల ను నెరవేర్చకపోవడం లాంటి సమస్యలను ప్రజలలోకి తీసుకువెళ్లాలన్నారు.

# జగన్ జనయాత్ర డైరీలు ఆవిష్కరించిన ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు రవిశంకర్ రెడ్డి ఏర్పాటు చేయించిన జగన్ జనయాత్ర డైరీలను గురువారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి జగన్ క్యాంప్ కార్యాలయ ప్రాంగణం లో ఆవిష్కరించి డైరీలోని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రాలను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా జగన్ నిర్వహించే జగన్ జనయా త్రకు సంబంధించిన రూట్ మ్యాప్ ను ఫోటోలను డైరీలో పొందుపరచడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ చిన్నప్ప,పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షు డు పార్నపల్లె కిషోర్, అంబక పల్లె బాబు రెడ్డి, గంగిరెడ్డి, రామ లక్ష్మణ్ రెడ్డి, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివాహానికి 20000 రూపాయల ఆర్థిక సాయం అందజేసిన తూగుట్ల మధు


ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని క్రిస్టియన్ లైన్ లో నివాసముంటున్న నేసే మేరీ , కుమార్తె వివాహ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి 20,000వేల రూపాయలు ఆర్థిక సహాయం గురువారం వారి నివాసానికి వెళ్లి అందించారు. ఈ కార్యక్రమంలో మల్లెం శ్యామ్ , మనోహర్, చంటి తదితరులుపాల్గొన్నారు.

# క్లియర్‌కట్‌గా లడ్డూలో జంతుకొవ్వు కలవలేదని తేలిపోయింది

- ఇదంతా దేవుడిని అడ్డంపెట్టుకొని చంద్రబాబు, పవన్ ఆడిన నాటకం
- చంద్రబాబు ఆడించినట్లు ఆడే డ్రామా ఆర్టిస్టు పవన్
- స్వలాభం కోసం లడ్డూలో కొవ్వు కలిసిందన్నవారి కొవ్వును దేవుడే కరిగించాడు
- వెంకటేశ్వర స్వామి భక్తులకు వీళ్లు ఏం సమాధానం చెబుతారు
- నైతిక బాధ్యత వహించి సీఎం, డిప్యూటీ సీఎం రాజీనామా చెయ్యాలి
- దేశప్రెసిడెంట్, ప్రధాని వీరిపై కేసు నమోదు చేయాలి
- లడ్డుపై సీబీఐ స్టేట్‌మెంటు.. చంద్రబాబు,పవన్‌లకు చెంపపెట్టు
- మాజీ మంత్రి ఆర్కేరోజా





ప్రజాభూమిప్రతినిధి - నగరి

లడ్డు మీద చంద్రబాబు, పవన్ అండ్‌కో చేసిన దుష్ప్రచారానికి సీబీఐ విచారణ చేపట్టి ఇచ్చిన స్టేట్‌మెంటు చెంపపెట్టని మాజీ మంత్రి ఆర్కేరోజా అన్నారు. నెయ్యిని పరోశోధించి సీబీఐ క్లీన్ రిపోర్టు ఇవ్వడంపై ఆమె గురువారం మీడియాతో మాట్లాడారు. తిరుమల వెంకటేశ్వరస్వామి లడ్డూను కూడా రాజకీయానికి వాడుకొని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై నింధలు మోపడంతో పాటు భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వారికి సీబీఐ ఇచ్చిన రిపోర్టు కొరడా దెబ్బన్నారు. సున్నితమైన అంశం కావడంతో సుప్రీం కోర్టు చాలా జాగ్రత్తగా ఈ అంశంపై వ్యవహరించిందని సీబీఐ ద్వారా జాతీయ డైరీ పరిశోధనా సంస్థకు తిరుమల నెయ్యి ట్యాంకర్ల నుంచి నమూనా పంపి పరిశోధించడం జరిగిందన్నారు. వెవ్వేరు ట్యాంకర్ల నుంచి నెయ్యి తీసి పరిశోదనకు పంపారన్నారు. ఈ నమూనాలు అధికారికంగా పంపినవే అన్నారు. పూర్తిగా న్యాయపరమైన పర్యవేక్షణలోనే పరిశోధన జరిగిందన్నారు. అందులో పంది కొవ్వు ఉందా? జంతు కొవ్వు ఉందా? ఫిష్ ఆయిల్ ఉందా? అని పరిశోధించి అందులో ఏవీ లేవని రిపోర్టు ఇవ్వడం జరిగిందన్నారు.

**స్వలాభంకోసం ఎంతకు తెగించారో ప్రజలే తెలుసుకోవాలి**

రాజకీయ స్వలాభం కోసం భగవంతునిపైనే తప్పుడు ప్రచారాం చేసే వీరు ఎంతటి ఘనులో ప్రజలే తెలుసుకోవాలన్నారు. తప్పు జరిగిందా లేదా అని కూడా పరిశీలించకుండా దేవుని లడ్డూపైనే అపవాదు వేశారని దానికి తగిన ఫలితం అందరూ అనుభవిస్తారన్నారు. విజయవాడ మునిగిపోయి ప్రజలు ఎడుస్తూ గగ్గోలు పెడితే ఆ అంశాన్ని పక్కదారి పట్టించడానికి ఈ నాటకం అడారన్నారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో సాక్షాత్తు కలియుగదైవం వెంకటేశ్వర స్వామిపైనే చంద్రబాబు బురదజల్లేందుకు పూనుకున్నాడన్నారు. చంద్రబాబు లాంటి దరిద్రపు పొలిటీషియన్ దేశంలోనే ఉండడన్నారు. వెంకటేశ్వర స్వామితో పెట్టుకుంటే ఫలితం తప్పకుండా అనుభవిస్తారన్నారు.

**చంద్రబాబు ఆడించినట్లు ఆడే డ్రామా ఆర్టిస్టు పవన్**

వవన్ కళ్యాణ్‌ను ఎప్పుడు ఎలా వాడుకోవాలో, ఏ గెటప్ వేయించాలో చంద్రబాబుకు తెలుసని ఆయన ఆడించినట్లు ఆడే డ్రామా ఆర్టిస్టు వవన్ అని మాజీ మంత్రి రోజా అన్నారు. లడ్డూ కల్తీ డ్రామాకు పవన్‌చేత సనాతన యోధుని గెటప్ వేయించారన్నారు. ఆయన ఆ వేషయంలో జీవించేసాడని ప్రాయశ్చిత్తమంటూ తిరుమలకు వచ్చేందుకు సమయంలేక దుర్గమ్మ గుడిమెట్లు కడిగారన్నారు. తిరుపతిలో సమావేశం పెట్టి సనాతన ధర్మం అంటూ ఊగిపోయాడన్నారు. యధారాజా తదా సేన అంటూ ఆయన పక్కనే ఉన్న అవర శ్రీధర్ రెచ్చిపోయి మాట్లాడాడన్నారు. నేడు దేవుడు చాచికొడితే గింగిరాలు తిరుగుతూ పడ్డాడన్నారు. ఆడవాళ్లను లైగింక వేధింపులకు గురిచేసి, అభార్షన్లు చేసే వీరా సనాతన ధర్మం గురించి మాట్లాడేది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ లేదని తేలిందికదా నేడు పవన్‌కళ్యాణ్ దేన్ని కడుగుతారన్నారు. తప్పుడు ప్రచారం చేసిన చంద్రబాబు, పవన్ వాళ్ల నోటిని పినాయిల్‌తో కడుక్కోవాలన్నారు. నిజం నిలకడగా నిలబడుతుందని నిజాయితీగా ప్రవర్తించిన జగనన్న కాళ్లు కడగాలన్నారు.

**నాడు భజనలు చేసినవారు ఏమయ్యారు**

లడ్డూలో కల్తీ అని చంద్రబాబు ఆడిన అబద్ధం, పవన్ సనాతన ధర్మ నాటకం నమ్మి సంప్రోక్షణ చేసినవారు, మహాశాంతి హోమం చేసినవారు, ట్రైన్లలో భజనలు చేస్తూ వచ్చిన వారు నేడు ఏంచేస్తారని ఆమె ప్రశ్నించారు. నిజంగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ హిందువులైతే నైతిక బాధ్యత వహింపి రాజీనామా చెయ్యాలన్నారు. వీరి కూటమిలో ఉన్నందుకు హిందుత్వ దర్మాన్ని కాపాడే ప్రధాని మోడీపై కూడా సందేహం కలుగుతోందన్నారు. వెంటనే ఈ కూటమి నుంచి బయటకు వచ్చి వారి నిజాయితీని నిరూపించుకోవాలన్నారు. మన దేశ ప్రెసిడెంట్, ప్రధాని లడ్డూపై తప్పుడు ప్రచారం చేసిన చంద్రబాబు, పవన్‌లపై కేసు నమోదు చేయాలన్నారు.

# రేపే శనిత్రయోదశి

## శ్రీ ఛాయామార్తాండ శ్రీ శనీశ్వరాలయంలో శని త్రయోదశి పూజలు



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

ఈ నెల 31వ తేదీ శనివారం శని త్రయోదశి సందర్భంగా రామచంద్రపురం మండలంలోని శ్రీ ఛాయామాత్తండ శ్రీ శనేశ్వర స్వామి ఆలయంలో శని త్రయోదశి పూజలు, ప్రత్యేక పూజలు, శని దోష నివారణ హోమం, నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ అన్నారు. శని దోషం కలిగిన భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తిరుపతి జిల్లా రామచంద్రాపురం రాయల చెరువు పంచాయతీ ఛాయాపురంలో వెలిసి వేసిన స్వామి ఆలయంలో ఈనెల 31వ తేదీ శనివారం శని త్రయోదశి సందర్భంగా శనీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



చేయనున్నట్లు ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ అన్నారు. శని దోషం కలిగిన భక్తుల కోసం ఉదయం 6:00 నుండి తైలాభిషేకం నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అష్టమ శని, అర్ధాష్టమ శని ఏలినాటి శని, మహా దశలోని అరిష్ట బుక్తులు శని త్రయోదశి నాడు శనీశ్వర స్వామి తైలాభిషేకం తో పాటు హోమాలు నిర్వహిస్తాం శని దోషాలు తొలగుతా యన్నారు. శని దోషం కలిగిన వారు శని నివారణ పూజలు చేసుకుని, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. ప్రతి ఒక్కరూ కర్మ ఫలదాత శని త్రయోదశి రోజు స్వామివారిని దర్శించుకోవడం వలన సకల శుభాలు కలుగుతాయని తెలిపారు.

# చిట్టమూరు ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన సీఈవో శ్రీధర్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

చిట్టమూరు మండలం ఎంపీడీవో కార్యాలయాన్ని గురువారం సీఈఓ శ్రీధర్ రెడ్డి సందర్శించారు. స్థానిక ఎంపీడీవో ఉమామహేశ్వర తో పాటుగా మండల అధికారులు సీఈవో శ్రీధర్ రెడ్డికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎంపీడీవో ఉమామహేశ్వరరావు మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు మరియు సర్వసభ్య సమావేశాలు చేసిన తీర్మానాలు తదితర అంశాల గురించి వివరించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు పంచాయతీల్లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని సీఈవో ఆదేశించారు. అలానే సీఈఓ శ్రీధర్ రెడ్డి పలు రికార్డులను తనిఖీ చేశారు. ఇప్పటికీ పంచాయతీ సెక్రెటరీ సమీక్ష సమావేశాలు జరిపామని ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులు చేపడుతున్నామని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు సీఈఓ శ్రీధర్ రెడ్డికి సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు మండల అధికారులు ఉన్నారు.

# ఏపీపీఎస్సీ గ్రూప్ 2 ఫలితాల్లో విజయం సాధించిన చిట్టోడు వాసులు





ప్రజాభూమి ప్రతినిధి - కోట

నెల్లూరు జిల్లా,కోట మండలం చిట్టేడు గ్రామానికి జొక్కా.వెంకట రమణ కుమార్తె జొక్కా.సుష్మిత మరియు అదే గ్రామానికి చెందిన ముత్యాలపాటి. విజయభాస్కర్, సునందమ్మ దంపతుల కుమారుడు ముత్యాలపాటి.చైతన్య బుధవారం ఏపీపీఎస్సీ ప్రకటించిన గ్రూప్ -2 పరీక్ష ఫలితాలల్లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ సాధారణ పరిపాలన శాఖ పోస్టుకు ఎంపియ్యారు. ప్రస్తుతానికి అతను చిట్టమూరు మండలం పెళ్లకూరు గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. జొక్కా.సుస్మిత గత నెలలో ఆంధ్ర ప్రదేశ్ హై కోర్టులో కూడా ఎంపిక అయినట్లు గ్రామస్తులు తెలియజేశారు. దీనితో వీరు ఇరువురు గ్రామంలో యువతకు ఆదర్శంగా నిలిచారు. బంధుమిత్రులు, తోటి ఉద్యోగస్తులు శుభాకాంక్షలు తెలియజేశారు...

# ప్రకృతి వ్యవసాయంలో నూతన ఐ సి ఆర్ పి లకు ఒక్కరోజు వర్క్ షాప్



ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పథకం కింద,తిరుపతి డిస్టిక్ ప్రాజెక్ట్ మేనేజర్ షణ్ముగం ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ విస్తరణ మరియు మెరుగైన శిక్షణ కొరకు నూతన ఐ సి ఆర్ పి లకు ఒక్కరోజు వర్క్ షాప్ వేమూరు గ్రామంలో ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ ధామ అయ్యప్పనాయుడు పొలంలో నిర్వహించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ విధానమైన తొమ్మిది సార్వత్రిక సూత్రాలు, పిఎండిఎస్, ఏ గ్రేడ్ మోడల్ వరి, నూతన విధానములో చెరుకు, భూమిలో సూక్ష్మజీవులు అభివృద్ధి కొరకు జీవ ఉత్ప్రే రకాలను లైవ్ లో చూపిస్తూ వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఏటీఎం మోడల్ ను ప్రత్యక్షంగా విత్తనాలు సోయింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం పట్టాభి రెడ్డి , రాష్ట్ర వై ఈ యల్ ప్రవీణ్ రాథోడ్, ఎంటిలు బాబా సాహెబ్, వెంకటాచలం, ఎన్ఎఫ్ ఏ నీలమ్మ, ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు పాల్గొన్నారు.



# అమలాపురం ఓఎన్‌జీసీ అగ్నిప్రమాదం గురించి పార్లమెంటులో ప్రశ్నించిన గురుమూర్తి



ప్రజాభూమిబ్యూరో - తిరుపతి

ఆంధ్రప్రదేశ్‌లో అమలాపురంలో జరిగిన ఓఎన్‌జీసీ చమురు బావి పేలుడు ఘటనపై తిరుపతి ఎంపీ, పెట్రోలియం స్టాండింగ్ కమిటీ సభ్యులు మద్దిల గురుమూర్తి గురువారం పార్లమెంట్‌లో ప్రశ్నను లేవనెత్తారు. ఆంధ్రప్రదేశ్‌లోని మోరి5 క్షేత్రంలో ప్రైవేట్ కాంట్రాక్టర్ ద్వారా నిర్వహించిన పనుల సమయంలో గ్యాస్ లీక్‌తో పాటు చోటుచేసుకున్న అగ్నిప్రమాదం గురించి ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ ఘటనకు ముందు అక్కడ తప్పనిసరిగా అమలు చేయాల్సిన భద్రతా తనిఖీలు, పరికరాల సర్టిఫికేషన్, ఒత్తిడి పరీక్షలు, రియల్ టైమ్ మానిటరింగ్ వ్యవస్థలు ఉన్నాయా అని ఎంపీ అడిగారు. అలాగే ఈ ప్రమాదానికి ఓఎన్‌జీసీ అధికారులు లేదా ప్రైవేట్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే కారణమా, ఎవరైనా బాధ్యులపై చర్యలు తీసుకున్నారా, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో స్పష్టంగా వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రశ్నకు సమాధానంగా పెట్రోలియం, సహజ వాయువుల శాఖ సహాయ మంత్రి సురేష్ గోపీ మాట్లాడుతూ, 2026 జనవరి 5న ఆంధ్రప్రదేశ్‌లోని మోరి--5 చమురు క్షేత్రంలో వర్క్‌ఓవర్ ఆపరేషన్ సమయంలో గ్యాస్ లీక్‌తో పాటు అగ్నిప్రమాదం జరిగినట్లు తెలిపారు. ఈ క్షేత్రాన్ని 15 సంవత్సరాల ప్రొడక్షన్ ఎన్‌హాన్స్‌మెంట్ కాంట్రాక్ట్ కింద 2025 ఏప్రిల్ 3 నుంచి ఎం/ఎస్ డీప్ ఎక్స్‌ప్లోరేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే ప్రైవేట్ సంస్థ నిర్వహిస్తున్నదని వివరించారు. ఘటన జరిగిన వెంటనే ఓఎన్‌జీసీ తన సాంకేతిక నిపుణుల సహాయంతో ఐదు రోజులలోనే మంటలను అదుపులోకి తెచ్చి బావిని సురక్షితంగా మూసివేసిందని, ఈ ప్రమాదంలో ప్రాణనష్టం లేదా ఎవరికీ గాయాలు ఏవీ జరగలేదని మంత్రి తెలిపారు. క్షేత్రాన్ని కాంట్రాక్టర్‌కు అప్పగించినప్పటి నుంచి డీజీఎంఎస్ వంటి చట్టబద్ధ సంస్థలు తరచూ భద్రతా తనిఖీలు నిర్వహిస్తున్నాయని, 2025 నవంబర్‌లో వర్క్‌ఓవర్ రిగ్‌పై తనిఖీ కూడా జరిగిందని పేర్కొంటూ, ప్రొడక్షన్ ఎన్‌హాన్స్‌మెంట్ కాంట్రాక్ట్‌లో భద్రత, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన పూర్తి బాధ్యత కాంట్రాక్టర్‌పైనే ఉంటుందని, ఇలాంటి ఘటనల నుంచి వచ్చిన అనుభవాల ఆధారంగా అవసరమైన సవరణలు, భద్రతా చర్యలు అమలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# జిల్లాలో అక్రిడేషన్ కమిటీ మొదటి సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్





ప్రజాభూమిబ్యూరో - తిరుపతి

జిల్లాలో అర్హత కలిగిన మీడియా ప్రతినిధులకు అక్రిడేషన్ మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్లో 2026-27 రెండు సంవత్సరాల కాలపరిమితితో అక్రిడేషన్లను మంజూరుకు జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ (డి.ఎం.ఎ.సి )తొలి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం 2 సంవత్సరాల కాలపరిమితితో జిల్లాలోని జర్నలిస్ట్‌లకు అక్రిడేషన్ల మంజూరు నిమిత్తం ప్రభుత్వ ఉత్తర్వులు : 84 జనరల్ అడ్మినిస్ట్రేషన్ (ఐ అండ్ పి ఆర్ ) డిపార్ట్‌మెంట్ తేది.19.08.2025 జారీ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోను అనుసరించి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ద్వారా నిబంధనలు మేరకు అర్హతలు కలిగిన పాత్రికేయులకు అక్రిడిటేషన్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు. నిబంధనల ప్రకారం సమర్పించిన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డు మంజూరు చేస్తున్నామన్నారు. ఈ మేరకు జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు, పీరియాడికల్, ఫ్రీలాన్సర్స్ పాత్రికేయులకు అన్ని నిబంధనలు పూర్తిచేసిన వారికి అక్రిడేషన్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అలాగే కమిటీలో నిర్ణయం తీసుకున్న మీడియా సంస్థలకు వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేసి అక్రిడేషన్లు మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం అక్రిడేషన్ మంజూరు కాని వారికి జీవోలోని నిబంధనల మేరకు సంబంధిత డాక్యుమెంట్స్ అన్ని ఆన్లైన్ ద్వారా సమర్పించిన పిదప తదుపరి కమిటీ సమావేశంలో పరిశీలించి అక్రిడిటేషన్లు మంజూరుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కమిటీ కన్వీనర్ మరియు డిఐపిఆర్ఓ పి.గురు స్వామి శెట్టి, అక్రిడేషన్ కమిటీ సభ్యులు ఎం.ప్రసాద్, ఎం.వాణి, పరంధామ రెడ్డి, జయపాల్, ఎన్.ముని కృష్ణయ్య, బత్తెయ్య, శివ ప్రసాద్, నారాయణప్ప, కిరణ్ కుమార్, డివి ప్రకాష్, మునిరాజు, లావణ్య కుమార్, డి ఎం హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, లేబర్ డిపార్ట్మెంట్ ఎ.సి. చిన్న లాలప్ప, హౌసింగ్ డి.హెచ్.హెచ్, శ్రీనివాస రావు, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి డి.ఎం సురేంద్ర కుమార్, సమాచార శాఖ సహాయ సంచాలకులు రమేష్ బాబు, డివిజినల్ పి.ఆర్.ఓ. ఈశ్వరమ్మ, ఎ.పి.ఆర్.ఓ గోపి, తదితరులు పాల్గొన్నారు.

# ఆశాకార్యకర్తలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం జీతాలు పెంచాలి

ప్రజాభూమిప్రతినిధి - నగరి

నింద్ర ఆశా కార్యకర్తలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం జీతాలు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్ చేశారు గురువారం మండల కేంద్రమైన మింద్రలో ఆశా కార్మికుల సమీక్ష సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు రోజు గ్రామాల్లో ప్రజల యొక్క ఆరోగ్య సమస్యలను గుర్తించి వారిని చైతన్యపరిచే ప్రజలను కాపాడుతున్నారు. అదేవిధంగా గర్భవతులు గుర్తించి వారికి నిరంతరం పర్యవేక్షిస్తూ తల్లి బిడ్డలను కాపాడుతున్న ఆశ కుటుంబాలను జీతాలు పెంచి ఆదుకోవాలని అన్నారు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం అమలుపరిచే అన్ని పథకాలను ప్రజలకు చేర్చడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర ధరలు వారి జీతాలకు సరిపోవడంలేదని అన్నారు కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మహిళా కార్మికులకు అధికారానికి వచ్చిన వెంటనే జీతాలు పెంచి వారి కుటుంబాలు ఆదుకుంటామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాల అవుతున్న ప్రభుత్వం స్పందించలేదని వాపోయారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చెంచుమారై. జిల్లా ఉపాధ్యక్షురాలు దివ్యభారతి. నింద్ర పి హెచ్ సినాయకులు గౌరీ. బ్యుల. శ్రీదేవి .సుశీల. వాణి. విజయశాంతి. పాల్గొన్నారు .



# కోక కోలా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి రూరల్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం కాపుగున్నేరి గ్రామ సచివాలయం నందు కోకకోలా సంస్థ మరియు వై ఫోర్ డి ఫౌండేషన్ సంస్థల సంయుక్త సహకారంతో ఉచిత వైద్య చికిత్స శిబిరమునకు విశేష స్పందన లభించింది ఈ ఉచిత వైద్య శిబిరంలో గ్రామంలో ఉన్న పేదలకు నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించాలనే సంకల్పంతో కంటి సమస్యలు మహిళలకు గైనిక్ సమస్యలు పురుషులకు బీపీ షుగర్ ఇతర జనరల్గా సమస్యలు ఉంటే ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయాలన్న సంకల్పంతో కోకో కోలా కంపెనీ ఈ కార్యక్రమాన్ని చేపట్టినదని దీనిని ప్రతి ఒక్కరు



ఉపయోగించుకుని ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలని కంపెనీ ఆకాంక్ష అని తెలిపినారు. అనంతరం మాజీ సర్పంచి జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాలలో కోక కోలా కంపెనీ ఇలాంటి వైద్య శిబిరాల ద్వారా సమస్యను గుర్తించి మెరుగైన వైద్యం కోసం వైద్యుల సూచనల మేరకు పెద్ద ఆసుపత్రులలో చికిత్స పొంది ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలని తెలిపినారు. అనంతరం స్థానిక సంస్థ ఆకాంక్ష స్వచ్ఛంద సేవ సంస్థ ప్రతినిధి డాక్టర్ మర్ధాల రవిబాబు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుపేదలకు సిఎస్ఆర్ ఫండ్ ద్వారా మెరుగైన వైద్య సేవలు కార్పొరేట్ స్థాయిలో అందిస్తున్న మన కోకో కోలా కంపెనీ మరియు వై ఫోర్ డి సంస్థలకు ధన్యవాదాలు తెలుపుతూ భవిష్యత్తులో ఇలాంటి ఉచిత మెగా వైద్య శిబిరాలు ఎన్నో నిర్వహించాలని పేదల ఆరోగ్యం కోసం ఇలాంటి క్యాంపులు ఎన్నో నిర్వహించాలని ఆకాంక్షించినారు. అనంతరం కంటి అద్దాలు అవసరమైన వారికి 30 మందికి ఉచితంగా మందులతోపాటు కంటి అద్దాలు ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్‌సుష్మ, డాక్టర్ తేజ హర్ష, కంటి డాక్టర్ ప్రీతి వాసన్ ఐ కేర్ తిరుపతి సచివాలయ సిబ్బంది ఆశ అంగన్వాడి ఏఎన్ఎం వై ఫోర్ డి సభ్యులు ఖలీల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

# గ్రామాభివృద్ధే లక్ష్యంగా సర్వసభ్య సమావేశం

## ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోనేటి.ఆదిమూలం -ఏకలవ్య గురుకులంలో విద్యార్థుల సౌకర్యాల పై ఎమ్మెల్యే ఆరా..

ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలో గల పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న వీధి సమస్యలు, మౌలిక వసతుల లోపాలపై సభ్యులు విస్తృతంగా చర్చించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. గ్రామాల్లో శుభ్రత, రహదారులు, డ్రైనేజీ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే ఏకలవ్య గురుకుల పాఠశాలను సందర్శించారు. అక్కడ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పై ఆయన స్వయంగా ఆరా తీశారు. పాఠశాల వంటశాల, హాస్టల్ పరిసరాలు తదితర సౌకర్యాలను పరిశీలించారు. భోజనం నాణ్యత పై విద్యార్థులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. భోజనం, వసతి, విద్యా సదుపాయాలు మరింత మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్‌తో ఎమ్మెల్యే ప్రత్యేకంగా చర్చించారు. విద్యార్థులకు ఎటువంటి లోపాలు లేకుండా అన్ని సౌకర్యాలు అందేలా చూడాలని, ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు పూర్తి స్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు...





# స్విమ్స్ ఆధ్వర్యంలో పాకపూడిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

## -బాలాయపల్లి వైద్యాధికారి డాక్టర్ లిఖిత

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి



టీటీడీకి చెందిన తిరుపతి శ్రీవెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ ఆధ్వర్యంలో గురువారం బాలాయపల్లి మండలంలోని గొట్టికాడు పంచాయతీ, పాకపూడి గ్రామంలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్టు బాలాయపల్లి పిహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ లిఖిత తెలిపారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యల పై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతో పాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్, నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టివిడి.ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లియోన, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరిత, సర్పంచ్ మల్లెమాల.గోపీకృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ కస్తూరి.చినమస్తానయ్య, నాయకులు జి.పొండమ్మ, సిహెచ్ఓ నీరజ, ఎంఎల్ హెచ్ పి భానుప్రియ, ఏఎన్ఎం సుబ్బమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు...



# ప్రధానోపాధ్యాయులు చల్లప్పగారి కేశవుల నాయుడు పదవీ విరమణ

## -ముఖ్య అతిథిగా పాల్గొన్నా ఎమ్మెల్యే పులివర్తి నాని



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి

తిరుపతి అర్బన్ మండలం మంగళం ట్రెండ్స్ లో గల పి.యం. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పదవి విరమణ చేసారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికిన పాఠశాల ఉపాధ్యాయ బృందం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ..విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు తొలి అడుగు వేయిస్తారు అని అన్నారు. ఎంతో మంది విద్యార్థిని, విద్యార్థులను ఎంతో ఉన్నత స్థాయిలో నిలిపిన ఘనత ఉపాధ్యాయులది. ప్రధానోపాధ్యాయులు చల్లప్ప నాయుడు 37 సంవత్సరాలుగా విద్యారంగానికి విశేష సేవలు అందించి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించారు. పదవీ విరమణ పొందుతున్న చల్లప్ప నాయుడుని శాలువాతో సత్కరించారు. పదవీ విరమణ తరువాత ఆయన శేష జీవితం ఆరోగ్యంగా..ఎంతో ఆనందంగా కొనసాగాలని మనసారా కోరుకుంటున్నా అని అన్నారు. పాఠశాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినికి ప్రోత్సాహక బహుమతిని ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు కూటమి ప్రభుత్వ నాయకులు పాల్గొన్నారు...




# స్విమ్స్ - టిటిడి ప్రాణదాన పథకం క్రింద 387 మంది పేదరోగుల ఎంపిక

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి



శ్రీవేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ లో ప్రాణధాన మీటింగ్ స్విమ్స్ డైరెక్టర్ కార్యాలయం కమిటి హాల్ నందు స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి. కుమార్ అధ్యక్షతన జరిగింది. బర్డ్ హాస్పిటల్ డా.వెంకారెడ్డి, గవర్నమెంట్ మెటర్నటీ హాస్పిటల్ డా.శ్రీనివాస్, టిటిడి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.కుసుమకుమారి, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్, ఆర్.ఎం.ఓ. డా.కోటిరెడ్డి, శ్రీపద్మావతి చిన్న పిల్లల హృదయాల డైరెక్టర్ డా.శ్రీనాథ్ రెడ్డి. స్విమ్స్ కు చెందిన సంబంధిత విభాగాధిపతులు డాక్టర్లు, సిబ్బంది పాల్గొని 387 మంది పేద రోగులను ఉచిత శస్త్ర చికిత్సలకు ఎంపిక చేయడం జరిగింది. పేషంట్ల యొక్క ఆరోగ్య స్థితిగతులను, బియ్యం కార్డు కలిగి దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్న నిరుపేదలను వారి అర్హతలను బట్టి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడానికి వివిధ విభాగాల క్రింద ఎంపిక చేయడం జరిగింది. కార్డియాలజీ - 06, కార్డియో థొరాసిక్ - 29, జనరల్ సర్జరి -10, మెడిసిన్ - 42, నెఫ్రాలజీ -134, న్యూరాలజి - 21, న్యూరో సర్జరీ - 69, గైనకాలజి - 08. సైకియార్టీ - 01, రేడియేషన్ ఆంకాలజీ - 04, సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రీలజీ - 60, సర్జికల్ ఆంకాలజీ - 01, యూరాలజీ - 02 మొత్తం 387 మంది పేషెంట్లను ఎంపిక చేయడం జరిగింది. పేద రోగులకు ప్రాణదానం క్రింద ఉచితంగా శస్త్రచికిత్సలు చేయడానికి ఆర్థిక సహాయం చేస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యానికి ఈ సందర్భంగా పేషంట్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి చేయూతనిచ్చే టి.టి.డి. ప్రాణదాన పథకానికి దాతలు, సంస్థలు సహృదయంతో ముందుకు వచ్చి విరివిగా విరాళాలు అందించలన్నారు...



# ప్రగతి స్వచ్ఛంద సంస్థ సహకారంతో జాతీయ బాలిక దినోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి రూరల్

తిరుపతి జిల్లా కొత్తూరు ఎర్రగుడిపాడు దొడ్ల మిట్ట గిరిజన గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి స్వచ్ఛంద సంస్థ శ్రీకాళహస్తి కన్వీనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ..బాలికలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించినప్పుడే వారు అభివృద్ధి సాధిస్తారని ఇందుకు సమాజం తల్లిదండ్రులు కూడా చూపాలని అప్పుడే సమాజంలో బాలికల హక్కులు, విద్యా ఆరోగ్యం సాధికారిక సాధిస్తారని లింగ వివక్షత లేకుండా బాలికలకు సమాన అవకాశాలు నిర్ధారించడం సామాజిక దురాచారాల నుండి వారిని రక్షించడం బాలికల మనుగడ రక్షణ కొరకు విద్యా పోషకాహారం జీవన నైపుణ్యాలు పెంపొందించాలని తల్లిదండ్రులను కోరారు. పిల్లలకు అమలు చేసే ప్రధాన హక్కులు జీవించే హక్కు రక్షణ పొందే హక్కు అభివృద్ధి చెందే హక్కు పాల్గొనే హక్కు గురించి అవగాహన కల్పించారు. ప్రగతి సంస్థ కో - కన్వీనర్ రామచంద్ర మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ బాలికల పట్ల వివక్షత చూపుతున్నారని వీటిని రూపుమాపాలని అప్పుడే బాలికల అభివృద్ధి సాధిస్తారని తెలిపారు. బాలికలకు సమాన హక్కులు కల్పించాలని గ్రామస్తులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శులు అనూష ప్రియదర్శిని చందన తులసి అంగనవాడి టీచర్లు బాలికలు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు...



# సిద్ధార్థ ఇన్‌స్టిట్యూషన్స్‌లో స్క్రాప్‌తో వినూత్న మోడళ్ల ప్రదర్శన



ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

సిద్ధార్థ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ (స్వయం ప్రతిపత్తి), పుత్తూరులో నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకలలో భాగంగా విద్యార్థుల సృజనాత్మకతను ప్రతిబింబించేలా స్క్రాప్‌తో తయారు చేసిన విగ్రహాలు మరియు మోడళ్ల ప్రదర్శన ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ చైర్మన్ డాక్టర్ కె అశోక్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యర్థ పదార్థాలను సద్వినియోగం చేసుకుంటూ కొత్త ఆలోచనలతో మోడళ్లను రూపొందించడం విద్యార్థుల్లో సృజనాత్మకత, పర్యావరణ అవగాహనను పెంపొందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ ఎస్.వి. సత్యనారాయణ (డైరెక్టర్ -- అకడమిక్ అండ్ ప్లానింగ్, జేఎన్‌టీయూ) విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు ఇంజినీరింగ్ విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహిస్తాయని తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎన్. సుదర్శన్ రెడ్డి (వైస్ ప్రెసిడెంట్, కార్పొరేట్ హెచ్‌ఆర్ , అడ్మిన్, నెల్‌కాస్ట్ లిమిటెడ్) మాట్లాడుతూ, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఆలోచించే నైపుణ్యాలు విద్యార్థుల్లో పెరగాలంటే ఇలాంటి ప్రాయోగిక కార్యక్రమాలు అవసరమని అన్నారు. విద్యార్థులు తయారు చేసిన మోడళ్లలో పర్యావరణ పరిరక్షణ, పునర్వినియోగం, సామాజిక సమస్యలు, సాంకేతిక ఆవిష్కరణలు ప్రధానాంశాలుగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల సృజనాత్మక ప్రతిభకు వేదికగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

# పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమము



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ నందు పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 75వ వారం డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమమును పవన్ కళ్యాణ్ ఆశయాల కృషి కోసం పని చేసే జనసేన నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు పేట.చంద్ర శేఖర్, పేట.చిరంజీవి, గంధం.శ్రీను, డాక్టర్ నక్క.ప్రసాద్, ఆరిఫ్, మనీ, ప్రదీప్ కుమార్, నవీన్, భాను ప్రకాష్, కల్లిపూడి.వెంకటేష్, మహర్షి రెడ్డి, ముని.చంద్ర, చందు, జానీ, రాజా, సాయి, వీర మహిళలు, శ్రీకాళహస్తి టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కవిత,పేట శారద, బత్తెమ్మ, దుర్గ, తదితరులు పాల్గొన్నారు...



# చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డికి బెయిల్ మంజూరు

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి



వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డికి బెయిల్ మంజూరు. 2025 జూన్ 18న అక్రమ మద్యం కేసులో చెవిరెడ్డిని అరెస్టు చేసిన సిట్ అధికారులు. 226 రోజులు..8 నెలలు..అక్రమ నిర్భందంలో చెవిరెడ్డిని బంధించిన సిట్. వెన్నెముక నొప్పితో బాధపడుతున్నా సరే బెయిల్ ఇవ్వకుండా ఆలస్యం చేసిన ఏసీబీ కోర్టు. ఎట్టకేలకు హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో చంద్రగిరి వైఎస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తల్లో సంబరాలు. హైకోర్టు బెయిల్ ఇవ్వడంతో చెవిరెడ్డి అభిమానుల్లో అంతులేని ఆనందం...

# కోరా.ప్రమిలమ్మ మృతికి తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి నివాళులు

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి



రామచంద్రపురం మండలం మిట్టకండ్రిగ గ్రామానికి చెందిన గిరి నాయుడు తల్లి కోరా.ప్రమిలమ్మ మృతిచెందడం జరిగింది. తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ మరియు తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్.దివాకర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమిలమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడు వారి కుటుంబానికి ధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు మరియు ప్రముఖులు పాల్గొన్నారు...

# ఘనంగా ఎమ్మెల్సీ సిపాయి జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి చిత్తూరు ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి. సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలు గురువారం మాజీ ఎమ్మెల్యే బియ్యపు. మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామీ వారి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక.శ్రీనివాసులు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి.సుబ్రహ్మణ్యం జన్మదినం సందర్భంగా పట్టణంలోని వైస్సార్సీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు.మధుసూదన్ రెడ్డి కేక్ కట్ చేసి వైసీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం వైయస్సార్ సర్కిల్ వద్ద అన్నధానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంజూరు తారక.శ్రీనివాసులు. సిరాజ్ భాష. కంఠ. ఉదయ్ కుమార్. ముని కృష్ణారెడ్డి. పటాన్ ఫరీద్. అభిమానులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# చెవిరెడ్డి భాస్కరరెడ్డికి బెయిల్ మంజూరు

## యర్రవారిపాలెం మండల వైసీపీ నాయకులు సంబరాలు

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి

తిరుపతి జిల్లా యర్రవారిపాలెం మండల హెడ్ క్వార్టర్ లో వైసీపీ మండల నాయకులు కార్యకర్తలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బెయిల్ మంజూరు కావడంతో సంబరాలు చేసుకున్నారు. బాణసంచా పేల్చి స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. మా నాయకుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని చెప్పి ఆశ భావం వ్యక్తం చేశారు. అక్రమ కేసులకి భయపడే నాయకుడు కాదు మా నాయకుడని చెప్పుకొచ్చారు. తన సంపాదనలో 80 శాతం నా ప్రజలకే భావించి ఖర్చు పెట్టే మా నాయకుడి మీద అనేక నిరాధారమైన కేసులు బనాయించి దాదాపు 8 నెలలుగా జైల్లో ఉంచిన సందర్భంలో హైకోర్టు బెయిల్ మంజూరు చేయడం ఆనందం వ్యక్తం చేశారు. చివరకి న్యాయం గెలిచింది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు...



# చెవిరెడ్డి బెయిల్‌పై పార్టీ శ్రేణుల సంబరాలు..!

## -- ఆలయాల్లో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్న నేతలు..

## -- లేని లిక్కర్ కేసులో 226 రోజులు అక్రమంగా నిర్భంధించిన కూటమిపై మండిపాటు..

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:




ప్రజలే తన కుటుంబం అని భావించే చెవిరెడ్డికి అక్రమ కేసులో చివరకు హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో పార్టీ శ్రేణులు సంబరాలను జరుపుకున్నారు. గురువారం హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. విషయం తెలుసుకున్న పార్టీ నేతలు చంద్రగిరిలో సంబరాలను జరుపుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు కొటాల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుగా జమండ్లవీధిలోని వినాయక స్వామివారి ఆలయం వద్ద పూజలను చేశారు. అనంతరం కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం టవర్‌క్లాక్ వద్ద చెవిరెడ్డి ఫ్లెక్సీలతో చేతబట్టుకుని నినాదాలతో హోరెత్తించారు. అనంతరం కార్యకర్తలు, ప్రజలకు స్వీట్లను పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ226 రోజులు ప్రజల మనిషిని అక్రమంగా నిర్భంధించారు నిత్యం ప్రజా సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిను అక్రమంగా అరెస్టు చేసి నిర్భంధించారంటూ పార్టీ నేతలు మండిపడ్డారు. లేకి లిక్కర్ కేసును సష్టించి చంద్రబాబు ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ నేతలపై కక్షపూరితంగావ్యవహరిస్తోందన్నారు. మద్యంకు దూరంగా ఉండే తమ నేతను అక్రమ లిక్కర్ కేసులో నిర్భంధించి, ఈ ప్రభుత్వం రాక్షసానందం పొందుతోందన్నారు. అక్రమ లిక్కర్ కేసులో మొదటి నుంచి తమ నాయకుడు, సిట్ అధికారులకు సంపూర్ణంగా సహకరిస్తూ వస్తున్నారన్నారు. కుంటిసాకులు చూపిస్తూ ఈ ప్రభుత్వం చెవిరెడ్డికు బెయిల్ రాకుండా అడ్డుకుంటూ వచ్చిందన్నా. చివరకు చెవిరెడ్డి చేసిన మంచే ఆయనకు బెయిల్ వచ్చేలా చేసిందని అభిప్రాయపడ్డారు. తమ నేత విడుదల కానున్నడంతో నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా పార్టీ శ్రేణులు విజయవాడకు తరలి వెళ్తున్నట్లు తెలిపారు. ఎంపిపి హేమేంద్ర కుమార్ రెడ్డి, నాయకులు మల్లం చంద్రమౌళిరెడ్డి, యారాశి చంద్రశేఖర్ రెడ్డి, బుల్లెట్ చంద్రమౌళిరెడ్డి, మాధవ రెడ్డి, అగరాల భాస్కర్ రెడ్డి, గంగిరెడ్డి, విరుపాక్షి ప్రసాద్, రమేష్ రెడ్డి, సంతోష్ రెడ్డి, మట్టిరెడ్డి నవీన్, అంగేరి రాజశేఖర్, అజయ్, మునికష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టంగుటూరులో బహుజన ఐక్య వేదిక నాయకులు

**మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన బహుజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మీజూరు.మాధవ్**

ప్రజాభూమి ప్రతినిధి - కోట



బహుజన ఐక్యవేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు ప్రకాశం జిల్లా టంగుటూరులో రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షు తులిబిల్లి.అశోక్ బాబుని కలిసి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితికి సంబంధించి విషయాలతో పాటు ఎస్సీ రిజర్వేషన్ పెంపుదల, క్రిమిలేయర్ రద్దు, దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా లాంటి పలు విషయాల మీద చర్చించుకొని బహుజనుల రా



జ్యాధికారం బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు ఏకం కావాలని భవిష్యత్ కార్యాచరణ త్వరలో ప్రకటిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు తుల్లిబిల్లి అశోక్ బాబు, బహుజన ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు మీజూరు మాధవ్, ప్రధాన కార్యదర్శి పాల మల్లికార్జున రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పనబాక హేమంత్, నాయకులు భూపతి మోహన్ సాయి, టి.క్రాంతి కుమార్, ఐ.వెంకటేశ్వర్లు, ప్రభాకర్, కసుకుర్తి వెంకటేశ్వర్లు, చిన్న, నాని, కోటి, రాజు పాల్గొన్నారు...

# యువత క్రీడల్లో రాణించాలి..

## - విద్యతో పాటు క్రీడలు ముఖ్యం

**టీడీపీ నేత కోట మాజీ ఎంపీపీ నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి**



ప్రజాభూమి ప్రతినిధి - కోట

యువత చదువుతో పాటు క్రీడారంగంలో కూడా రాణించాలని అప్పుడే శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం కలుగుతుందని టీడీపీ నేత మాజీ ఎంపీపీ నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. కోట మండలంలోని అల్లారెడ్డి శ్యామసుందరపురం కాలనీకి చెందిన యువత ఆయనను కలిసి తమకు క్రీడా సామాగ్రి కావాలని కోరగా..ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా నల్లబరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..యువత కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా క్రీడా స్ఫూర్తితో మెలగాలి. విద్యతో సమానంగా క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి. క్రీడల వల్ల క్రమశిక్షణ, పట్టుదల పెరుగుతాయి. యువత ఎదుగుదలకు వారి మానసిక ఉల్లాసానికి క్రీడారంగం ఎంతో తోడ్పడుతుంది. ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడం మన అందరి బాధ్యత. గ్రామీణ ప్రాంత యువతలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయాలి. శ్యామసుందరపురం కాలనీ యువత అభ్యర్ధన మేరకు వారికి తక్షణమే క్రికెట్ కిట్టును అందిస్తానని వినోద్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. ?తమ అభ్యర్థన పై సానుకూలంగా స్పందించి, క్రీడలను ప్రోత్సహిస్తున్న నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డికి కాలనీ యువత ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు...

# పాకాల మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాభూమి ప్రతినిధి - పాకాల



తిరుపతి జిల్లా పాకాల మండలంలోని గానుగపెంట పంచాయతీ, ధనూజవారి పల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు జయరామి రెడ్డి ఇటీవల



అకాల మరణం చెందారు. వారి స్వగృహానికి వెళ్లి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. పంచాయతీలోని కూనవల్లి గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకుడు కృష్ణమూర్తి అనారోగ్య కారణలతో బాధపడుతుండడంతో వారి స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే పులివర్తి నాని. పాకాల పంచాయతీ శ్రీనివాసపురం గ్రామంలో ఎంపీటీసీ పొందుర్తి మోహన్ తండ్రి నటరాజన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే పులివర్తి నాని...

# చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు

ప్రజాభూమి ప్రతినిధి - చిన్నగొట్టిగల్లు

అక్రమ మద్యం కేసులో అరెస్టయిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. 226 రోజులుగా విజయవాడ జిల్లా జైలులో వున్న చెవిరెడ్డికి ఎట్టకేలకు బెయిల్ రావడంతో చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, చెవిరెడ్డి అభిమానుల్లో ఆనందం నిండుకుంది. ప్రతి మండలంలో బాణా సంచా పేల్చి చెవిరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి. కూటమి కుట్రలు చెరిగిపోయాయి. న్యాయం గెలిచింది..అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చిన్నగొట్టిగల్లు మండలం, భాకరాపేట కూడలిలో పెద్ద ఎత్తున బాణా సంచా పేల్చి స్వీట్లు పంచుకుని ఆనందంతో సంబరాలు చేసుకున్నారు. ఇందులో చిన్నగొట్టిగల్లు మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు...



# కల్తీ నెయ్యి వేసి 251 కోట్లు దోచుకున్న గత ప్రభుత్వం తీరుకు నిరసనగా..గుడి మెట్లు, ఆలయ ప్రాంగణం శుద్ధి

ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్



తిరుపతి లడ్డులో కల్తీ నెయ్యి వేసి 251 కోట్లు దోచుకున్న గత ప్రభుత్వం తీరుకు నిరసనగా..రాష్ట్ర పార్టీ కార్యాలయం ఆదేశాల మేరకు..గూడూరు శాసన సభ్యులు, డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సూచనల మేరకు..పట్టణంలోని శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణం నందు గుడి మెట్లను, ఆలయ ప్రాంగణం ను శుద్ధి చేసి ప్రెస్ మీట్ నిర్వహించిన పట్టణం నాయకులు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మీడియాతో మాట్లాడుతూ..పాలు లేకుండా



నెయ్యి తయారీ గతంలో మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడే తిరుపతిలో జరిగే కల్తీ లడ్డు వ్యవహారం పై అనుమానం వ్యక్తం చేశాం. నాడు మేము చెప్పినట్లు గానే..నేడు సుప్రీం కోర్టు ఆధ్వర్యంలోని సిట్ దర్యాప్తు నిగ్గు తేల్చింది. నెయ్యిలో కల్తీ జరిగిందని, ఆ కల్తీ నెయ్యితోనే స్వామివారికి ప్రసాదాలు తయారు చేశారు. దేవదేవుడి ప్రసాదం విషయంలో జరిగిన ఈ మహా కల్తీ గుట్టు రట్టయింది..మేము ఏ తప్పూ దర్యాప్తు, ఛార్జిషీట్ల ద్వారా బట్టబయలైంది. వైసీపీ నేతలు ఏం సమాధానం చేపుతారు.. చేయలేదు” అని



అన్న వైసీపీ నాయకుల ముఠా ఇప్పుడు ఏమంటారు..? కనీసం చుక్క పాలు లేకుండా పూర్తిగా రసాయనాలతో ‘నెయ్యి’ తయారు చేసి కోట్లాది లడ్డూలు సరఫరా చేశారు. ఇలాంటి అభూత ‘ఇన్నోవేషన్’కు వైసీపీ ముఠాకు నోబెల్ కెమిస్ట్రీ అవార్డు ఇవ్వాల్సిందే తల్లిపాలు కూడా కల్తీ చెయ్యగల దుర్మార్గులు. “తప్పు లేదని చెప్పేవారు ఎందుకు యాంటీసిపేటర్ బెయిల్ కోసం కోర్టుకు వెళ్లారు కల్తీ నెయ్యి గురించి ఎవరు మాట్లాడకూడదని కోర్టు నుంచి ఎందుకు ఆదేశాలు తెచ్చుకున్నారు? బ్యాంకు ఖాతాల వివరాలు ఇవ్వడానికి ఎందుకు తిరస్కరించారు? నెయ్యి కల్తీ చేయలేదు, స్వామివారికి ద్రోహం చేయలేదు” అని ప్రమాణం చేయగలరా? వైసపీ ఐదేళ్ళ పాలనలో మొత్తం 1.61 కోట్ల కిలోల నెయ్యి కొనుగోలు చేయగా..అందులో 60లక్షల కిలోలు కల్తీ నెయ్యితో 20.01 కోట్ల శ్రీవారి లడ్డూలు, ఇతర ప్రసాదాలు తయారుచేశారు..మహాపాపం చేశారు.. చిన్న అప్పన్న బ్యాంకు ఖాతాల్లో 2019 నుంచి 2024 మధ్య ఐదేళ్లలో రూ.4.69 కోట్లు జమ కాగా..అందులో రూ.4.64 కోట్లు వివిధ ఖాతాలకు మళ్లించారు. ఎవరి ఖాతాలకు పంపారు. ఏ మాత్రం పలుకుబడి లేని ఓ సామాన్య వ్యక్తి డెయిరీలను బెదిరించి నెయ్యి కి కమిషన్ వసూలు చేసి నకిలీ నెయ్యి సరఫరా చేసినా దాన్ని ప్రసాదం వరకూ ఎలా పంపగలడు? అధికారులను బుకాయించడం చేయటం వైసీపీకి అలవాటే..శ్రీవెంకటేశ్వర స్వామి మీద నమ్మకం లేని గ్యాంగ్ ని తెచ్చి అందలం ఎక్కించి తిరుమల పవిత్రత మంట గొలిపారు..తిరుమలను అక్రమార్జనకు దుర్బుద్ధితో మత విశ్వాసాలను రెచ్చకొట్టారు. ఆదాయ వనరుగా మార్చుకున్నారు. రాజకీయ ఇప్పటికైనా కల్తీగాళ్ళు తప్పు తెలుసుకుని స్వామివారిని క్షమాపణ అడిగితే బాగుంటుంది. లేకపోతె వాళ్ళ పాపానికి నిష్కృతి లేదని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు...

# నేడు సురుటుపల్లిలో నందీశ్వరునికి ప్రదోష పూజలు

ప్రజా భూమి ప్రతినిధి, నాగలాపురం



నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీపల్లి కొండేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం సాయంత్రం 4:30 నుంచి 6 గంటల వరకు నందీశ్వరునికి ప్రదోష పూజలు జరుగుతాయని ఆలయ ఛైర్మన్ పద్మనాభ రాజు తెలిపారు. నంది అభిషేక పూజలకు కావలసిన పూజాసామాగ్రిని భక్తులు కానుకలుగా సమర్పించవచ్చున్నారు. ప్రదోష అభిషేక పూజలో పాల్గొను భక్తులు రూ.500 చెల్లించి టికెట్టు పొందాలన్నారు. భక్తులు పాల్గొని స్వామి అనుగ్రహం పొందాలని ఈవో లతా కోరారు.

# ఘనంగా ఎమ్మెల్సీ సిపాయి జన్మదిన వేడుకలు




ప్రజాభూమి ప్రతినిధి - వెంకటగిరి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి చిత్తూరు ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి.సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలు గురువారం పల్లంపేట డాక్టర్ వెంకటాద్రి దాము బ్రదర్స్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ రష్ హాస్పిటల్ అధినేత డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం జన్మదినం సందర్బంగా పల్లంపేట బస్టాండ్ సెంటర్ నందు డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం గజమాలతో సన్మానించి కేక్ కట్ చేసిన వైసీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటాద్రి దాము బ్రదర్స్ శీను ధనుంజయ యాదవ్ జనార్ధన్ సుబ్బారెడ్డి మూర్తి వెంకటేశ్వర్లు యాదవ్ వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# శ్రీ వేదనారాయణ స్వామి ఆలయంలో అన్నదానం

ప్రజా భూమి ప్రతినిధి, నాగలాపురం

నాగలాపురంలోని శ్రీవేదనారాయణ స్వామి ఆలయంలో గురువారం మధ్యాహ్నం భక్తులకు టీటీడీ సిబ్బంది అన్నదానం నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు, స్థానిక ప్రజలు అన్నదానం స్వీకరించారు. అన్నదానం చేయదలచిన దాతలు ఎవరైనా ఆలయంలో సంప్రదించాలన్నారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ చంగల్ రాయల్ పర్యవేక్షణలో అన్నదానం జరిగింది.



# ధైర్య స్పర్శతో తీరిన సమస్య

ప్రజాభూమిప్రతినిధి - నగరి



జిల్లా ఎస్పీ తుషార్ డూడి నూతనంగా ప్రవేశపెట్టిన ధైర్య స్పర్శ కార్యక్రమంలో భాగంగా కీళపట్టు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య తీరింది. డీఎస్పీ సయ్యద్ మహమ్మద్ అజీజ్. పర్యవేక్షణలో పోలీసులు నగరి--కీళపట్టు మెయిన్ రోడ్డు, కీళపట్టు హరిజనవాడకు వెళ్ళు రోడ్డుకు రెండువైపులా పెరిగిన ముళ్ల కంపలను,



కుశస్థలినది ఒడ్డున ఏపుగా పెరిగిన ముళ్ళ చెట్లను జేసీబీ సాయంతో శుభ్రపరిచి రోడ్డును బాగుచేశారు. ఈ ప్రాంతంలో ముళ్ల పొదలు ఎక్కువగా వుండి మద్యం సేవకులకు నిలయం కావడంతో స్కూలు పిల్లలకు ఇబ్బందులు ఏర్పడుతున్న విషయం నగరి సీఐ మల్లికార్జునరావు దృష్టికి రావడంతో గురువారం ధైర్యస్పర్శ కార్యక్రమంలో వాటిని తొలగించి దారిని బాగుచేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపై గ్రామ ప్రజలు, విద్యార్థులు భయం లేకుండా ఈ దారిలో ధైర్యంగా వెళ్లవచ్చున్నారు. ఇలా నివాసస్థులకు ధైర్యం కల్పించడమే ధైర్యస్పర్శ లక్ష్యమన్నారు. శుభ్రం చేసిన ప్రాంతంలో హెచ్చరిక బోర్డును ఏర్పాటుచేశారు. సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్థులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడకం

**భారీ కుంభకోణంపై సిట్ నిర్ధారణ తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, సుగుణమ్మ.**

**మహా పాపం నిజం..అది నెయ్యి కాదు! పామాయిల్ కెమికల్ కలిపిన ద్రవం**

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి




నిరసన కార్యక్రమం స్థానిక పంచముఖ ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుండి గాంధీరోడ్డు నాలుగు కాళ్ళ మండపం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్.దివాకర్ రెడ్డి తిరుపతి తెదేపా నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ..నెయ్యి సరఫరా చేసిన కంపెనీల ఎంపికలో నిబంధనలు ఉల్లంఘించారని తక్కువ ధరకే నెయ్యి సరఫరా చేసే క్రమంలో నాణ్యతను విస్మరించారని గుర్తించారు. కోట్లాది మంది భక్తుల ఆరాధ్యదైవం తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో జరిగిన అపచారంపై సంచలన నిజాలు వెలుగులోకి వచ్చాయన్నారు. ప్రసాదం తయారీలో వాడే వస్తువుల విషయంలో ఆగమ శాస్త్రం చెప్పిన నియమాలను పాటించకపోవడం వల్లే ఇలాంటి అపచారాలు జరుగుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో (2019 - 2024) లడ్డూ ప్రసాదం కోసం సరఫరా చేసిన నెయ్యి అసలు నెయ్యి కాదని అది జంతువుల కొవ్వు మరియు రసాయనాలతో కలిపిన సింథటిక్ ద్రవం అని సిట్ దర్యాప్తులో నిర్ధారణ అయ్యింది. అంతకముందు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తెదేపా నాయకులు, ర్యాలీగా బయలుదేరి నాలుగు కాళ్ళ మండపం వద్దకు చేరుకొని మానవ హారం గా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రీనరీ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, జోన్ 4 మీడియా కో ఆర్డినేటర్ శ్రీధర్ వర్మ,రాష్ట్ర కార్యదర్శి దంపూరు.భాస్కర్ యాదవ్, గంగమ్మ గుడి చైర్మన్ మక్కి యాదవ్, కార్పొరేటర్లు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, ప్రజలు మరియు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు...

ప్రజాభూమి



# బాధ్యతాయుత జర్నలిజంతో ప్రజాస్వామ్యానికి బలం

## జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ వై. మేఘస్వరూప్

ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం

సమాజంలో ప్రజాభిప్రాయ నిర్మాణం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, ప్రభుత్వ – ప్రజల మధ్య అనుసంధానంగా మీడియా కీలక పాత్ర పోషిస్తోందని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ వై. మేఘస్వరూప్ పేర్కొన్నారు. బాధ్యతాయుతమైన జర్నలిజం ద్వారా సమాజంలో అవగాహన పెంపొందడంతో పాటు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల వరకు వేగంగా చేరుతున్నాయని ఆయన తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, భద్రత, వృత్తిపరమైన గౌరవాన్ని కాపాడేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు.గురువారం తూర్పు గోదావరి జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సమావేశం బొమ్మూరు కలెక్టరేట్‌లో జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ వై. మేఘస్వరూప్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో కమిటీ అజెండా అంశాలు, మీడియా అక్రిడేషన్ రూల్స్--2025కు సంబంధించిన ముఖ్యాంశాలను జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె. లక్ష్మీనారాయణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిటీ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే మీడియా సమాజాన్ని సరైన దిశలో నడిపించే శక్తిగా పనిచేస్తుందని, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో విశ్వాసం పెంచడంలో మీడియా పాత్ర అమూల్యమని అన్నారు. తప్పుడు సమాచారానికి తావు లేకుండా వాస్తవాధారిత, బాధ్యతాయుత వార్తలతో సమాజానికి దోహదపడాలని జర్నలిస్టులకు సూచించారు.అనంతరం జిల్లాలో అర్హత కలిగిన జర్నలిస్టులకు ప్రింట్ మీడియా, మాస పత్రికలు, మేగజైన్లు, ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ టీవీ, ఏపీ ఫైబర్ నెట్ ద్వారా ప్రసారమయ్యే చానల్స్‌లో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్లు మంజూరు చేయాలని ప్రతిపాదించగా, మొత్తం 273 అక్రిడేషన్లకు తొలి కమిటీ సమావేశం లో ఆమోదం తెలిపింది. తూర్పు గోదావరి జిల్లా లోని ఉన్నా పత్రికల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పెద్ద పత్రికలు 126 చిన్న పత్రికలు మరియు పిరియాడికల్స్ 19



సాటిలైట్ ఎలక్ట్రానిక్ మీడియా 106 కేబుల్ టీవీ 11 ఏపీ ఫైబర్ నెట్ చానల్స్ 1 ఫ్రీలాన్స్ కేటగిరీ 1అధికారిక మీడియా 9. మొదటి జాబితాలో లేని జర్నలిస్టుల దరఖాస్తులను కూడా సమగ్రంగా పరిశీలించి, అర్హత కలిగిన వారికి తదుపరి జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సమావేశాల్లో అక్రిడేషన్లు మంజూరు చేసే విధంగా అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు.

అక్రిడేషన్ ప్రక్రియ మొత్తం నిబంధనల ప్రకారం, పారదర్శకంగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్. చెంచి రెడ్డి, కన్వీనర్ కె. లక్ష్మీ నారాయణ, జిల్లా ప్రజా రవాణా అధికారి వై.వి. మూర్తి, సహాయ కమిషనర్ బి.ఎస్.ఎం. వలి, డివిజనల్ పీఆర్వో ఎమ్. లక్ష్మణా చార్యులు,హౌసింగ్ అధికారులు, జిల్లా వైద్య శాఖ అధికారులు, డి ఎం ఏ సి మీడియా కమిటీ సభ్యులు గంద్రోతు వేణు గోపాల స్వామి, బి. శ్రీనివాస్, టి. పురుషోత్తం రాజు, కె. మోహన్ దుర్గ ప్రసాద్, కనుమూరి కిరణ్ కుమార్ రాజు, యు. సతీష్ కుమార్, టి. అప్పల నాయుడు, బి.వి.వి. అయ్యప్ప స్వామి, కె. రాజా బాబు, కె.వి.ఎన్. వర ప్రసాద్, పడాల చిరంజీవి రెడ్డి, ఏ. మణికంఠ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ బలోపేతమే లక్ష్యంగా కమిటీల నిర్మాణం

### కొత్తపేట నియోజకవర్గంలో సంస్థాగత నిర్మాణ సమావేశం.

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

రావులపాలెం – డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏలూరు జిల్లా పార్లమెంట్ కోఆర్డినేటర్, రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కారుమూరి సునీల్, రాష్ట్ర అధికార ప్రతినిధి యనమల నాగార్జున యాదవ్, అమలాపురం పార్లమెంట్ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, మాజీ ఎంపీ చింతా అనురాధ, రాష్ట్ర కార్యదర్శులు కర్రి నాగిరెడ్డి, పాటి శివకుమార్ పాల్గొన్నారు. సమావేశంలో చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ పార్టీకి సంస్థాగత నిర్మాణం అత్యంత కీలకమని, పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కమిటీల నిర్మాణం పూర్తయ్యాక కార్యకర్తలకు ఇన్సూరెన్స్, ఐడీ కార్డులు అందించే కార్యక్రమం చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎల్ బుక్స్, స్టిక్కర్ క్యాలెండర్ ఆవిష్కరణ




ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆగిరిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన సీఎల్ బుక్స్ మరియు స్టిక్కర్ క్యాలెండర్‌లను ఏలూరులోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎస్. వెంకట లక్ష్మమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సీఎల్ బుక్స్ ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, అలాగే విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు వారి కుటుంబాలకు ఆగిరిపల్లి మండల శాఖ అందిస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని ప్రశంసించారు. ఇలాగే మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ వెంకటేశ్వరరావు, రామెళ్ళ సాంబశివరావు,పి నారాయణ, కె.ఆర్ పవన్ కుమార్, తాడి నరసింహారావు , తాడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్ట రైతుల సమస్యలను జగన్ దృష్టికి తీసుకెళ్లి నాయకులు

### కేంద్ర ప్రభుత్వం పొగాకు విధించిన జీఎస్టీకు రైతు నష్టపోతారు

### చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్– విజయరాజు



ప్రజా భూమి ప్రతినిధి–కామవరపుకోట

వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్‌ను కలిసిన ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం జంగారెడ్డిగూడెం మండలానికి చెందిన పొగాకు రైతులు తమ గోడును వెల్లబోసుకున్నారు.కేంద్ర ప్రభుత్వం వర్జీనియా పొగాకు, సిగరెట్లపై విధించిన అధిక ఎక్సైజ్ డ్యూటీ, జీఎస్టీ పెంపుతో పొగాకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వైయస్ జగన్ దృష్టికి తీసుకొచ్చిన పొగాకు రైతులు. దీనివల్ల పొగాకుకు డిమాండ్ తగ్గి, ధరలు పడిపోతాయని, కొనుగోళ్లు తగ్గి, తమ జీవనోపాధి దెబ్బతింటుందని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. అనేక జిల్లాల్లో ఇప్పటికే పొగాకు రైతులు నిరసనలు చేపడుతూ, పన్నుల తగ్గింపు కోసం కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నారన్న రైతులు. తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వైయస్ జగన్‌కు వినతిపత్రం అందజేశారు.పొగాకు రైతులు ఎదుర్కొనే ఆర్థిక సంక్షోభాన్ని, దుస్థితిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్రం దృష్టికి తీసుకెళుతుందని వైయస్ జగన్ హామీ, ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీలు ఈ అంశాన్ని లేవనెత్తుతారన్న వైయస్ జగన్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా వైయస్ జగన్‌ను కలిసిన చింతలపూడి వైఎస్సార్‌సీపీ ఇంఛార్జ్ కంభం విజయరాజు, ఎన్ఎల్ఎస్ వర్జీనియా పొగాకు రైతు సంఘం అధ్యక్షుడు సత్రం వెంకట్రావు, ఉపాధ్యక్షుడు అట్లూరి సతీష్, సెక్రటరీ సత్యనారాయణ, రైతు నాయకులు సత్తెనపల్లి వీర్రాజు, మచిలీపట్నం పార్లమెంట్ వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు జెట్టి గుర్నాధరావు తదితరులు పాల్గొన్నారు .

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద జరిగిన "మహా పాపం నిజం" కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు

ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులకు ఆరాధ్యదైవంగా విరాజిల్లుతున్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసి, కోట్లాదిమంది భక్తుల మనోభావాలను దెబ్బతీసిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్, ఇతర వైసిపి నాయకులు తక్షణం స్వామివారికి క్షమాపణ చెప్పి తమ తప్పుకు ప్రాయశ్చిత్తం చేసుకోవాలని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి డిమాండ్ చేశారు. అలాగే వైసిపి నాయకులకు భవిష్యత్తులో రాష్ట్రంలో ప్రజలను ఓటు వేయమని అడిగే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. మతాల మధ్య విద్వేషాలను, కులాల మధ్య కొట్లాటలను సృష్టించి తన పబ్బం గడుపుకోవాలనుకుంటున్న జగన్మోహన్ రెడ్డికి సిబిఐ సిట్ ఇచ్చిన నివేదిక చెంపపెట్టులాంటిదని బడేటి చంటి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.సిబిఐ సిట్ శ్రీవారి లడ్డూ తయారీకి ఉపయోగించే నెయ్యి సరఫరాలో బడా కుట్ర జరిగినట్లు తేల్చిన నేపథ్యంలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని కూడా వైసిపి నాయకులు అపవిత్రం చేశారని పేర్కొంటూ కూటమి ఆధ్వర్యంలో గురువారం మహాపాపం నిజం పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా ఆర్ఆర్ పేటలో టిడిపి జిల్లా అధ్యక్షులు బడేటి చంటి, బీజేపి జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శనగా బయల్దేరి శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం చేరుకున్నారు. అక్కడ స్వామి ఆలయ ప్రాంగణంలో సంప్రోక్షణ కార్యక్రమాన్ని చేపట్టి ఆలయాన్ని పరిశుభ్రం చేశారు. ఆలయ ప్రధానార్చకులు కిళాంబి మారుతీ శ్రీనివాస రామానుజాచార్యులు ఈ కార్యక్రమాన్ని చేయించారు. ఆఖరికి తిరుమల దేవదేవుని ప్రసాదాన్ని కూడా కల్తీ చేసేందుకు వెనకాడలేదని తీవ్రస్థాయిలో




ధ్వజమెత్తారు. రసాయనాలతో తయారు చేసిన నెయ్యిని వినియోగించి లడ్డూ ప్రసాదాన్ని తయారు చేశారంటూ సిట్‌తో పాటూ ఇతర విచారణ సంస్థలు తేల్చడంతో వైసిపి ప్రభుత్వంలో జరిగిన లడ్డూ అపవిత్రత నిజమని తేటతెల్లమైందని పేర్కొన్నారు. ఇప్పటికైనా వాస్తవాలను అంగీకరించి మాజీ సీఎం జగన్, వైసిపి నాయకులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని క్షమాపణ వేడుకోవాలని సూచించారు. ఈక్రమంలో రాష్ట్రంలో ఓట్లడిగే హక్కే ఆ పార్టీ నేతలెవ్వరికీ లేదని, అసలు వైసిపి ఇప్పటికైనా మతాలు, కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే దోరణికి స్వస్థిపలకాలంటూ జగన్మోహన్ రెడ్డికి హితవు పలికారు.అలాగే తమ మనోభావాలను దెబ్బతీసిన వైసిపి పార్టీని వెంకటేశ్వర స్వామి భక్తులెవ్వరూ క్షమించరని ఆయన స్పష్టం చేశారు. బీజేపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తే,లడ్డూ కల్తీ వ్యవహారంలో విచారణ సంస్థలన్నీ నిగ్గు తేల్చిన నిజాలు తిరుమల దేవాలయ విశిష్టతను కాపాడే విధంగా ఉన్నాయంటూ వెల్లడించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్ఎంఆర్ పెదబాబు, రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్ధసారధి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, డిప్యూటి మేయర్ కర్రి శ్రీనివాస్, ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు,శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం చైర్మన్ పాలడుగు వెంకట రమాదేవి, ఆలయ ధర్మకర్తలు ఈతకోట శ్రీనివాసరావు,పాల్గొన్నారు.

## తిరుమల లడ్డు పవిత్రతపై విషప్రచారానికి సీబీఐ చెక్

- స్వామివారి లడ్డులో జంతు కొవ్వు లేదని స్పష్టం చేసిన సీబీఐ కోర్టు.
- హిందూ భక్తుల విశ్వాసాలతో రాజకీయాలు చేస్తున్న కూటమి ప్రభుత్వం.
- రావులపాలెంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన చిర్ల జగ్గిరెడ్డి.

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

రావులపాలెం – తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదంలో జంతు కళేబరాలు, జంతు కొవ్వు కలిసిందని కావాలనే తప్పుడు ప్రచారం చేసిన కూటమి ప్రభుత్వానికి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఈ ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేస్తూ, స్వామివారి లడ్డు ప్రసాదంలో ఎటువంటి జంతు కొవ్వు, లేదా జంతు సంబంధిత పదార్థాలు లేవని సీబీఐ స్పష్టంగా తేల్చి చెప్పింది. కోట్లాది మంది హిందూ భక్తుల ఆరాధ్య దేవాలయమైన తిరుమల తిరుపతి దేవస్థానంపై కావాలనే అపవాదులు మోపి, భక్తుల



మనోభావాలను దెబ్బతీయాలనే దురుద్దేశంతో కూటమి ప్రభుత్వం వ్యవహరించిందని, ఈ తీర్పుతో మరోసారి రుజువైందని జగ్గిరెడ్డి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈరోజు రావులపాలెం పార్కు సమీపంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం బయట 50 కొబ్బరికాయలు కొట్టారు. స్వామివారి ఆశీస్సులతో సత్యం గెలిచిందని, అసత్య ప్రచారాలు చేసిన వారికి ఇది తగిన గుణపాఠమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ, "హిందూ ధర్మాన్ని, తిరుమల లడ్డు పవిత్రతను రాజకీయ ప్రయోజనాల కోసం అపవిత్రం చేయాలని ప్రయత్నించిన కూటమి ప్రభుత్వానికి సిబిఐ బలమైన గుణపాఠం చెప్పిందన్నారు. ఆధారాలు లేకుండా చేసిన ఆరోపణలు, మీడియా ద్వారా సాగించిన దుష్ప్రచారం పూర్తిగా బయటపడింది. దేవాలయాల విశ్వాసాలను రాజకీయ అస్త్రాలుగా మార్చే వారికి ప్రజలు ఎప్పటికీ మన్నించరు" అని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా పార్లమెంట్ కోఆర్డినేటర్, రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కారుమూరి సునీల్, రాష్ట్ర అధికార ప్రతినిధి యనమల నాగర్జున యాదవ్, అమలాపురం పార్లమెంట్ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, విజయనగరం మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, అమలాపురం మాజీ ఎంపీ చింతా అనురాధ, రాష్ట్ర కార్యదర్శి కర్రి నాగిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు పాటి శివకుమార్ పాల్గొన్నారు .

## ర్యాలి ఉమా కమండలేశ్వర స్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు

### 3 నెలల 21 రోజులకు రూ.2.56 లక్షల ఆదాయం.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.


ఆత్రేయపురం – డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, ర్యాలి గ్రామంలో వెలసిన శ్రీ ఉమా కమండలేశ్వర స్వామి వారి దేవస్థానంలో గురువారం హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. దేవదాయ ధర్మదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, గోపాలపురం గ్రామానికి చెందిన గ్రేడ్ కార్యనిర్వాహణాధికారి బి. కిరణ్ పర్యవేక్షణలో ఈ హుండీ లెక్కింపు జరిగింది. ఆలయ ఛైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు, స్వామి వారి సేవకులు, సేవా సమితి సభ్యులు, భక్తుల సమక్షంలో లెక్కింపు చేపట్టారు. మూడు నెలల 21 రోజుల కాలానికి గాను హుండీల ద్వారా మొత్తం రూ.2,56,969/- ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది, గ్రామస్థులు, భక్తులు, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# శివాలయ అదాయానికి పెంచేందుకే ముందుగా షాపింగ్ కంప్లెక్స్ నిర్మాణం చేపట్టుతున్నాం

## ఆలయ అభివృద్ధి కమిటీ వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి–కాకినాడ

స్థానిక జగన్నాథపురం శివాలయం లో గురువారం 22 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్నాథపురం శివాలయం సుమారు 250 సంవత్సరాల పైబడి చరిత్ర కలిగింది.అని ఈ గుడి కి తూర్పు మెయిన్ రోడ్డు ఎత్తు అవ్వడం తో వర్షం వచ్చినప్పుడు ఆ వర్షపు నీరు మురుగనీరు గుడి ప్రాంగణంలోకి స్వామివారి గర్భాలయంలో కూడా ప్రవేశించడం వల్ల తీవ్ర అసౌకర్యంగా ఉండేదని అందువల్ల ఆ గుడి కి వచ్చే భక్తులు మరియు కొందరు డోనర్స్ కలిసి ఈ గుడిని రాతి గుడిగా పునః నిర్మించాలని అలాగే కుడి ప్రాంగణంలో ఉన్న మిగతా 5 ఉపాలయాలని కూడా గుడి చుట్టూ సిమెంట్ కట్టడంతో సామర్లకోట, ద్రాక్షారామం తరహాలో స్వామివారి గుడి చుట్టూ ప్రాకార మండపం నిర్మించి అందులో ప్రతిష్టించాలని ప్రాకార మండపానికి మిగిలిన మూడు వైపులా మూడు గోపురాలు ద్వారాలు నిర్మించి పాత గోపురం ద్వారంతో కలిపి నాలుగు గోపురాలు, నాలుగు ద్వారాల తోటి అతి సుందరంగా గుడిని నిర్మించి రానున్న తరాలకు అందించాలని చెప్పి పార్టీలకతీతంగా కన్స్ట్రక్షన్ కమిటీ ఏర్పాటు చేసుకొని అందులో టిడిపి వ్యక్తి ని (ఇప్పటి గుడి చైర్మన్ ) కూడా సభ్యులుగా చేసుకొని 2021 ఫిబ్రవరి నెలలో కన్స్ట్రక్షన్ మొదలు పెట్టడం జరిగింది. అలాగే 2023 డిసెంబర్ నెలలో అప్పటి ఎమ్మెల్యే ద్వారపూడి చంద్రశేఖర్ రెడ్డి సిజిఎఫ్ నిధులు ద్వారా కోటి రూపాయలు గుడికి మంజూరు చేయించడం జరిగింది. అందులో 33 లక్షల రూపాయలు భక్తులవి 67 లక్షల రూపాయలు ఎండోమెంట్ నిధులు కలిపి మొత్తంగా కోటి రూపాయలతోటి టెండర్ పిలవడం జరిగింది. భక్తుల దాతల సహకారంతోటి ఎండోమెంట్ నిధులు తోటి 2025 మార్చి నెలలో స్వామి వారి రాతి గుడి నిర్మాణం పూర్తి చేసి స్వామివారి విగ్రహ ప్రతిష్ట జరపడమైనది. అప్పటికి ఎండోమెంట్ నిధులు కోటి రూపాయల్లో 33 లక్షల ఖర్చు అయ్యి 67 లక్షలు బ్యాలెన్స్ మిగిలి ఉన్నది. అలాగే



దాతలు ఇచ్చిన సొమ్ము సుమారు 19 లక్షలు ఉండి ఉన్నది. అలాగే ఇంకా దాతల నుంచి రావాల్సింది. సుమారు 20 లక్షల రూపాయలు కలిపి మొత్తంగా కోటి రూపాయలు చుట్టూ ప్రాకారమండపం కట్టడానికి నిధులు ఉండగా గడిచిన ఎనిమిది నెలలు నుంచి కూడా ఇప్పటి కన్స్ట్రక్షన్ కమిటీ వారు ప్రాకార మండపం కట్టడానికే కానీ అందులో మిగిలి ఉన్న ఐదు ఉపాలయాల విగ్రహ ప్రతిష్టలు జరిపించడానికి గాని ఏ విధమైన పనులు జరిపించకుండా అర్జెంటుగా దక్షిణ వైపు రోడ్డు వైండింగ్ కి వదల వలిసిన 12 అడుగుల స్థలం (గుడి కి పార్కింగ్ కి ఉపయోగించవలిసిన స్థలం లో) షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. దీనివల్ల గుడి అందం పాడవడమే కాకుండా ప్రాకార మండప నిర్మాణానికి అటువైపు గోపురం నిర్మాణానికి కూడా ఆటంకం ఏర్పడుతుంది.ప్రస్తుత కమిటీ వారిని ఇప్పటికే మిగిలి ఉన్న ఉపాలయాలు విగ్రహ ప్రతిష్ట జరిపించలేదు.కాబట్టి ముందు ఇప్పుడున్న నిధులతోటి ప్రాకారమండపం నిర్మించి మిగతా ఉపాలయాల విగ్రహ ప్రతిష్ట జరిపించమని అడగగా ప్రస్తుత కమిటీ వారు చెబుతున్న సమాధానం గుడికి ఆదాయం కావాలి. కాబట్టి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నామని చెబుతూ ఉన్నారు. వాస్తవానికి అక్కడ ఖర్చులుకి తగ్గ ఆదాయం ఉందని ఇంకా ఆదాయం పెంచుకోవడానికి చాలా మార్గాలు ఉన్నాయని పూర్తిగా ఆ గుడి యొక్క ఆదాయం ఖర్చులు వివరాలు వెల్లడిస్తూ దానికి కావలసిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.ప్రతి నెల కరెంటు బిల్లు 13 వేల రూపాయలు వస్తుంది. అన్ని ఆ ఖర్చు తగ్గడానికి ఒక ధాత సహకారం తో సోలార్ ఏర్పాటు చేసుకొంటే పూర్తి గా కరెంటు బిల్లు తగ్గుతుంది. అని అలాగే గుడి లో ముగ్గురు అర్చకులుకి జగన్ గవర్నమెంట్ లో ఒక్కొక్క రికి 15625 రూపాయలు గౌరవ వేతనం ఇచ్చే విధంగా అందులో 10625 రూపాయలు ధార్మిక పరిషత్ నుంచి ఇచ్చే విధంగా 5000 రూపాయలు గుడి హుండీ ఆదాయం నుంచి ఇచ్చే విధంగా తీర్మానం అయ్యినది. ఇప్పుడు గుడి హుండీ ఆదాయం తక్కువ గా వస్తున్నందున మిగిలిన 5000 రూపాయలు కూడా ధార్మిక పరిషత్ నుంచి అర్చకులు కి ఇచ్చే విధంగా చేయవచ్చు. అలాగే ఇప్పుడు ఏదైతే అక్రమంగా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ కి దాతలు సొమ్ము సుమారు 25 లక్షల పైబడి ఖర్చు అవుతుందని అదే డబ్బులు మనం బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ వేస్తే ప్రతినెలా సుమారు 15 వేల రూపాయలు స్వామి వారి గుడి మెయింటెనెన్స్ కి ఉపయోగపడతాయని చెప్పినారు. ఇలాగే గతంలో రోడ్డు వైండింగ్ స్థలంలో సంత చెరువు దుర్గమ్మ తల్లి గుడి దగ్గర షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తే ఇదే గవర్నమెంట్ వచ్చిన నెలలో షాపింగ్ కాంప్లెక్స్ తొలగించడం జరిగిందని మరి అక్కడ రోడ్డు వైండింగ్ ప్లేస్ లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తే తప్పైనప్పుడు ఇక్కడ రోడ్డు వైండింగ్ ప్లేస్ లో షాపింగ్ కాంప్లెక్స్ కట్టడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఒకవేళ మీరు ప్రాకార మండపానికి దాతలు నుంచి నిధులు సేకరించలేకపోయి కట్టలేము అని చెప్పితే కనక మేమే దాతలు సహకారంతో ముందు అనుకున్న విధంగా ప్రాకార మండపం పూర్తిగా నిర్మించి అందులో పాత ఉపాలయాల విగ్రహ ప్రతిష్టలు కూడా జరిపిస్తామని చెప్పినారు. అలా కాకుండా ఇప్పుడు కమిటీ వారు అనుభవలేమితో గుడి యొక్క అందాన్ని పోగొట్టిన గుడికి ఆటంకం కలిగించే ఏ విధమైన అక్రమ కట్టడాలు కట్టినా సరే కచ్చితంగా చట్ట పరంగా ముందుకు వెళతామని చెప్పారు.

# ఏపీ తూర్పు తీరాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మార్చడమే కూటమి ప్రభుత్వ సంకల్పం: మంత్రి కందుల దుర్గేష్





**అట్టహాసంగా ప్రారంభమైన 'అరకు ఉత్సవ్-2026'.. పాల్గొన్న పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**

**అరకు ఉత్సవ్ లో కళాకారులను ఘనంగా సన్మానించిన మంత్రులు కందుల దుర్గేష్, గుమ్మిడి సంధ్యారాణి**

**లంబసింగిలో టెంట్ సిటీ, పోలవరం జిల్లా మారేడుమిల్లిలో హోమ్ స్టేల అభివృద్ధి ఏర్పాటుకు శంకుస్థాపన**

**రూ. 29.88 కోట్లతో అంతర్జాతీయ స్థాయికి బొర్రా గుహల అభివృద్ధి, అరకులో రూ. 42.30 కోట్లతో హరిత రిసార్ట్స్ ఆధునీకరణ చేస్తున్నామని వెల్లడి**

**ప్రతి ఇంట్లో ఒకరికి పర్యాటక ఉపాధి కల్పించడమే ధ్యేయమని పేర్కొన్న మంత్రి దుర్గేష్**

**రేపు అరకు ఉత్సవాల్లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొంటారని వెల్లడి**

**తమిళ్ లో ప్రసంగిస్తూ అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పై ప్రశంసల జల్లు కురిపించిన మంత్రి దుర్గేష్**

ప్రజాభూమిప్రతినిధి,అరకు వ్యాలీ, అల్లూరి సీతారామరాజు జిల్లా: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక ప్రాభవాన్ని ప్రపంచపటంలో నిలబెట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వ్యాలీలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణితో కలిసి మంత్రి కందుల దుర్గేష్ 'అరకు ఉత్సవ్-2026' ను వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా లంబసింగిలో టెంట్ సిటీ, పోలవరం జిల్లా మారేడుమిల్లిలో హోమ్ స్టేల అభివృద్ధి ఏర్పాటు తదితర పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు, స్థానిక కళాకారులను మంత్రులు సన్మానించారు. రాబోయే పదేళ్లలో "ప్రతి కుటుంబానికి ఒక పర్యాటక ఉపాధి" లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి కందుల దుర్గేష్ ఉద్ఘాటించారు.అరకు ఉత్సవ్ మన సంస్కృతిని కాపాడుతూ, మన ప్రాంత అభివృద్ధికి బాటలు వేస్తుందని నమ్ముతున్నానని తెలిపారు. ఈ సందర్భంగా అరకు ఉత్సవ్ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించి న అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు మంత్రి దుర్గేష్ తమిళ్ లో ప్రత్యేక అభినందనలు తెలిపి ఆశ్చర్యపరిచారు. అరకును ఆంధ్రా ఊటీ అంటారు.. తమిళనాడు ఊటిని ఆంధ్రా అరకు అనేలా తీర్చిదిద్దుతున్నామన్నారు. అరకులో అందాలు, సోయగాలు, లోయలు, చల్లని గాలులు, వృక్ష సంపద మనసుకు ఆహ్లాదాన్ని కలిగిస్తాయన్నారు. పర్యాటకుడు ఒక్కరోజు అరకులో ఉండగలిగితే పూర్తిగా ఆనందంలోకి వెళ్తారని నమ్ముతున్నామన్నారు. విశాఖ ఉత్సవ్ లో అరకు ఉత్సవ్ కు అంతర్భాగమని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహారాష్ట్ర మాజీ సీఎం అజిత్ పవార్ అంత్యక్రియలకు వెళ్లాల్సి రావడంతో నేటి కార్యక్రమానికి హాజరుకాలేదని, త్వరలోనే వారు అరకు సందర్శిస్తారని మంత్రి దుర్గేష్ తెలిపారు. అలాగే, రేపు (శుక్రవారం) ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ ఉత్సవాల్లో పాల్గొంటారని వెల్లడించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎంకు ఘన స్వాగతం పలుకుదామని పిలుపునిచ్చారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ ద్వారా గిరిజన ప్రాంతాల్లో రోడ్లు వేస్తున్నారని, అటవీశాఖ ద్వారా సంపూర్ణ కార్యాచరణతో ముందుకు వెళ్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఆసియాలోనే అతిపెద్ద సీ (సముద్రం - విశాఖ), సన్ (సూర్యుడు - అనకాపల్లి), స్కై (ఆకాశం - అరకు) పండుగగా ఈ ఉత్సవాలను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు తీరాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మార్చడమే తమ సంకల్పం అని మంత్రి దుర్గేష్ అన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు గారి పేరు మీద ఉన్న ఈ జిల్లా, పర్యాటక రంగంలో ఏఎస్ఆర్ అంటే అడ్వెంచర్, సస్టైయినబుల్, రెస్పాన్సిబుల్ (సాహస, స్థిరమైన మరియు బాధ్యతాయుత పర్యాటకం) పర్యాటకానికి నిదర్శనమని అభివర్ణించారు. "జల్-జంగిల్-జమీన్" (నీరు-అడవి-భూమి) స్ఫూర్తితో అరకును పర్యావరణహిత పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. నేడు కేంద్ర ప్రభుత్వ నిధులతో పలు కీలక ప్రాజెక్టులను ప్రారంభించడం గర్వకారణంగా ఉందన్నారు. ఇప్పటి వరకు స్వదేశీ దర్శన్ 2.0, ప్రసాద్, శాస్కి, సీబీడీడీ తదితర స్కీమ్ల ద్వారా దాదాపు 450 కోట్ల నిధులు తీసుకొచ్చి పర్యాటకాభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. తద్వారా అఖండ గోదావరి, గండికోట, సూర్యలంక బీచ్ అభివృద్ధి, నాగార్జున సాగర్, అహోబిలం, అరకు, అన్నవరం తదితర ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ స్వదేశీ దర్శన్ 2.0 పథకం ద్వారా రూ. 29.88 కోట్లతో బొర్రా గుహలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి దుర్గేష్ ప్రకటించారు. అందులో భాగంగా అత్యాధునిక లైటింగ్, ఫ్లోరింగ్, ప్రాజెక్ట్ మ్యాపింగ్, సేఫ్టీ రేయిలింగ్స్, పార్కింగ్, విజిటర్స్ ఎమినిటీస్, రెస్టారెంట్స్, సావనీర్ షాప్స్, ఈవీ బగ్గీలు, పర్యాటక సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. హరిత రిసార్ట్స్ ఆధునీకరణకు రూ. 42.30 కోట్లు వెచ్చిస్తున్నామని, అరకు, మయూరి, తైడ జంగిల్ బెల్స్‌లో గదుల సంఖ్యను భారీగా పెంచామని తెలిపారు. మారేడుమిల్లి క్లస్టర్‌లోని 5 గ్రామాల్లో 33 గిరిజన హోమ్‌స్టేల ఏర్పాటుకు చర్యలు ప్రారంభించామన్నారు.. తద్వారా ఎకో టూరిజం అభివృద్ధి చేయడంతో పాటు గిరిజనుల జీవన ప్రమాణాలు పెంపుకు కృషి చేస్తున్నామన్నారు. లంబసింగిలో రూ. 6.50 కోట్లతో రాష్ట్రంలోనే తొలిసారిగా 15 జియోడెసిక్ టెంట్లతో కూడిన 'టెంట్ సిటీ'ని, రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ ద్వారా రూ.5 కోట్లతో క్యారవాన్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తద్వారా అరకు పైనరీ, చింతపల్లి కాఫీ ఎస్టేట్, ముంచింగిపట్టు, మారేడుమిల్లి, గాంధీ నగర్ రిజర్వాయర్ వంటి ప్రాంతాల్లో రోడ్డు ఆధారిత గ్రామీణ పర్యాటకం కోసం క్యారవాన్ మరియు క్యాంపింగ్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా క్యారవాన్ బస్సుల తీరును వివరించారు. పీఎం జన్ జాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్ పథకం ద్వారా రూ.1.23 కోట్లతో గిరిజన హోమ్‌స్టేలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తద్వారా గిరిజన ప్రాంతాల్లో ఎకో టూరిజాన్ని ప్రోత్సహిస్తున్నామని స్పష్టం చేశారు. అలాగే ఏటికొప్పాక వారసత్వాన్ని చాటేలా రూ. 3 కోట్లతో ఎక్‌పీర◌ియన్స్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అరకు, పాడేరు, లంబసింగిలలో 60 హోమ్ స్టేలను గుర్తించామని తెలిపారు. అరకు కాఫీ తోటలను పర్యాటకంతో అనుసంధానం చేసి, గిరిజన రైతులకు లాభం చేకూర్చేలా ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఆదివాసీలకు ఉపాధి కల్పన చేసే విధంగా కార్యక్రమాలు రూపొందిస్తున్నామన్నారు. పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా యువతకు ఉపాధి కల్పన చేపట్టామన్నారు. ఈ సందర్భంగా పర్యాటక ఉత్సవాల తీరుపై విమర్శలు చేస్తోన్న విపక్ష పార్టీని మంత్రి దుర్గేష్ ఘాటుగా హెచ్చరించారు. ఇటీవల నిర్వహించిన గండికోట, విజయవాడ, అమరావతి ఆవకాయ్ ఫెస్టివల్, ఫ్లెమింగో ఫెస్టివల్ తదితర ఉత్సవాలకు భారీ ఎత్తున జనం తరలి వస్తున్నారంటే అది కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలకు ఉన్న సంతృప్తి అన్నారు. 2019-24 వరకు పర్యాటకం, పర్యావరణం పూర్తిస్థాయిలో నాశనమైందని, కనీసం పర్యాటక ఉత్సవాలను కూడా గత ప్రభుత్వం నిర్వహించకుండా విస్మరించిందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో పర్యాటక రంగం నిర్వీర్యమైందని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే పండుగ వాతావరణం నెలకొందని మంత్రి దుర్గేష్ విమర్శించారు. గతంలో పర్యాటకం అంటే విలాసవంతమైన హోటళ్లు, రిసార్టులకే పరిమితం అనే భావన ఉండేది. కానీ, నేటి పర్యాటకులు 'అథెంటిక్' (సహజమైన) అనుభూతిని కోరుకుంటున్న నేపథ్యంలో మారుతున్న ధోరణిని అందిపుచ్చుకుంటూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దిశానిర్దేశంలో పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పనతో పాటు నూతన పర్యాటక విధానం 2024–2029 రూపొందించబడిందని వివరించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం దిగ్విజయంగా అమలు చేస్తున్న సూపర్ సిక్స్ హామీలను వివరించారు. ప్రజల కోసం సీఎం, డిప్యూటీ సీఎం, కేంద్రంలు పనిచేస్తున్నాయని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఆదివాసీల నృత్యాలు సహా అంతరించిపోతున్న సాంస్కృతిక కార్యక్రమాలను నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని ఇందు కు కారణమైన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. గడిచిన ఐదేళ్లలో కళా సాంస్కృతిక వైభవం నీరుగారిందని విమర్శించారు. విశాఖ మన్యంలోని గిరిజన యువతకు తమ సొంత ఇళ్లే ఆదాయ వనరులుగా మారడం, స్థానిక వంటకాలకు అంతర్జాతీయ గుర్తింపు లభించడం మేం సాధించిన అతిపెద్ద విజయమని తెలిపారు. ఆంధ్రుడి ఆతిథ్యం ఇప్పుడు ప్రపంచ పర్యాటకులకు 'సరికొత్త చిరునామా'గా మారుతోందని మంత్రి కందుల దుర్గేష్ ఆనందం వ్యక్తం చేశారు.




## బద్వేల్ నియోజకవర్గంలోని అధిక ధరలకు అమ్ముతున్న
# ఎరువుల డీలర్ల పై చర్యలు తీసుకోవాలి: సిపిఐ డిమాండ్

ప్రజాభూమి పోరుమామిళ్ల :

ఎరువులు అధిక రేట్లతో అమ్ముతున్న దొంగడీలర్లను అరెస్టు చేసి రైతులనుఆదుకోవాలని ,సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ అధికారులపై ఆగ్రహం బద్వేల్ నియోజకవర్గం లో ఎరువుల డీలర్లు, యూరియా, పాస్పేట్, పురుగు మందులు అధిక రేట్లతో రైతుల వద్ద ముక్కు పిండి వసూలు చేయడం చాలా దారుణమని సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ పోరుమామిళ్ల పట్టణంలో సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో అధికారులపై, ఎరువుల దుకాణ యజమానులపై ఆగ్రహం చెందారు. ఈ సందర్భంగా బద్వేల్ నియోజకవర్గం లో ప్రతి చెరువు నిండుకుండలా ఉండి అన్ని ప్రాంతాలలో ఒకేసారి వర్రీ, చోద్ద, మిరప, పత్తి, అరటి లాంటి పంటలకు ,అవసరమైన యూరియా, పాస్పేట్,, గుళికలు , పురుగు మందులు అవసరం అదునుగా,,అందులో యూరియా 450 రూపాయలు అధిక రేట్లు తో అమ్మడం. ఒకపక్క అయితే,మరోపక్క సచివాలయాల్లో రైతుకు అవసరమైన ఎరువులు పురుగుల మందులు ఎప్పుడు వస్తాయో, ఎప్పుడు అయిపోతాయో, అర్థం కాని అయోమయ పరిస్థితిలో రైతులు ఉన్నారని వారన్నారు.అలాగే సచివాలయాల్లోకి వచ్చిన ఎరువులు కొంతమంది బడా బాబులకు మాత్రం రాత్రికి,రాత్రి టక్టర్లు ఆటోలతో తోలడం, చిన్న చిన్న సన్న కారు రైతులకు ఎప్పుడు సచివాలయం వద్దకు వెళ్లిన స్టాక్ వచ్చింది, అయిపోయినాయి అన్న పదము తప్పవేరొక పదం సచివాలయంలో ఉన్న సిబ్బందికి రావడం లేదు, రబీ పంటలకు అవసరమైన వాటి కోసం రైతులు అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని దుకాణ యజమానులు ప్రభుత్వ రేటు కంటే 266 ప్రభుత్వ రేటు ఉంటే దాదాపు 400 నుండి 450 రూపాయలు రైతుల నుండి దౌర్జన్యంగా లాక్కున్న విధముగా వసూలు చేయడం చాలా బాధాకరం అని,భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ప్రభుత్వం ఒక వైపు రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు పురుగుమందులు అందుబాటులో ఉన్నాయి ఎవరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని చెప్తుంది . మరి బజారులోకెళితే రైతుల జేబులకు చిల్లులు పడుతున్నాయి దీని వ్యవసాయ అధికారులు పరిశీలన చేసి బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్న దుకాణదారుల పైన క్రిమినల్ కేసులు బుక్ చేసి వారి లైసెన్సులను రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా డిమాండ్ చేస్తున్నది. ఇలాగే దుకాణాల దారులు వ్యవహరిస్తే రైతులతో కూడి ఆందోళన బాట పెట్టాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం తక్షణం ఏడి, ఏవో దుకాణదారుల పైన దృష్టి పెట్టి వారి పైన తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ గా డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమం లో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కోడూరు కేశవ, సఫా, పీరయ్య, చాంద్ భాష, రాయప్ప, నబి, తదితరులు పాల్గొన్నారు.<

## ఒకే నెలలో రెండు ఉద్యోగాలు సాధించిన యూసుఫ్

ప్రజా భూమి బ్యూరో లక్కిరెడ్డిపల్లి



ఈనెల 28వ తేదీన గ్రూప్ టు ఫలితాలు వేలుబడిన సందర్భంగా లక్కిరెడ్డిపల్లి రెడ్డివారిపల్లెకు చెందిన నాగూర్ యూసుఫ్ ఒకే నెలలో రెండు ఉద్యోగాలు సాధించారు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్గా అలాగే బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్గా ఎంపికైనట్లు ఆయన తెలిపారు చిన్నతనంలోనే తండ్రి మృతి చెందాడని తల్లి మేనమామల సహకారంతో 10 వరకు మదనపల్లి జిల్లా ములకలచెరువులో 10 వరకు చదువుకొని నిజమా బాధి జిల్లాలో అగ్రికల్చర్ డిప్లమో చదివి బిఎస్సి పూర్తి చేసి సచివాలయంలో అసిస్టెంట్ అగ్రికల్చర్ ఉద్యోగ సాధించారని అనంతరం ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి గ్రూప్-2 కు ప్రిపేర్ అయి రెండు ఉద్యోగాలు సాధించినట్లు ఆయన తెలిపారు 2023 నవంబర్ నెలలో గ్రూప్ 2 నోటిఫికేషన్ విడుదల చేయడంతో 2024 గ్రూప్ 2 పరీక్షల్లో పాల్గొని ఉత్తీర్ణత సాధించి ఎక్సైజ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్గా ఎంపిక అయ్యానని ఆయన తెలిపారు.

## రైల్వే రోడ్డు విస్తరణకు తొలగని బాలారిష్టాలు..!!
### -మళ్లీ కొలతలు - వ్యాపారంలో దిగులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని ప్రధాన రహదారిగా ఉంటున్న రైల్వే రోడ్డు విస్తరణకు ఆది నుండి బాలారిష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. అన్ని అడ్డంకులు తొలగి ఇప్పటికే పనులకు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో తిరిగి కొలతలకు మున్సిపల్ యంత్రాంగం రంగంలోకి దిగడంతో వ్యాపారంలో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతుంది. గతంలో ఇక్కడ పనిచేసిన మున్సిపల్ కమిషనర్ల హయాంలో రైల్వే రోడ్డు విస్తరణకు కొలతలు ఇచ్చారు. దీంతో అక్కడ ఉన్న వ్యాపారులు, నివాస గృహాల యజమానులు అధికారుల సూచన మేరకు రహదారి విస్తరణకు తగు చర్యలు తీసుకొన్నారు. దీనికి తోడు విద్యుత్ శాఖ అధికారుల సైతం గతంలో ఉన్న స్తంభాలను తొలగించి టవర్ల తరహాలో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. అయితే మరికొందరు హైకోర్టును ఆశ్రయించి రోడ్డు విస్తరణ పనులకు ఆటంకాలు కలిగించారు.

ఈ నేపథ్యంలో కోర్టులో ఉన్న సమస్యలకు సంబంధించి దస్త్రాలను పరిష్కరించి ఇటీవల రైల్వే రోడ్డు విస్తరణకు మున్సిపల్ ప్రజాప్రతినిధులు, అధికారులు భూమిపూజ చేశారు. అయితే 80 అడుగుల రహదారి విస్తరణకు సంబంధించి ఇరువైపులా సరైన కొలతలు రాలేదని గురువారం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున నేతృత్వంలో తాజాగా రహదారిని కొలిచేందుకు మున్సిపల్ ఉద్యోగులు ఉపక్రమించారు. ఇప్పటికే గతంలో అధికారులు ఇచ్చిన కొలతల మేరకు తాము నిర్మాణాలు చేసుకున్నామని, విద్యుత్ శాఖ అధికారులు సైతం విద్యుత్ శాఖ అధికారుల సైతం టవర్లను ఏర్పాటు చేశారని, తాజాగా మరోసారి కొలతలు వేసేందుకు అధికారులు పూనుకోవడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. రైల్వే రోడ్డు విస్తరణకు ప్రారంభం నుండే ఆటంకాలు ఎదురవుతుండగా ఇప్పటికే భవన సముదాయాలను కూల్చివేసిన నేపథ్యంలో ఏ మేరకు ఈ రహదారిని ఎప్పటిలోగా విస్తరిస్తారో వేచి చూడాల్సిందే.




## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, అక్షర ఆంధ్ర, ఏజెంట్ స్పేస్ డాక్యుమెంట్ల అప్లోడ్ వేగవంతం చేసి మరింత పురోగతి చూయించాలి : జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురము



ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం ప్రజా సానుకూల అవగాహన, ఏజెంట్ స్పేస్ డాక్యుమెంట్ల అప్లోడ్, 175 ఎంఎస్ఎంఈల ఏర్పాటు, డిస్పెన్సరీలు ఐఎంఎస్ ఆసుపత్రుల నిర్మాణం కోసం భూమి కేటాయింపు లాండ్ అల్యూషన్ యూనిట్ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత స్పెషల్ సీఎస్ లు, కార్యదర్శులు తదితర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో ఇంఛార్జి జిల్లా కలెక్టర్ సి. విష్ణు చరణ్, జిల్లా రెవెన్యూ అధికారి ఎ.మలోల, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. వీడియో కాన్ఫ రెన్స్ అనంతరం ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే వేగవంతం చేయా లని, ఏజెంట్ స్పేస్ డాక్యుమెంట్ల అప్లోడ్ మరింత పురోగతి ఉండాలని, ప్రజలకు అందించే సేవలు ప్రజలు మెచ్చేలా ప్రజా సానుకూల స్పందన ఉండేలా పనితీరు ఉండాలని, ఐ-గాట్ కరమ్ యోగి సంబందించిన ఆన్లైన్ కోర్సులను ఆయా శాఖల అధికారులు తప్పనిసరిగా పూర్తి చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ప్రాణాపాయ స్థితిలో ఉన్న ట్రాక్టర్ మెకానిక్ కి సిమ్స్ లో అరుదైన శాస్త్ర చికిత్స


ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం జిల్లా

కేంద్రంలో నూతనంగా బళ్లారి రోడ్ లో సిండికేట్ నగర్ రచనపల్లి లోనిర్మించిన సిమ్స్ (సాయినాథ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్) ఆసుపత్రిలో సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజీ వైద్యులు ఎన్ .మహమ్మద్ షాహిద్ అరుదైన క్రిటికల్ ఆపరేషన్ నిర్వహించారు. గుంతకల్ పట్టణానికి చెందిన రిజ్వాన్ వృత్తిరీత్యా ట్రాక్టర్ మెకానిక్ రిజ్వాన్ గత ఐదు సంవత్సరాలుగా తాగుడుకు బానిసై అతనికి క్లోమాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ విషయమై రిజ్వాన్ గతంలో కర్నూల్ లో శస్త్ర చికిత్స చేయించుకున్నాడు.

అయినప్పటికీ అతని క్లోమం చుట్టూ కుళ్ళిన ద్రవం పేరుకుపోయి ఇన్ఫెక్షన్కు దారితీసింది. అనంతపురంలోని అనేక ఆసుపత్రిలో రిజ్వాన్ వైద్యం కోసం అక్కడికి వెళ్ళగా వైద్యం చేయడం కష్టమని అనేక ఆసుపత్రికి చెందిన వైద్యులు ఆపరేషన్ మరోసారి చేసేందుకు ముందుకు రాలేదు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రిజ్వాన్ అనంతపురంలోని బళ్లారి రోడ్ లో నూతనంగా నిర్మించిన సిమ్స్ ఆసుపత్రి వైద్యులు అయినటువంటి సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ ఎన్ మహమ్మద్ షాహిద్ డాక్టర్ సంజన డాక్టర్ విజయ్ కుమార్, అరుణ్ తదితరులను సంప్రదించగా ఇది కష్టతరమైన ఆపరేషన్ చేయాల్సి ఉందని క్లోమం చుట్టూ కుళ్ళిన ద్రవం పేరుకుపోయి ఇన్ఫెక్షన్ పూర్తిగా వ్యాప్తి చెందిందని రిజ్వాన్ ప్రాణానికి భరోసా ఇవ్వలేమని చెప్పారు.ఏది ఏమైనా ఆపరేషన్ నిర్వహించమని రిజ్వాన్ బంధువులు కోరగా కష్టతరమైన శాస్త్ర చికిత్స నిర్వహించేందుకు డాక్టర్ మహమ్మద్ షాహిద్ క్రిటికల్ కేర్ వైద్యుల బృందం డాక్టర్ ఏ .సంజన రెడ్డి, డాక్టర్ విజయ కుమార్ , అరుణ్,ముందుకు వచ్చారు.

ఈనెల 14న ఈ కష్టతరమైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. రిజ్వాన్ న్ ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడి ఈనెల 20న డిశ్చార్జ్ అయ్యారు. సాధారణంగా క్లోమం ఆపరేషన్ నిర్వహించాలంటే 10 లక్షల పైగా అయ్యేదని కానీ సిమ్స్ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్సను రెండు లక్షల కే నిర్వహించడం జరిగిందని రిజ్వాన్ కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

## మెప్మా సిబ్బంది సమస్యలను పరిష్కరించండి



### - ప్రిన్సిపల్ సెక్రెటరీని కోరిన నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్రవ్యాప్తంగా పురపాలక సంఘాల పరిధిలో పట్టణ పేదరిక నిర్మూలన ( మెప్మా ) విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని యూనియన్ నాయకులు ప్రిన్సిపల్ సెక్రెటరీని కోరారు. ఈ విషయంపై గురువారం అమరావతిలో ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసి మెప్మా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిని అందించారు. <

ఈ సందర్భంగా ఏపీ మెప్మా ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గంగులయ్య మాట్లాడుతూ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా విభాగంలో ఎన్నో సంవత్సరాలుగా సిబ్బంది పని చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించలేదన్నారు. శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి పదోన్నతులు కల్పించాలని కోరారు. ఉద్యోగ విరమణ వయసును 60 సంవత్సరాల నుండి 62 సంవత్సరాల వరకు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 2019 వ సంవత్సరం సీనియార్టీతో టిఎంసి లను డి ఎం సి, ఏడీఎంసీలుగా పదోన్నతులు కల్పించారని, అయితే కల్పించిన పదోన్నతులకు అనుగుణంగా వేతనాలు ఇవ్వడం లేదన్నారు. అన్ని కేడర్ల వారికి పదోన్నతులు కల్పించి, సెర్ప్ ( ఎస్ ఇ ఆర్ పి ) సిబ్బంది తో సమానంగా మెప్మా సిబ్బందికి జీతభత్యాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు నాయకులు వివరించారు.

ఈ విషయంపై ప్రిన్సిపల్ సెక్రెటరీ సానుకూలంగా స్పందించారని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ పెంచలయ్య, ట్రెజరర్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.

## శ్రీ అచ్చమ్మ పేరంటాల తల్లి దర్శించుకున్న వైసీపీ నాయకులు ఆళ్ల సతీష్



ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు

మండలంలోని గాలయాగూడెం గ్రామంలో వెంచేసిన శ్రీ అచ్చమ్మ పేరంటాళ్ళు అమ్మవారి తిరునాళ్ళు సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు ఆళ్ల సతీష్ అమ్మవారి దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దగ్గరుండి అమ్మవారి దర్శనం చేయించారు. ఈ సందర్భంగా ఆళ్ల సతీష్ మాట్లాడుతూ అచ్చమ్మ పేరంటాలు తల్లి చల్లని దీవెనలు రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.

## నాలెడ్జ్ అసెస్మెంట్ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ




ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం - దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నాలెడ్జ్ అసెస్మెంట్ పరీక్షల్లో రావులపాలెం శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయ భేరి మ్రోగించారు. ఈ పరీక్షల్లో 9 మంది విద్యార్థులు రూ.1,000 నగదు బహుమతులతో పాటు మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు సాధించగా, మరో 40 మంది విద్యార్థులు మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు, 50 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్లు పొందినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు ప్రతిభ కనబరచడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీష్ హర్షం వ్యక్తం చేస్తూ చిన్నతనం నుంచే విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందిస్తూ సమగ్ర నైపుణ్యాలు అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం ఎంవి సురేష్, ఆర్ఐ నరేష్, ప్రధానోపాధ్యాయులు జగదీష్, సీ ఇన్‌చార్జ్ వై.ఎస్.ఎన్. మూర్తి, అకాడమిక్ డీన్ జి. నాగేంద్ర, ప్రైమరీ ఇన్‌చార్జి కుమారి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జి రాజేశ్వరి, ఒలింపియాడ్ ఇన్‌చార్జి వై.వి. రమణ విద్యార్థులను అభినందించారు.

## ఈతకోటలో ఉగాది టార్గెట్ గృహ నిర్మాణాలపై అవగాహన



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం - డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ రావిరాల మహేశ్ కుమార్ ఆదేశాల మేరకు రావులపాలెం మండలం ఈతకోట గ్రామంలో ఉగాది టార్గెట్ గృహ నిర్మాణ లబ్ధిదారులను అధికారులు కలిసి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభిస్తే వెంటనే తదుపరి బిల్లులు మంజూరు అవుతాయని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని లబ్ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుబ్రమణ్యం, హౌసింగ్ ఏఈ జేజిబాబు, పంచాయతీ కార్యదర్శి శర్మతో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బాల రావమ్మ అమ్మవారి గ్రామోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

ఆగిరిపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ దుగ్గిరాల బాల రావమ్మ అమ్మవారి మాఘ పౌర్ణమి తిరునాళ్ల మహోత్సవాలను పురస్కరించుకుని గురువారం వడ్లమాను తాడేపల్లి చొప్పరిమెట్ల, చొప్పరి మెట్ల గ్రామాలలో గ్రామోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించారు. గ్రామ వీధుల్లో అమ్మవారి ఊరేగింపు నిర్వహించగా, భక్తుల నామస్మరణలతో పరిసరాలు భక్తిమయంగా మారాయి.

## ముగ్గురు ఉపాధ్యాయులకు మెమోలు




ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం ఈదులగూడెం గ్రామంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో జరిగిన అవకతవకలపై మండల విద్యాశాఖ అధికారి శిలారపు హేబేలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రధానోపాధ్యాయిని సహా ముగ్గురు ఉపాధ్యాయులకు మెమోలు జారీ చేశారు. గురువారం పాఠశాలను అకస్మాత్తుగా తనిఖీ చేసిన ఆయన హాజరు రిజిస్టర్లలో తప్పుడు నమోదు, గైర్హాజరు విద్యార్థులను హాజరైనట్లు చూపడం, పరీక్షల ఫలితాలను నమోదు చేయకపోవడం గుర్తించారు. మధ్యాహ్న భోజన పథకంలోనూ నిర్లక్ష్యం వెలుగులోకి వచ్చిందని, 63 మంది విద్యార్థులకు నిర్ణయించిన కూరకు బదులు అరకొర బంగాళదుంపలతో నాణ్యత లేని భోజనం వడ్డించినట్లు తేలిందన్నారు. అలాగే బోధనలో నిర్లక్ష్యం, పాఠ్య ప్రణాళికలు సిద్ధం చేయకపోవడం, రిజిస్టర్ల నిర్వహణ లోపాలు, తరగతి గదుల్లో మొబైల్ ఫోన్ల వినియోగం వంటి అంశాలు బయటపడ్డాయని తెలిపారు. ఈ వ్యవహారంపై రెండు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ ప్రధానోపాధ్యాయిని శ్రీదేవి, ఉపాధ్యాయులు కోటమ్మ, వెంకటేశ్వరరావులకు మెమోలు జారీ చేసినట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుతో రాజీ పడే ప్రసక్తే లేదని, నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎంఈఓ హెచ్చరించారు.

## డిల్లీలో జాతీయ స్థాయి ఉత్తమ అంగన్వాడీ అవార్డ్ అందుకోవటం గర్వకారణం



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

గణతంత్ర దినోత్సవం రోజున మండలానికి చెందిన గిరిజన బిడ్డ లక్ష్మి కుమారి, కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అన్నపూర్ణ దేవి, సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ చేతుల మీదుగా జాతీయ స్థాయి ఉత్తమ అంగన్వాడీ అవార్డ్ అందుకోవటం గర్వకారణం గర్వకారణమని, కూనవరం ఐసిడిఎస్ సీడీపీఓ మల్లిక అన్నారు. 2026వ సంవత్సరానికి గాను జాతీయ స్థాయి అంగన్వాడీ అవార్డుల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఐదుగురు అంగన్వాడీ కార్యకర్తలను ఎంపిక చేయగా, అందులో ధర్మతాళ్ల గూడెం గ్రామానికి చెందిన, వడ్డిగూడెం గిరిజన బిడ్డ లక్ష్మి కుమారి. ఒకరు అని సీడీపీఓ తెలిపారు. ఈ అవార్డు అందుకొని మండలానికి వచ్చిన సందర్భంగా కూనవరం ఐసిడీస్ ప్రాజెక్ట్ సీడీపీఓ మల్లిక సమక్షంలో అంగన్వాడీ సిబ్బంది లక్ష్మి కుమారి దంపతులను గురువారం రేఖపల్లి ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరం వద్ద సన్మానం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, చిన్నారులు, ప్రీ-స్కూల్ పిల్లలకు కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లక్ష్మి కుమారి తనదైన శైలిలో నిబద్ధతతో అమలు చేస్తూ గ్రామస్తుల ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రతి రోజు అంగన్వాడీ కేంద్రానికి సగటున 22 మంది పిల్లలు హాజరవుతుండగా, రిమోట్ లెర్నింగ్ మెసేజెస్ ద్వారా వచ్చే రోజు కార్యక్రమాలను ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తూ, పిల్లల బౌద్ధిక మరియు శారీరక అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారు. పోషకాహారం పంపిణీ, ఆరోగ్య పర్యవేక్షణ, గర్భిణీలకు అవగాహన కార్యక్రమాలు, ప్రీ-స్కూల్ విద్యను సమర్థంగా నిర్వహించడమే ఆమెకు ఈ అవార్డు రావడానికి ప్రధాన కారణంగా నిలిచాయనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, నాయోమి రాణి, పద్మావతి, వనజాక్షి, ప్రతమ్ సంస్థ కోఆర్డినేటర్ పవన్ కుమార్, కూనవరం మరియు వి.ఆర్.పురం పరిధిలోని అంగన్వాడీ వర్కర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొని లక్ష్మి కుమారిని ఘనంగా అభినందించారు.

## అమలాపురంలో భీష్మ ఏకాదశి జయంతి



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

భీష్మ ఏకాదశి శ్రీ విష్ణు సహస్రనామ జయంతి సందర్భంగా గురువారం ఉదయం అమలాపురం గాంధీ సెంటర్ (గడియార స్తంభం) వద్ద రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం ఏర్పాటు చేసిన ప్రసాద వితరణ కార్యక్రమం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కంకటాల రామం మాట్లాడుతూ కురుక్షేత్ర యుద్ధం తరువాత కలత చెందిన ధర్మరాజు మనశ్శాంతి, పరమధర్మం కోసం జ్ఞానాన్ని ప్రసాదించమని భీష్మ పితామహుడుని కోరగా అంపశయ్య పై ఉన్న భీష్ముడు శ్రీకృష్ణ పరమాత్ముని స్తుతిస్తూ ధర్మరాజుకు శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రాన్ని ఉపదేశించి మానవాళికి అందించిన అత్యుత్తమ స్తోత్రం శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రం అని నిత్యము ఈ స్తోత్రాన్ని పట్టించడం వలన భయాలు నశించి రక్షణ కవచం ఏర్పడి మోక్షమార్గంలో పయనించడం జరుగుతుందని ఆయన అన్నారు, వందలాది మందికి పంపిణీ చేసిన ఈ ప్రసాద వితరణ కార్యక్రమంలో అమలాపురం శ్రీ సుబ్బాలమ్మ దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ అప్పన వీరన్న, జంపన సుమన్ వర్మ, ఆర్యవైశ్య సంఘ సభ్యులు, ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని వారి సేవలను అందించి ప్రసాదాన్ని స్వీకరించారు.

## ఆర్యావటంలో పొలంబడి ద్వారా మహిళా రైతులకు అవగాహన



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

కాజులూరు మండలం, ఆర్యవటం గ్రామ శివారు తుమ్మలపల్లిలంకలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలంబడి ద్వారా మహిళా రైతులకు మేలైన వ్యవసాయ యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు గురువారం కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి. అశోక్ వారు పాల్గొని రైతులకు పొలంబడి కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం తెలియజేసారు . కార్యక్రమం అనేది విత్తనం నుంచి కోత వరకు 14 వారాలు నిర్వహించి రైతులకు అవగాహన ద్వారా పెట్టుబడి తగ్గించి రైతులను మేలైన వ్యవసాయ పద్ధతులు అవలంబిస్తూ నిష్ణాతులుగా తయారు చేసేందుకు ఉపయోగపడుతుందని వ్యవసాయ అదికారి అశోక్ పేర్కొన్నారు.. ఈ వారం మేలైన వ్యవసాయ పద్ధతులపై రైతులకు ఉన్న అవగాహనను తెలుసుకొనేందుకు ఉపయోగపడేటువంటి బ్యాలెట్ బాక్స్ టెస్టు నిర్వహించారు. ప్రతివారం రైతులందరూ గురువారం ఉదయం 8 గంటలకు హాజరై ఈ పొలంబడి కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అశోక్ తోపాటు వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాస్, ప్రశాంత్ , గ్రామ వ్యవసాయ సహాయకులు కిషోర్ , ఆర్యవటం గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి ఒకటో తేదీ వంతుల వారి విధానం అమలు

- మొదటి వంతు కాకరపర్రు లాకుల నుంచి కవిటం వరకు.
- రెండవ వంతు కవిటం లాకుల నుంచి మొగల్తూరు శివారు.
- డిస్ట్రిబూటర్ కమిటీ అధ్యక్షుడు పెనుమత్స రాంభద్రారాజు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



ఇరిగేషన్ ఏ ఈ కార్యాలయంలో డిస్ట్రిబూటర్ కమిటీ అధ్యక్షుడు పెనుమత్స రాంభద్రారాజు

పాలకొల్లు డిస్ట్రిబ్యూటర్ కమిటీ పరిధిలో నరసాపురం ప్రధాన కాలువకు ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ఒంతులు వారి విధానం అమలు చేయనున్నట్లు పాలకొల్లు డిస్ట్రిబ్యూటర్ కమిటీ సమావేశం తీర్మానించింది. స్థానిక ఇరిగేషన్ ఏ ఈ కార్యాలయంలో డిస్ట్రిబూటర్ కమిటీ అధ్యక్షుడు పెనుమత్స రాంభద్రారాజు అధ్యక్షతన కమిటీ సమావేశం జరిగింది. ఒకటో తేదీ నుంచి మొదలయ్యే మొదటి వంతు కాకరపర్రు లాకుల నుంచి కవిటం లాకుల వరకు, ఆరో తేదీ నుంచి రెండో వంతు కవిటం లాకుల నుంచి మొగల్తూరు శివారు వరకు సాగునీరు అందించేలా కమిటీ సమావేశం నిర్ణయించింది. మంత్రి రామానాయుడు ఆదేశాలతో ప్రతి రైతుకు, శివారు భూములకు సక్రమంగా సాగునీరు, త్రాగునీరు అందేలా సాగునీటి సంఘాల ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పని చేసేలా కమిటీ సమావేశం తీర్మానించింది. సమావేశంలో ఇరిగేషన్ డి ఈ సిహెచ్ వెంకటనారాయణ, ఏ ఈ శ్రీనివాస్, సాగునీటి సంఘాల ప్రతినిధులు దేవరపు దొరబాబు, తానింకి వెంకట కృష్ణారావు, కోడేటి రామకృష్ణ, మాతా రత్నం రాజు, కిల్లం పల్లి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## కష్టాల్ని జయించి ప్రభుత్వ సేవలో అడుగుపెట్టిన అగిరిపల్లి యువకుడు



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి ఎస్సీ కాలనీకి చెందిన డొక్కా చందు బాబు గ్రూప్--2 పరీక్షల్లో విజయం సాధించి అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ (జోన్--4) పదవికి ఎంపికయ్యారు. తండ్రి డొక్కా రత్నశేఖర్ రాడ్ బెండింగ్ పని చేస్తూ కుటుంబాన్ని పోషించగా, తల్లి జ్యోతి తన శ్రమతో కుమారునికి ధైర్యం ఇచ్చారు. కష్టసాధ్య పరిస్థితుల్లోనూ చదువుపై దృష్టి పెట్టిన చందు బాబు పట్టుదలతో లక్ష్యాన్ని చేరుకున్నారు. గ్రామీణ నేపథ్యం అడ్డంకి కాదని నిరూపిస్తూ ఈ విజయం సాధించారు. ఆయన విజయం యువతకు స్ఫూర్తిగా నిలుస్తోందని ఆగిరిపల్లి గ్రామ ప్రజలు తెలిపారు.

## తిరుమల లడ్డూలో నెయ్యి అంశంపై ప్రకటన



ప్రజా భూమి ప్రతినిధి - నూజివీడు

తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డూ ప్రసాదం తయారీలో నెయ్యి వినియోగంపై వచ్చిన అంశాన్ని దృష్టిలో పెట్టుకుని నూజివీడులో కార్యక్రమం నిర్వహించారు. బస్టాండ్ నుంచి వెంకటాచల స్వామి ఆలయం వరకు ర్యాలీ చేపట్టి, అనంతరం ఆలయంలో శుద్ధి కార్యక్రమాలు మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ, గత ప్రభుత్వ కాలంలో లడ్డూ తయారీలో ఉపయోగించిన నెయ్యి నాణ్యతపై అనుమానాలు వ్యక్తమయ్యాయని తెలిపారు. ఈ విషయంలో పూర్తి స్థాయి విచారణ జరిపి వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పవిత్ర ప్రసాదంపై భక్తుల విశ్వాసం నిలబెట్టడం అందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

## ప్రజాప్రతినిధులు లేకుండా మొక్కుబడిగా ప్రజా వేదిక...??

- జీలుగుమిల్లి లో ఎన్నార్జీసీలులో ఏం జరుగుతుంది.
- లక్షలాది రూపాయలు దుర్వినియోగం అయ్యాయని ఫిర్యాదు చేసిన పట్టించుకోని పరిస్థితి

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి



మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ చట్టం ప్రజా వేదిక కార్యక్రమం ప్రజలు లేకుండా తూతూ మంత్రంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఉన్న 12 పంచాయతీల్లో 2024 జనవరి 1 తేది నుంచి 2025 మర్చి 31 వ తేది వరకు జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించిన వివరాలను తెలిపేందుకు ప్రజా వేదికకు ప్రజలు రాకపోవడంతో వచ్చిన కొంత మంది అధికారులు, సిబ్బంది మాత్రమే పాల్గొన్నారు. ప్రజలకు తెలియకపోవడమా, లేదా అధికారులు ప్రజలకు,తెలియజేయక పోవడమా, అనేది ప్రశ్నార్థకంగా మారింది. అడిగేవారు లేక వారికి వారే పనుల వివరాలను చెప్పుకోవాల్సిన పరిస్థితి జీలుగుమిల్లి మండలంలో ఏర్పడింది. ఈ వేదికలో భాగంగా 12 పంచాయతీల్లో 16.4 కోట్ల మేర పనులు జరగగా రూ. 8 కోట్లు ఉపాధి హామీ పనుల కూలీల వేతనాలు రూపంలో ఇచ్చామన్నారు. సీసీ రోడ్లు గ్రావెల్ రోడ్లు డ్రైనేజీ మెటీరియల్ కు సంబంధించి రూ. 8 కోట్ల వరకు నిధులు ఖర్చు చేసినట్లు చూపారు. అదే విధంగా మండలంలో ఆర్డబ్ల్యూఎస్ పనులకు సంబంధించి చేసిన పనులకు రూ. 5.80 లక్షల రికవరీ చూపించారు. నిధులు దుర్వినియోగం సిబ్బందికి జరిమానా రూపంలో రూ. 32వేలు మాత్రమే చూపడం విడ్డూరంగా ఉంది. కాగా పలు పంచాయతీల్లో చేసిన పనినే మళ్లీ చేయడం, చేసి నట్లుగా చూపించడం, పనికిరాని వారికి మస్టర్లు వేయటం, పలు చోట్ల మొక్కలు లేకుండా ఉన్నట్లు చూపడం గుర్తించారు. అటువంటి వాటినే సుమారు రూ. 14.20 లక్షలు గుర్తించి పూర్తి విచారణ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు ప్రెసిడెంట్ అధికారి పి శ్రీనివాస్, డ్రామా విజిలెన్స్ అధికారిణి ఎం. అనుపమ, ఏపీడి దామోదర్, ఎంపీడీవో కె.వెంకటలక్ష్మి, ఎస్ ఆర్ పి సత్యనారాయణ, ఏపీఓ జాన్ వెస్లీ, డిఆర్ పిలు పాల్గొన్నారు. ఎన్ఆర్జిసి ఏపీఓ జాన్ వెలిసిలి వివరణ మీటింగ్ సమాచారం ఎప్పటికప్పుడు మా సిబ్బందితో చెప్పామని, ప్రజాప్రతినిధులను తీసుకురావాలని చెప్పేమని చెప్పారు. ఈ మీటింగ్ పూర్తిగా జిల్లా అధికారులు పర్యవేక్షణలో జరిగిందని చెప్పారు. వారు సూచనలు మేరకే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు.

## పేకాట శిబిరంపై పోలీసులు దాడి

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

తాళ్లపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రక్కిలంక శివారులోను తాడిపూడి కాలువ కట్ట సమీపంలో పేకడు తున్నారన్న సమాచారం మేరకు పోలీస్ లు దాడి చేశారు. పోలీస్ సిబ్బంది ముదయ్ మరియు సురేష్ మరియు హరిబాబులతో కలిసి దాడి లో పాల్గొన్నారు. నలుగురిని పట్టుకుని, నలుగురు నిందితుల నుండి మొత్తం రూ. 81,150/- నగదు మరియు 52 పేకముక్కలను స్వాధీనం చేసుకున్నారు. వారిని అరెస్టు చేసి, కేసు నమోదు చెయ్యడం జరిగిందని తాళ్లపూడి ఎస్సై టి.రామకృష్ణ తెలిపారు.

## పేదలకు సంక్షేమంతో పాటు ఆరోగ్యానికి ప్రాధాన్యత

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి



రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ పేదల సంక్షేమాన్ని దృష్టి లో పెట్టు కుని ఎన్టీఆర్ వైద్య సేవలు ద్వారా కాకుండా ఆరోగ్య ఖర్చులకు సి.ఎం. రిలీఫ్ ఫండ్ ద్వారా నిధులు మంజూరు చేసి లబ్ధిదారులకు ఇస్తున్న ఘనత ఎన్డీయే కూటమి ప్రభుత్వానిదే నని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. తాళ్లపూడి మండలానికి చెందిన 15 మందికి 5 లక్షల రూపాయల విలువైన చెక్ లను ఎమ్మెల్యే స్వయంగా లబ్ధి దారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదల ఆరోగ్యాన్ని గాలి కొదిలేసారని అన్నారు. అర్హత ఉన్న ప్రతి వారికి సంక్షేమ ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అన్నదేవరపేట, పెద్దేవం, మలకపల్లి, తిరుడు మెట్ట తాడిపూడి, తాళ్లపూడి, ప్రక్కిలంక, అన్నదేవరపేట గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చెక్ లు అందించగా, కొవ్వూరు చాగల్లు గ్రామాల ఎన్డీయే నాయకులు పాల్గొన్నారు. కొవ్వూరు ఏ.ఎం.సి నాదెళ్ల శ్రీరామ్, మండల టీడీపీ అధ్యక్షులు సిద్దా దుర్గారావు, బోడపాటి గంగరాజు, ఆళ్ళ హరిబాబు, కాకర్ల సత్యేంద్ర ప్రసాద్, ఎన్డీయే నాయకులు పాల్గొన్నారు.

## పుష్కర ఘాట్ ను పరిశీలించిన చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి

ప్రజాభూమి ప్రతినిధి-ఎటపాక



2027 వ సంవత్సరంలో జరగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా మండలంలో పుష్కర ఘాట్ల పరిశీలనకై వచ్చి న చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్ నెల్లిపాక పుష్కర ఘాట్ ను పరిశీలించారు.మాజీ జిల్లా తెలుగు యువత వైస్ ప్రెసిడెంట్ నలజాల శ్రీకాంత్ , తెలుగు యువత కార్యదర్శి ఏలూరు ఠాగూర్ , ప్రాజెక్ట్ అధికారికి పుష్కర ఘాట్ రోడ్‌ను వెడల్పు చేసి సీసీ రోడ్ ను నిర్మించాలని పి ఓ కు తెలియజేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన పిఓ భక్తులు అధిక సంఖ్యలో వస్తు న్న ఈ పుష్కర్ ఘాట్ అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసు కోవాలి అని అధికారుల ను ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో, పంచాయతీ సెక్రటరీ సత్య ప్రసాద్, వి ఆర్ వి వెంకట రమణ, నాయకులు పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.